**VOICE OF TRUTH INTERNATIONAL VOLUME - 34**

# విషయ సూచిక


| బైబిలు | పేజీ |
| --- | --- |
| సత్యమును గూర్చిన సత్యము | 13 |
| సర్వ సత్యము బయలుపరచబడినది | 14 |
| మోషే ధర్మశాస్త్రము | 16 |
| వాక్యము నంగీకరించుట యనగానేమి? | 19 |
| **దేవుడు** | |
| యేసు దేవుడా? కాదా? | 23 |
| యూదుల రాజు | 27 |
| వినయము నుండి పరిశుద్ధత | 31 |
| దేవుని కాపుదల | 33 |
| **క్రీస్తు - సంఘము** | |
| ప్రభువా మేమెవరి యొద్దకు వెళ్లుదుము? | 35 |
| యేసు చనిపోగా యేమి జరిగెను? | 37 |
| యేసు క్రీస్తు స్థాపించిన సంఘము | 38 |
| సంఘము యొక్క స్వయం ప్రతిపత్తి | 40 |
| అభివృద్ధి జెందుచున్న సంఘ లక్షణములు | 43 |
| అత్యంత విలువైన దానిని కనుగొనుట | 45 |
| **ఆరాధన** | |
| పరిశుద్ధులతో సమాజముగా కూడుట | 47 |
| ప్రభు రాత్రి భోజనము | 49 |
| సిద్ధముగా లేనివారు | 54 |

క్రీస్తు సంఘ పునరుద్ధరణ 56
క్రైస్తవుడను పేరును బట్టి ఏకమవుదము 58
దావీదు పాపము చేసినప్పుడు 60

ప్రత్యేకాంశములు

సోమరితనము వలన శాపము 62
ప్రసిద్ధి చెందిన సుంకపు గుత్తదారుడు 66
పేద విధవరాలు 70
అసూయ ఒక భయంకర పాపము 74
మిత్రుల వలన ఆశీర్వాదములు 76
యేసు ప్రభువు స్థాపించిన సంఘము 78
మన రాజు వచ్చుచున్నారు 82
ఆశ్చర్యం 83
చరిత్రాత్మకుడైన యేసు 84
దుఃఖబాధలు లేని ప్రదేశము 85
పరిశుద్ధులతో కలసి ఆరాధించుటలో ఆశీర్వాదములు 86
సత్యమును గూర్చి మానవుని భక్తి గల శ్రద్ధ 88
దేవుడు లేకుండా సంతోషమా? 90
నాశనమునకు ఐదు మెట్లు 91
సమరయులు 93

**Editorials**

Remember Lot's Wife 3
Do you have the Courage to be Different? 7
Religious Names and Divisions 9
The Book of Books 12



# Remember Lot's Wife

Louis Rushmore

A few decades ago, I preached for a small congregation perched on the ridge and border between Virginia and North Carolina. I so loved those Blue Ridge Mountains. Apparently, the congregation was more interested than I was in the wall clock at the back of the auditorium. Hence, I hung a framed message just below the timepiece, which simply read, ***"Remember Lot's Wife".*** Years later after my family had moved away from there, the little sign remained just where I had placed it. I don't know if it still complements the clock today.

The episode regarding the flight of Lot, his wife and two of their daughters ahead of the impending divine destruction of Sodom and Gomorrah is well known. It also was well known in Jesus' day so that He simply could say, ***"Remember Lot's Wife"*** (Luke 17:32 NKJV). The next verse defines His reference to Lot's wife thusly, ***"Whoever seeks to save his life will lose it, and whoever loses his life will preserve it".*** In the context, Jesus contrasted the normal things people do and the possessions they cherish with spiritual pursuits. It is not wrong necessarily to be about the ordinary affairs of life (1 Timothy 5:8) and to have been many possessions or to be wealthy. Yet, especially things and wealth are often snares to even the children of God (1 Timothy 6:7-10). There is a proper sequence and estimation of importance to spiritual interests versus one's

temporal activities and possessions (Matthew 6:33-34).

Why did Lot's wife look back? There are numerous reasons that doubtlessly contributed to Lot's wife looking back to what she was leaving behind. Let's identify Lot and his family so that we more easily can envision who these people were and what was transpiring in their lives prior to the appearance of angels in Sodom.

Lot was the nephew of Abraham (Genesis 12:5). Lot, like his uncle Abraham, was a wealthy nomad, having large herds and flocks (Genesis 13:5-6). Subsequently, they parted from each other so they could provide for their animals, and Lot chose the plain of the Jordan River Valley toward Sodom (Genesis 13:11-12). Eventually, Lot moved his family into the City of Sodom (Genesis 14:12). It was ordinary for people who could to live within the safety of a walled city and for their agricultural activities to occur outside of the city. Nomads didn't usually live among settled populations but resided in tents (Genesis 13:12). However, Lot departed from that norm and settled in Sodom.

Lot and his family, though, experienced consequences because they resided in sodom. Lot maintained his godliness in an extremely wicked community, though ***"that righteous man, dwelling among them, tormented his righteous soul from day to day by seeing and hearing their lawless deeds"*** (2 Peter 2:8). ***"...Righteous Lot... was oppressed by the filthy conduct of the wicked"*** (2 Peter 2:7). Furthermore, two or more of Lot's daughters married men from Sodom (Genesis 19:14), and when Lot and his family were to be evacuated from Sodom by God's angels, they did not leave with Lot, his wife and his two unmarried daughters (Genesis 19:8, 15-16).

In the span of hours, Lot's family went from wealth to poverty; whatever they could not carry with them as they were led by their hands (Genesis 19:16), out of Sodom had to be left behind. Likewise, two or more daughters, their husbands and possibly grandchildren were left behind also to their impending doom. Upon their departure and as fire and brimstone rained down from the sky upon Sodom, Gomorrah and other cities of the plain (Genesis19:24-25). Lot's

wife looked back and became a pillar of salt (Genesis 19:26). Yes, the noise, the smell, the fire and the smoke alone would likely draw anyone's attention. However, much more than that, Lot's family left everything behind to the inferno that consumed their wealth, property and other family members.

The ungodly and worldly environment of Sodom claimed some of Lot's family who remained in Sodom. He lost all that he had, too, in the destruction. Lot lost his wife also. Later, Lot lost himself and his two remaining daughters to immorality, and Lot became grandfather to the wicked nations of Ammon and Moab (Genesis 19:30-38).

We, too, should not underestimate the ungodly influence of the world upon our families and upon ourselves (Deuteronomy 7:3-4; Judges 3:6-2; Corinthians 6:14). ***"Do not be deceived : 'Evil company corrupts good habits'"*** (1 Corinthians 15:33). ***"I beseech you therefore, brethren, by the mercies of God, that you present your bodies a living sacrifice, holy, acceptable to God, which is your reasonable service. And do not be conformed to this world, but be transformed by the renewing of your mind, that you may prove what is that good and acceptable and perfect will of God"*** (Romans 12:1-2).


Recently, wildfires have devastated California. Lives have been lost, and real estate and personal property have been reduced to ashes as whole neighborhoods have been engulfed in raging fire. Imagine that your family - at a moment's notice - had to flee suddenly from the destructive path of an unmitigated inferno. You would have to abandon your dwelling, your things - maybe collections and mementos collected over a lifetime or even passed down from generation to generation. All gone! Irrecoverable!


Imagine further in addition to stuff, you had to leave behind two or more family members - children or parents. Unthinkable and horrific to consider, pain for their loss would far exceed the depression at the loss of things - no matter what value or sentimentality were attributed to them. Would we look back? Would our possessions warrant a parting and longing glance? Could we refrain from looking back, knowing that our loved ones were perishing even as we

excaped? Things and family were the backdrop to the failure of Lot's wife to obey the instruction, ***"Do no look behind you..."*** (Genesis 19:17).

Lot and his family forgot their nomadic life as pilgrims and settled into an ungodly, worldly environment. They paid dearly for that choice. May we never forget that we are merely pilgrims passing through this world, longing for a heavenly city, whose builder and maker is God (Hebrews 11:10). ***"Beloved, I beg you as sojourners and pilgrims, abstain from fleshly lusts which war against the soul, having your conduct honorable among the Gentiles, that when they speak against you as evildoers, they may, by your good works which they observe, glorify God in the day of visitation"*** *(1 Peter 2:11-12).*

***These all died in faith, not having received the promises, but having seen them afar off were assured of them, embraced them and confessed that they were strangers and pilgrims on the earth. For those who say such things declare plainly that they seek a homeland. And truly if they had called to mind that country from which they had come out, they would have had opportunity to return. But now they desire a better, that is, a heavenly country. Therefore God is not ashamed to be called their God, for He has prepared a city for them.*** (Hebrews 11:13-16).





# Do You Have The Courage To Be Different?

**Jerry Bates**

I feel sure that everyone would agree that peer pressure is hard to resist. Most people would do just about anything in order to be accepted by whatever group with which they are associated. Most would rather be accepted than be right. Several years ago, a psychologist, Ruth Berenda, conducted an experiment to illustrate how people handled peer pressure. The experiment was simple. She brought groups of ten adolescents into a room, and they were instructed to raise their hands when she pointed to the longest line on a chart. Nine of the ten were privately instructed to always vote for the second longest line. Upon seeing everyone voting for what was plainly wrong, the one remaining student would typically glance around in confusion and slowly raise his hand to follow the group. This conformity occurred in about 75% of the cases. The age of the students did not affect the results. This simple test demonstrates that most people lack the courage to challenge the group, even when the group is obviously wrong.

Clearly, a Christian must not live that way, because in most cases, the majority will be wrong. The world continually encourages a Christian to conform. One example of that is found in the Old Testament. In 1 Kings 22, the king of Judah. Jehoshaphat, agreed to go to war with Israel against Syria. Ahab, the king of Israel, inquired of 400 prophets what they should do, and they unanimously supported the decision. For some reason, Jehoshaphat seemed not to trust their advice, so he asked if there was not another prophet. Ahab

replied that there was one man. Micaiah, but he always spoke evil concerning Ahab. Jehoshaphat wanted to inquire of him anyway, and so he was summoned to the kings. The messenger who called Micaiah spoke these words. ***"Now listen, the words of the prophets with one accord encourage the king. Please, let your word be like the word of one of them, and speak encouragement"*** (1 Kings 22:13). In other words, he was urged to follow the group and encourage the king. This was a severe test of peer pressure -- 400 against one. Micaiah refused to bow to the pressure and spoke the truth of God, warning them of defeat if they went into battle. Neither the kings nor the other prophets liked the words of Micaiah, and he was thrown into prison. However, his words were true, and he had the courage to speak God's unpopular message.

The above example is only one of several biblical examples that would be cited to show that God's people must stand against the pressures of the world. In Exodus 23:2. Moses warned the people of Israel to not follow a crowd to do evil. In the days of Noah, only eight souls were faithful to God and were saved in the ark. When God destroyed the cities of Sodom and Gomorrah, just Lot's little family was saved. Only ten righteous souls would have saved the cities (Genesis 18:32), but apparently, they could not be found. Several times Paul mentioned that only a remnant of Israel would be saved (Romans 9:27). Paul admonished in Romans 12:2 not to be conformed to the world but to be transformed. We fine the sad words of Jesus quoted in Matthew 7:14, ***"Because narrow is the gate and difficult is the way which leads to life, and there are few who find it"***. Notice that Jesus said only a few will find the way to life, in contrast to the ***"many"*** who are travelling the way to destruction (7:13).

This illustrated that Christians must not be influenced by the majority. It is difficult to live differently from the world around us, but if we are going to be the people God wants us to be, it is essential, because as we have seen, the majority will almost always be wrong. May we have the courage to be different and to stand for what is right, even when everyone else endorses what is wrong. ***"Watch, stand fast in the faith, be brave, be strong"*** (1 Corinthians 16:13). ***"Finally, my brethren, be strong in the Lord and in the power of His might"*** (Ephesians 6:10).



# Religious Names and Divisions

JC Choate

Worldwide, there are many religions, called by many different names. Those who believe that Jesus Christ is the Son of God and the one Savior of the world are often greatly criticized for their "narrow mindedness." To say that there is only one God, or to affirm, as Jesus said of Himself, "I am the way, the truth, and the life. No one comes to the Father except through Me" (John 14:6), brings on oneself the anathema of the "politically (spiritual) correct elite." We just can't be so judgmental and exclusive, we are told. People argue that there are many gods, many ways to God and that no one has the right to pass judgment on another person's religion. Actually, the real belief of such people is one of three: either they at heart are unbelievers, they believe in the exclusiveness of their own religion or they believe that it is ultimately one's own goodness that matters - not a "god" or a "savior." Leaders in the denominational world who speak out in response to charges of bigotry and who would defend the fact that Jesus is the only way to God, realize that the "Christian" world is coming under attack and that persecution for our faith may lie in our future. They feel the pressure from the outside world because of the exclusive doctrine they preach. Yet, realizing that Jesus boldly

claimed to be the only way to God, and that He died as our Savior, they are compelled to stay with what has become a very unpopular teaching.

Did Jesus Say, "I am the way, the truth, and the life. No one comes to the Father except through Me"? If He did, and if we believe in Him. we must have the courage to stand with Him and to say with conviction, "He is the way, the truth, and the life. No one comes to the Father except through Him." To make that statement makes one bigoted in the eyes of many, but so be it. What other exclusive statement did Jesus make? He said, "I will build My church" (Matthew 16: 18). Again, He was very specific and exclusive. His church exists in the world, even today, because He promised that it would never be destroyed, that He will come back one day to receive it unto Himself, " ... a glorious church, not having spot or wrinkle or any such thing, but that she should be holy and without blemish" (Ephesians 5:27).

When members of the church of Christ make the statement, "Jesus established only one church, and we should not have all the division and confusion that exists among believers in Christ today," they are criti-cized and condemned for being bigoted. Consider the parallel, though: just as we must remain firm in our affirmation that there is only one way to God - Jesus Christ - we must be just as adamant in our affirmation that

He meant what He said when He promised to build only one church. We must not deny that truth, even though it causes anger and even hatred in the hearts of those who don't want to hear it. What can we do? We can't rewrite the Scriptures. And we can't be honest with ourselves while denying the plain statements made by our lord.

Members of the denominational world have no trouble seeing that "Shintoism." "Zoroastrianism," "Hinduism," "Buddhism," "Sikhism," "Islam' and the many other religions of the present age are just as empty as the worship of Zeus, Aphrodite, Hermes, Re, Osiris, Ptah, Apollo and Diana. Why? Because these gods and religions are not to be found in the pages of God's Word. They are right about that The Bible is our source

book for identifying God, our Savior and His family of people who are called out of the world to live for Him and to be His bride. However, those same religious leaders have taken the "idea" of God, of Christ and of the church, and they have corrupted those teachings to the point that they have created religions just as foreign to the Scriptures as others have done with their pagan religions. After all, if men are presuming to create churches and doctrines in contradiction to the one way that has been established in Scripture, is this not "preaching another Gospel" and "adding to what has been written," which is condemned in Galatians I :8 and Revelation 22: 18-19?

Where in Scripture do we read the religion is names applied to men: reverend, archbishop, cardinal, pope?! Where in Scripture do we read of the Holy Roman Catholic Church, the Methodist Church, the Presbyterian Church, the Church of Jesus Christ of the Latter Day Saints, the Jehovah's Witnesses, the Lutheran Church, the Salvation Army, the Church of the Nazarene and all of the community churches that may be called such names as the New Light Church, the Church on the Rock, the Saddleback Community Church or the Willow Creek Community Church?

Not only do all of these names violate the claim of Scriprure that it is only in the name of Christ that salvation can be found (Acts 4: 12), but all of them represent doctrinal division. They vary from each other and from

Scripture in what they would teach people to do to have their sins forgiven; their worship varies from one to the other; their organization is according to laws and rules they have developed; their standard of morals and values varies from one 10 the other. All of these differences, identified as spiritual division by the very names they have invented for themselves, are condemned by God. They show the world that these denominations deny the bold statement of the Savior they claim to follow. He said the church is one (Matthew, 16: 18), the church is His body (Colossians I: 18, 24), the church is His family (Ephesians 3: 15), the church is

His bride (Ephesians 5:27), the church is His kingdom (Matthew 16: 18-19; I Timothy 6: 15). Denominational religious leaders feel the pressure of disfavor in the eyes of the world when they affirm that there is only one way to God. Why, at the same time are they adamant in denying the oneness of the Church?

## Still the Book of BOOKS

It is estimated that there have been more than 5 billion copies of this book printed.

Twenty million copies of this book are sold in the United States each year (almost 55,000 copies a day).

That is double the number sold in 1950. I mention this because some think there is less interest in this book now than in years past.

In 1995, one version of this book sold 18 million copies.

This book is and has remained a best seller for decades.

More than 168,000 copies of this book are sold or given to others in the United States each day.

A single international group distributes almost 60 million copies of this book each year. That's more than a 100 copies per minute.

This book is sought all over the wortd. As an example, today, sixty percent of its readers live in the developing world. In 1900, eighty percent lived in Europe and the United States.

Yes, we are talking about the Bible.

Have you read the greatest book ever written?

**-Dick Brant**

# సత్యమును గూర్చిన సత్యము
## (The Truth about Truth)

***- Bill Dillon***

యోహాను 18:18లో సత్యమనగా యేమి? అని పిలాతు అడిగాడు. నేటికిని ఈ ప్రశ్న ప్రాముఖ్యమైనది. సత్యము నిజముగా యున్నదా? యని మనం ప్రశ్నించుకోవచ్చు. సార్వజనిక స్థాయి గల నీతియున్నదా? లేక ఒక దేశము నుండి వేరొక దేశానికి సత్యము మారు చుండునా? మానవుల ప్రవర్తనను నిర్దేశించు సూత్రములున్నవా? లేదా ప్రతి వ్యక్తి తన స్వంత చట్టములను బట్టియే నడుచుకొనునా? నిర్దిష్టమైన సత్యమున్న దని మనకు నిర్ధారణ యున్నదా?

దేవుడున్నట్లయితే, సత్యమున్నట్లే. ఎందువలన? ఎందువలననగా దేవుడు సత్యదేవుడైయున్నారు (కీర్తన 31:5). దేవుని వాక్యము సత్యము (యోహాను 17:17). మనము ఆయనను "ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెనని కోరుచున్నారు" (యోహాను 4:24).

యేసు వున్నట్లయితే సత్యము ఉన్నట్లే. ఎందువలన? ఎందువలననగా "నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నానని" ఆయన తన్ను గూర్చి చెప్పారు (యోహాను 14:6).

క్రీస్తు యొక్క సంఘమున్నట్లయితే సత్యము ఉన్నట్లే. ఏలయనగా "ఆ సంఘము సత్యమునకు స్థంభమును ఆధారమునైయున్నది" (1 తిమోతి 3:15).

సత్యమును గ్రహించిన తరువాత మన ఆత్మలను శుద్ధిపరచు నిమిత్తము దానికి లోబడవలెను (1 పేతురు 1:22- 23). క్రైస్తవునిగా యుండాలంటే సత్యము నంగీకరించి దానికి లోబడవలెను. దేవుని యందలి విశ్వాసము ద్వారా (హెబ్రీ 11:6), పాపముల విషయమై మారు మనస్సు పొందుట ద్వారా (అపో.కా. 17:30-31), విశ్వాసమును నోటితో ఒప్పుకొనుట ద్వారా (రోమా 10:9-10; అపో.కా. 8:37), పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట ద్వారా ఒకడు క్రీస్తులోనికి చేర్చబడును (అపో.కా. 2:38; గలతీ 3:26-27).


సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము కలిగి జీవించిన జీవితం నిష్ఫలము కానేరదు !

– బిల్ డిల్లాన్

# సర్వ సత్యము బయలుపరచబడినది

## (All Truth has been Revealed)

*- B.J. Clarke*



దేవుడు వారికి క్రొత్త సంగతులను బయలుపరచెనని మత శాఖల బోధకులు అప్పుడప్పుడు చెప్పుకొంటారు. చార్ల్స్ రస్సెల్, జడ్జి రూథర్‌ఫోర్డ్ అను వారు **“యెహోవా సాక్షులమని”** పిలువబడే మత శాఖ ముఖ్య నాయకులు. వారికి దేవుడు క్రొత్త సంగతులను బయలుపరచెనని చెప్పుకొన్నారు. జోసఫ్ స్మిత్ అను వాడు ఒక కొండచరియలో పాతిపెట్టబడిన పలకలను తీయుమని దేవదూత అతనికి బయలుపరచెనని చెప్పుకొన్నాడు. ఆ పలకలలోని వర్తమానమును బట్టి అతడు మోర్మన్ సంఘమును స్థాపించాడు. అతడు మోర్మనుల గ్రంథమును (Book of Mormons) రచించాడు. ఇటువంటి గుంపుల వారనేకులు దేవుడు వారికి మాత్రమే ఈ క్రొత్త సంగతులను బయలుపరచెనని చెప్పుకొందురు.

అయితే అనేక లేఖన భాగములు ఇట్టి అభిప్రాయములను ఛిన్నాభిన్నము చేసి, అవి పనికిమాలిన అబద్ధములని నిరూపించాయి. యేసు చనిపోవక ముందు ఆయన శిష్యులకిట్లు చెప్పారు : “నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేకములు కలవు. గాని ఇప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమీ బోధించక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును” (యోహాను 16:12-13).

ఈ లేఖనమును బట్టి దైవిక సంబంధమైన సర్వ సత్యమును పరిగ్రహించుటకు అపొస్తలులు నియమింపబడిరి. 'సర్వ సత్యము' అను మాటను గమనించగోర్తాను. యేసు సర్వ సత్యమును తన అపొస్తలులకు బయలుపరచెదనని వాగ్దానము చేసినందున, ఆ సర్వసత్యములోని ఏ చిన్న అంశము ఇంకొకడికి బయలుపరచ బడదు. నేడేమైన సత్యము బయలుపరచ బడాలంటే, అపొస్తలులకు సర్వ సత్యము బయలుపరచబడలేదన్న మాట! అయితే అపొస్తలులందరు మరణించేసరికి సర్వ సత్యము బయలుపరచబడి యుండె నన్నమాట. లేని యెడల యేసు ప్రభువు అబద్ధికుడగును.

మన జీవముకు భక్తికి కావలసిన వాటినన్నిటిని దేవుడు మనకు దయచేసి యున్నారు (2 పేతురు 1:3). పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ మనకున్నది (యూదా 1:3). మరియు "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది" (2 తిమో 3:16-17). దేవుని బిడ్డయైనవాడు ఆయనకు ప్రీతికరముగా జీవించుట ఎట్లో పరిపూర్ణముగ బోధించు గ్రంథమును ఆయన మనకిచ్చియున్నారు !

తాము దేవుని నుండి నేరుగా వర్తమానము నందు కొనుచున్నామని చెప్పువారు, అపొస్తలుల వలే ఆయన చెప్పే దానిని నిరూపించాలి (మార్కు 16:20; హెబ్రీ 2:3-4).

"మా సువార్త మాటతో మాత్రము గాక శక్తితోను, పరిశుద్ధాత్మతోను, సంపూర్ణ నిశ్చయతతోను మీ యొద్దకు వచ్చియున్నదని" థెస్సలోనీకయులకు పౌలు వ్రాసెను (1 థెస్స 1:5). నేడు తమతో దేవుడు మాట్లాడుచున్నాడని చెప్పుకొనేవారు మాటతోనే చెబుతారు గాని క్రియ చేసి స్థిరపరచరు. పెంతెకొస్తు నాడు అపొస్తులుల వర్తమానమును స్థిరపరచిన పరిశుద్ధాత్ముడు నేటి అబద్ధ బోధకుల వర్తమానమును ఎందుకు స్థిరపరచడు? నిజం యేమంటే మొదటి శతాబ్దములో జరిగిన అద్భుతములు ఆగిపోయినవి. దేవుని పరిపూర్ణ సత్య గ్రంథము లిఖించబడినప్పుడు అద్భుతములు, బయల్పాటులతో ఇక పని లేదు (1 కొరింథీ 13:8-13; ఎఫెసీ 4:8-16).

ఈనాడు విశ్వాసము జనింపజేయ బడాలంటే మొదటి శతాబ్దములో క్రొత్త నిబంధనలో రికార్డు చేయబడినవి చాలు (యోహాను 20:30-31). సర్వ సత్యము బయలుపరచబడియున్నది !!

-బి.జె.క్లార్క్

# మోషే ధర్మశాస్త్రము
# (The Law of Moses)

***- Jerry Bates***



ఇశ్రాయేలీయులు సీనాయి కొండ యొద్ద బసచేసినపుడు వారికి మోషే ధర్మశాస్త్రము అనుగ్రహించబడెను. "కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడిచిన యెడల మీరు సమస్త దేశ జనులలో నాకు స్వకీయ సంపాద్య మగుదురు. సమస్త భూమియు నాదే గదా. మీరు నాకు యాజక రూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురు అని చెప్పుము. నీవు ఇశ్రాయేలీయులతో పలుకవలసిన మాటలు ఇవే" (నిర్గమ 19:5,6). దేవుడు ఇశ్రాయేలీయులకు ప్రత్యేక వాగ్ధానములు చేసినట్లు గమనించుము. ఇశ్రాయేలీయులు దేవుని మాటలు విని లోబడిన యెడల వారాయనకు స్వకీయ సంపాద్య మగుదురు. సమస్త జనాంగములలోను వారు దేవుని యొక్క ప్రజలైయుందురు. అనగా వారు దేవుని ఆశీర్వాదముల ననుభవింతురు. ప్రజలందరు ఆ నిబంధనను సంతోషముతో అంగీకరించిరి. "అందుకు ప్రజలందరు యెహోవా చెప్పినదంతయు చేసెదమని యేకముగా ఉత్తరమిచ్చిరి" (నిర్గమ 19:8). ఈ నిబంధనను ఇశ్రాయేలు ప్రజలు సంతోషముతో అంగీకరించినను, వారు ఆ నిబంధనను తరుచు భంగపరచుచు వచ్చినట్లు వారి చరిత్ర చెప్పుచున్నది.

ఇశ్రాయేలీయులు ఈ ధర్మశాస్త్రమును పొందినప్పుడొక క్రొత్త జనాంగ మయ్యారు. ప్రతి దేశమునకు చట్టములు అవుసరము. ఆ చట్టముల ప్రకారం వారు జీవించాలి. మోషే ద్వారా ఈయబడిన ధర్మశాస్త్రములో భౌతిక చట్టములు, ఆత్మీయ చట్టములు ఇమిడి యుండెను. ఇంకొక మాటలో ఆ ధర్మశాస్త్రములో

వారు దేవుని ఆరాధించు నియమములు యుండెను. వారి ఒండొరుల మధ్య యుండవలసిన నియమములు యుండెను. ఈ చట్టములలో పది యాజ్ఞలుండెను. మరియు అనేక నియమములుండెను. మరియు యాజకులకు నియమములు, వివిధ బలులు, అవి అర్పించు విధానము మొదలగునవి అందు ఉండెను. ఈ ధర్మశాస్త్రము యూదులకు మాత్రమే ఇయ్యబడెను. అన్యులకు ఇయ్యబడలేదు.

మోషే ధర్మశాస్త్రము నిత్యము అమలులో యుండాలని దేవుడు ఎన్నడు తలంచలేదు. దీనిని మనం గుర్తుంచుకోవాలి. యిర్మియా ప్రవక్త ద్వారా దేవుడు "ఇదిగో నేను ఇశ్రాయేలీయుల వారితోను యూదా వారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి" యని చెప్పారు (యిర్మియా 31:31). ఒక క్రొత్త నిబంధన లేక ఒడంబడిక చేయబడినప్పుడు, పాత ఒడంబడిక లేక నిబంధన నిర్వీర్యమగును. ఈ క్రొత్త నిబంధన పాత నిబంధనకు కలుపబడలేదు. అది పాత నిబంధనను తొలగించి దాని స్థానములో యుండుట కీయబడెను. ఈ క్రొత్త నిబంధన క్రీస్తు యొక్క చట్టము; ఆయన సిలువపై మరణించినప్పుడది ప్రతిష్ఠించబడెను.

**ధర్మశాస్త్రము యొక్క ప్రయోజనము**

మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రయోజనమును కొద్ది నిమిషముల మట్టుకు ఆలోచింతము. దేవుడు మొదట్లోనే మానవులందరకు ప్రయోజనకరమగు ధర్మశాస్త్రమునెందుకు ఇయ్యలేదని కొందరు ప్రశ్నిస్తారు. మొదట ఒక ధర్మశాస్త్రమునిచ్చి తదుపరి దాని స్థానమున ఇంకొకటి ఎందుకు ఇయ్యాలి?

పాపము యొక్క తీవ్రతను తెలియజేయుట ధర్మశాస్త్రము యొక్క ప్రయోజనమై యుండెను. పాపము యొక్క తీవ్రతను స్వల్పము చేయుట మానవుని నైజము. మన చుట్టూ పాపము నిండియున్నందున అది అంత తీవ్రమైనది కాదని తలంచుదుము. మరీ ముఖ్యముగా అందరు "చిన్న చిన్న" పాపములలో యున్నవారే గనుక పాపము అంత ప్రమాదకరమనిపించదు. అయితే పరిశుద్ధుడైన దేవుడు పాపముతో ఎవ్విధముగను సహవసింపరు, సరిగదా సహించరు. అందువలన "నీ కనుదృష్టి దుష్టత్వము చూడలేనంత నిష్కళంక మైనది" యని హబక్కూకు చెప్పాడు (హబక్కు 1:13). గనుక పాపమును, దాని తీవ్రతను తెలియజేయుట ధర్మశాస్త్రము యొక్క ప్రయోజనమై యున్నది. "ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు; ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడు చున్నది" యని అపో.పౌలు వ్రాసాడు (రోమా 3:20). మరల "ధర్మశాస్త్రము వలననే గాని పాపమనగా

ఎట్టిదో నాకు తెలియకపోవును" అని అతడు చెప్పాడు (రోమా 7:7).

మనుష్యులను క్రీస్తు నొద్దకు నడిపించుటకు ధర్మశాస్త్రము యొక్క మరియొక ప్రయోజనమై యుండెను. ఒక ప్రజలను, ఒక జనాంగమును క్రీస్తు రాక కొరకు సిద్ధపరచుటకు అది ప్రయోజనకారియాయెను. యేసుక్రీస్తు ద్వారా ప్రజలందరు పాపముల నుండి రక్షింపబడుదురు. "కాబట్టి మనము విశ్వాసమూలమున నీతిమంతులమని తీర్చబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను. అయితే విశ్వాసము వెల్లడి యాయెను గనుక ఇక బాల శిక్షకుని క్రింద ఉండము" (గలతీ 3:24, 25). బాలశిక్షకుడు ప్రాథమిక విద్యను నేర్పుతాడు. ప్రాథమిక విద్య అయిన తరువాత వారు ఉన్నత విద్య నభ్యసించుదురు. బాలశిక్షకుని పాత్ర అంతటితో అంతమగును. అతని పాత్ర కేవలము తాత్కాలికమే. అట్లే పాత నిబంధన కూడా క్రీస్తు నొద్దకు నడిపించుట దాని పాత్ర ఆయెను. క్రీస్తు రాగానే దాని పాత్ర అంతమాయెను. అందువలన "క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియై యున్నాడని" అపో.పౌలు రోమా 10:4లో చెప్పెను. విశ్వసించు ప్రతివానికి నీతి కలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియై యున్నాడు.

చివరిగా ధర్మశాస్త్రము రాబోవు మేలుల ఛాయగా యుండుటకు ఈయ బడెను. హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక ఈ విషయమును విశ్లేషించు చున్నది. "ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల ఛాయగలదియే గాని ఆ వస్తువుల నిజ స్వరూపము గలది కాదు గనుక ఆ యాజకులు ఏటేట ఎడతెగకుండ అర్పించు ఒక్కటే విధమైన బలులు వాటిని తెచ్చువారికి ఎన్నడును సంపూర్ణ సిద్ధ కలుగజేయనేరవు" (హెబ్రీ 10:1). ఒక చెట్టు యొక్క నీడ వంటిది ఛాయ. అది నిజ స్వరూపము యొక్క నీడను కాంతిహీనముగా చూపించును. గనుక ధర్మశాస్త్రము ఒక పరిపూర్ణ బలియాగము నిమిత్తము మనుష్యులకు ప్రాథమిక బోధన చేసెను. మన పావముల నిమిత్తము యేసుక్రీస్తు చేయు పరిపూర్ణ బలియాగము నిమిత్తము ప్రజలను ధర్మశాస్త్రము సిద్ధపరచెను. పాత నిబంధనలో యున్న యాజకులు పరలోక యదార్థతకు ఒక నకలుగా లేక ఛాయగా పనిచేసారు.

మానవుడు క్రీస్తును అంగీకరింప జేయుటకు ధర్మశాస్త్రము నియమింప బడెను. ఆయన రాకను దాని భావమును గ్రహించుకొనుటకును, మనకు రక్షకు డెందుకు అవుసరమో తెలియజేయుట కును పాత నిబంధన ఉపయోగపడెను.

– జెర్రీ బేట్స్

# వాక్యము నంగీకరించుట యనగా యేమిటి?
# (What does it mean to receive the Word?)

*- Joshua Gotam*



సత్యవాణి ద్వారా క్రీస్తు సువార్తను విని దేవుని వాక్యము నంగీకరించాము అని తరుచు మాకు మా శ్రోతలు వ్రాస్తూ యుంటారు. సత్య సువార్తను విని దాని నంగీకరించిన మా మిత్రులను గూర్చి మేము చాల సంతోషించుచున్నాము. దేవునికి స్తుతులు చెల్లించుచున్నాము. అయితే దేవుని వాక్యము నంగీకరించుట యనగా ఒకని జీవితమును మార్చు కొనుట, దేవుని వాక్య ప్రకారము నడుచుకొనుట యని మనము గ్రహించ వలెను. దేవుని వాక్యమును అంగీకరించి నప్పుడు జీవితములో మార్పు సంభవించు నను సంగతిని బైబిలు నుండి కొన్ని ఉదాహరణల ద్వారా ఈ రోజు నేర్చుకొందుము.

## మార్పు కలుగును

కల్దీయుల ఊరను పట్టణములో అబ్రామును అతని బంధువులును నివసించుచుండిరి. అక్కడి ప్రజలు అనేక దేవుండ్లను, విగ్రహములను పూజించు చుండిరి. అయితే యెహోవా అబ్రాహా మును పిలిచి "నీవు లేచి నీ దేశము నుండియు, నీ బంధువుల యొద్ద నుండియు, నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్ళుము" అని అతనితో చెప్పెను (ఆది 12:1). అబ్రాము ఆ పిలుపునకు లోబడి విశ్వాసమును బట్టి తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలు వెళ్ళెను, మరియు ఎక్కడికి వెళ్ళవలెనో అది ఎరుగక బయలువెళ్ళెను (హెబ్రీ 11:8). అతడు దేవుని వాక్యము నంగీకరించి, ఆయనకు లోబడినందున అతని పేరు అబ్రాము నుండి అబ్రాహామునకు మార్చబడెను. అబ్రాహామనగా అనేక జనములకు తండ్రియని అర్థము (ఆది 17:5).

అబ్రాహాము పరిశోధింపబడినప్పుడు విశ్వాసమును బట్టి ఇస్సాకును బలిగా అర్పించెను (హెబ్రీ 11:17). అతడు

దేవుని వాగ్దానముల యందు విశ్వాసముంచెను. అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా ఎంచబడెను అని వ్రాయబడియున్నది (యాకోబు 2:23). దేవుని వాక్యమును అంగీకరించి దాని ప్రకారము అతడు నడుచుకొనెను గనుక దేవుని స్నేహితుడని, విశ్వాసులకు తండ్రియని అతనికి పేరు కలిగెను. కల్దీయుల ఊరను పట్టణమును విడిచిన తరువాత అతడు మార్పు జెందిన వ్యక్తి.

ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో బానిసలుగా శ్రమ నొందుచున్నప్పుడు మోషే జన్మించెను. ఫరో సైనికుల దృష్టిలో పడకుండా అతడు మూడు నెలలు దాచబడెను. నైలునదిలో ఫరో కుమార్తెచే అతడు కనుగొనబడెను. తన సొంత తల్లిచే రాజకుమారుని వలె పెంచబడెను. రాజభవనములో యుంటూ ఐగుప్తీయుల విద్యలన్నిటిని, జ్ఞానమంతటిని అభ్యసించెను. ఇశ్రాయేలీయులను బాధపెట్టుచున్న ఐగుప్తీయునొకని చంపెను. మిద్యాను దేశమునకు పారిపోయెను. వివాహమాడెను. ఇద్దరు కుమారులను కనెను. మండుచున్న పొద గుండా దేవునితో మాటలాడెను. దేవునాజ్ఞాను సారముగా ఐగుప్తునకు తిరిగి వచ్చి ఇశ్రాయేలీయులను బానిసత్వము నుండి విడిపించెను. మోషేను గూర్చిన చరిత్రను నిర్గమకాండములో మనము చదువగలము. భూమి మీదనున్న మనుష్యులందరిలో మోషే సాత్వీకుడని చెప్పబడెను (సంఖ్యా 12:3). అయినను అతని ద్వారా దేవుడు సీనాయికొండ పై ఒక ధర్మశాస్త్రమునిచ్చెను. ఇశ్రాయేలీయులను అరణ్యము గుండా నడిపించెను.

ఇశ్రాయేలీయులకును, దేవునికి మధ్య మోషే మధ్యవర్తిగా పనిచేసెను (గలతీ 3:19; నిర్గ 33:11). దీనినంతటిని మోషే విశ్వాసము వలన పని చేసెను. అందువలన అతడు ఐగుప్తు ధనము కంటె క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యమని యెంచుకొని, అల్పకాలము పాపభోగము అనుభవించుట కంటె దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి, ఫరో కుమార్తె యొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు (హెబ్రీ 11:24-26). అవును, దేవుని వాక్కును వినిన తరువాత మోషే మారిన వ్యక్తి. దేవుని వాక్యము ఒకని జీవితమును తప్పక మార్చును. నీవు వాక్యమును అంగీకరించిన యెడల నీ జీవితములో మార్పును కనబరచుచున్నవా?

## జీవితంలో మార్పు

క్రొత్త నిబంధనలో యాకోబు, యోహాను అనువారికి బోయనేర్గెసను పేరు పెట్టబడెను. బోయనేర్గెసు అనగా ఉరిమెడు వారని యర్థము (మార్కు 3:17). వారు యౌవనులుగా యున్నప్పుడు బహుశా వారి తత్వమును వర్ణించుటకు గాను యేసు వారికా పేరు

పెట్టియుండవచ్చును. ఉదాహరణకు, ఒకసారి యేసును ఆయన శిష్యులును సమరయుల గ్రామములో ప్రవేశించి బస చేయనుద్దేశించిరి గాని ఆ గ్రామము వారిని చేర్చుకొనలేదు. అప్పుడు యాకోబును, యోహానును ఆకాశము నుండి అగ్ని దిగి వచ్చి వారిని నాశనము చేయవలెనని ఆజ్ఞాపింప తలంచిరి గాని ఆయన వారిని గద్దించెను (లూకా 9:53-56).

యేసు యోహానును ఎక్కువ ప్రేమించెను. యేసు అందరిని ప్రేమించెను గాని, యోహానును, మరి యిద్దరు ముగ్గురును ఆయనతో ఎక్కువ సమయమును గడిపినట్లు మనము చూడగలము. యోహాను తన వృద్ధాప్యమందు ప్రేమను గూర్చి మిగిలిన క్రొత్త నిబంధన లేఖకులందరికంటె యెక్కువ వ్రాసెను. అందును బట్టి తన జీవితములో కలిగిన గొప్ప మార్పును కనబరచెను. అతడు ప్రేమ అపొస్తలుడని పిలువబడెను. యేసుతో యెవడైనను నడిచిన యెడల అతని జీవితము మార్చబడును.

యేసు తన పండ్రెండు అపొస్తలులను పిలుచునప్పటికి పేతురు చాల దుడుకుతనము కలిగినవాడై యుండెను. మనలో అనేకుల వలె అతడొక్కోసారి ఆలోచించకుండా తన నోటికి వచ్చిన మాటలను పలికేవాడు. ఉదాహరణకు, కొండ మీద యేసు రూపాంతరము పొందినప్పుడు మోషే కొకటియు, ఏలియా కొకటియు, యేసున కొకటియు మూడు పర్ణశాలలు లేక ఆరాధనా స్థలములు కట్టుట మంచిదియని అతడు పలికెను (మత్తయి 17:5). యేసును పట్టుకొనుటకు వచ్చిన జనసమూహముతో తన కత్తితో పోరాడుట కతడు సిద్ధపడెను. తన తొందరపాటులో ఒకని చెవికూడ తెగ నరికెను (యోహాను 18:1-11). ఈ పని చేసిన కొన్ని గంటల సమయములోనే అతడు యేసు నెరుగనని ముమ్మారు బొంకెను. అయితే నేడు కోడి కూయక మునుపు నీవు ముమ్మారు నన్ను ఎరుగనందువని ప్రభువు తనతో చెప్పిన మాటను అతడు జ్ఞాపకము చేసికొని సంతాపపడి యేడ్చెను. తన ప్రభువు నెరుగనని బొంకిన యతడు ఆయన నిమిత్తమై చివరికి తన ప్రాణమును కూడ ధారబోసెను. పెంతెకొస్తు దినమున యేసేక్రీస్తని, లోక రక్షకుడని ధైర్యముగ బోధించెను. అన్యుడయిన కొర్నేలికిని, అతని యింటి వారికిని రక్షణ సువార్త నందించెను. కడువరి వరకు అతడొక గొప్ప మాదిరి జీవితమును జీవించెను. యేసుక్రీస్తు మాటల నంగీకరించినందున తన జీవితములో కలిగిన గొప్ప మార్పును యేసు మాటల నంగీకరించిన నీలో యితరులు అట్టి మార్పును చూడగలుగు చున్నారా?

అపొ. పౌలు క్రొత్త నిబంధనలో

మనకు కనబడుచున్న మరియొక గొప్ప ఉదాహరణయై యున్నాడు. అతడు క్రైస్తవుడు కాక మునుపు క్రైస్తవులను ఘోరముగా హింసించెను. దమస్కులోని క్రైస్తవులను హింసించుటకు అతడక్కడికి వెళ్ళుచుండగా మార్గమున యేసు ప్రభువును అతడు చూచెను. అతడు మార్పునొందెను. బాప్తిస్మము పొంది అన్యజనులకు అపొస్తలుడయ్యెను. అతడు యేసు కొరకు సాక్షిగా యుండు నిమిత్తమును, అనేకులకు సువార్త నందించు సాధనముగా యుండు నిమిత్తమును యేసు ప్రభువు అతని కగుపడెను. అందరి కంటె అతడు క్రీస్తు కొరకు ఎక్కువ శ్రమపడెను. క్రైస్తవుడు కాక ముందు అతడు మంచి మనఃసాక్షితోనే క్రైస్తవులను హింసించు చున్నను, క్రీస్తు యొక్క మాటలను అంగీకరించిన తరువాత తన జీవితములో గొప్ప మార్పు కనబరచెను. చివరకు నమ్మకముగా జీవించెను. క్రీస్తు సువార్త నిమిత్తము శిరచ్ఛేదనము చేయబడుటకు ఖండించబడినను, "నేను మంచిపోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడు కొంటిని. ఇక మీదట నా కొరకు ఒక నీతి కిరీటము ఉంచబడియున్నదని" అతడు ధైర్యముగా ప్రకటించగలిగెను (2 తిమో 4:7,8). పౌలుగా మారిన సౌలు యొక్క జీవితములో దేవుని వాక్యము ఇంత గొప్ప మార్పును తేగలిగెను.

క్రీస్తు మృతులలో నుండి పునరుత్థానుడైన మొదటి పెంతెకొస్తునాడు మొట్టమొదటి సువార్త ప్రసంగము చేయబడెను. అంతకు కొన్ని దినములకు ముందే యేసును తమ చేతులార సిలువ వేసిన జనసమూహము నుద్దేశించి "మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను, క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని" పేతురు చెప్పెను. అతడు ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి, మీరు మూర్ఖులగు ఈ తరము వారికి వేరై రక్షణ పొందుడని వారిని హెచ్చరించెను. కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచు మించు మూడువేల మంది చేర్చబడిరి (అపొ.కా. 2:36-41).

క్రొత్త నిబంధన కాలములో దేవుని వాక్యము నంగీకరించినవారు యేసు నందు విశ్వాసముంచిరి, తమ పాపముల విషయము మారుమనస్సు నొందిరి, యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొనిరి. పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది క్రీస్తు సంఘములో చేర్చబడిరి. మరి నీ సంగతి యేమి? నీవు దేవుని వాక్యము నంగీకరించిన వాడవయితే ఈనాడే బాప్తిస్మము పొందుము. ఇప్పుడే మీకు దగ్గిరగాయున్న క్రీస్తు సంఘమును దర్శించుము.

- జాషువా గూటం

# యేసుక్రీస్తు దేవుడా? కాదా?

## (Jesus is God or Not?)

*- M. Satyanarayana*

యేసుక్రీస్తు దేవుడా? కాదా? యేసుక్రీస్తు దేవుడేనా? అని ప్రపంచంలో అనేకమంది ఆయనను గూర్చి అభిప్రాయ పడుదురు. చాలా మంది ఆయనను రక్షకునిగా నమ్ముతారు. ప్రభువుగా నమ్ముతారు. దేవుని కుమారునిగా నమ్ముతారు. కానీ ఆయనను దేవునిగా ఎందుకు నమ్మడం లేదు? ఆ దినాలలో యూదులు నమ్మలేదు. నేడు క్రైస్తవ్యంలో కొందరు ముఖ్యంగా యెహోవా సాక్షులు, క్రైస్తవేతరులలో కొందరు ముఖ్యంగా ఇస్లాంలో కొందరు ఆయనను దేవునిగా నమ్ముటలేదు. కానీ బైబిలు మాత్రము ఆయనను దేవుడు అని చెబుతుంది.

బైబిలు ఏమి చెబుతుందో ముందుగా తెలుసుకుందాం. దేవుడు–

1) సృష్టికర్తయై ఉండవలెను.

2) సర్వశక్తిమంతుడై ఉండవలెను.

3) సర్వజ్ఞానియై ఉండవలెను.

4) సర్వాంతర్యామియై ఉండవలెను.

5) జీవన ప్రదాతయై ఉండవలెను.

6) ప్రేమామయుడై ఉండవలెను.

7) పాపములేనివాడై ఉండవలెను.

8) పరిశుద్ధుడై ఉండవలెను.

దేవుని గుణ లక్షణములన్నీ మనము చదివినట్లయితే ఇవన్నియు కూడా యేసుక్రీస్తు ప్రభువులో మాత్రమే చూడగలము. నేను దేవుడను అనే కచ్చితమైన మాట యేసుక్రీస్తు చెప్పినట్లుగా బైబిలులో వ్రాయబడలేదు. అలాగనీ ఆయన దేవుడను కాననీ చెప్పినట్లు కాదు. వీటన్నింటికీ సమాధానము ఒక్కటే దేవుని వాక్యమే.

యోహాను 1:1–3 లేఖన భాగములను మనము చదివినపుడు ఆది యందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆది యందు దేవుని యొద్ద ఉండెను.

సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు. ఆది యందు అనగా సృష్టి కంటే ముందుగా ప్రారంభంలోనే మొట్టమొదటగా వాక్యము ఉండెను. ఆ వాక్యము ఎక్కడ ఉండెను? దేవుని దగ్గర ఉండెను. యోహాను 1:14 ప్రకారం ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను.

వాక్యమైయున్న ఆయనే యేసు క్రీస్తు.

ఆయనే సృష్టికర్త. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు. గనుక యేసుక్రీస్తు దేవుడే.

రోమా 9:5 ప్రకారం ఈయన సర్వాధికారియైన దేవుడై యుండి నిరంతరము స్తోత్రార్హుడై యున్నాడు.

యోహాను 10:30 వచనములో యేసు పలికిన మాటలను చదివినపుడు నేనును తండ్రియును ఏకమైయున్నామని యూదులతో చెప్పెను. ఆయన స్పందనను గనుక మనము గమనించి నట్లయితే... ఆయన దేవుడనని చెబుతు న్నట్లుగా కనిపిస్తూ ఉంది. ఈ కారణం చేతనే యూదులు ఆయనను రాళ్ళతో కొట్టుటకు సిద్ధమయ్యారు.

యోహాను 10:33 ప్రకారం అందుకు యూదులు, నీవు మనుష్యుడవై యుండి దేవుడనని చెప్పుకొనుచున్నావు గనుక దేవదూషణ చేసినందుకే నిన్ను రాళ్ళతో కొట్టుదుము గానీ మంచి క్రియ చేసినందుకు కాదని ఆయనతో చెప్పిరి. యేసు ఏమి చెబుతున్నారో యూదులు కచ్చితంగా అర్థం చేసుకున్నారు. తాను దేవుడనని దేవునిగా తనను చెప్పుకొను టను ఆయన విస్మరించలేదు. నేనును తండ్రియును ఏకమైయున్నామని ఆయన చెప్పినపుడు ఆయన మరియు తండ్రీ ఇద్దరూ ఒకే స్వభావము, ఒకే మూలాలను కలిగియున్నారనీ అర్థము.

యేసు యూదులతో తన మాటల భావనను వారికి అర్థమయ్యేటట్లుగా చెబుతూ... నువ్వు ఎప్పుడైతే కుమారుని ముద్దు పెట్టుకొనవో అప్పుడే దేవున్ని నెట్టేసే బ్యాచ్ అని వారితో అంటున్నాడు. ఇప్పుడు కూడా కొంత మంది అలాగే తయారయ్యారనీ చెప్పవచ్చు. కొంత మంది యేసుక్రీస్తునే నెట్టేస్తున్నాం గానీ, తండ్రిని నెట్టడం లేదని అంటున్నారు. అంటే క్రీస్తుని నెట్టేస్తే... తండ్రిని నెట్టేసినట్లే. తండ్రిని ఘనపరచనట్లే. తండ్రిని ఆరాధించనట్లే అని మనం గమనించాలి.

బైబిలు దేవుడు ఒక్కడే అని చెప్పిందంటే... అది కరెక్టు.

తండ్రి దేవుడు అని చెప్పిందంటే... అది కరెక్టు.

దేవుని కుమారుడైన యేసుక్రీస్తు దేవుడు అని చెప్పిందంటే అది కరెక్టు.

పరిశుద్ధాత్ముడు దేవుడు అని చెప్పిందంటే... అది కరెక్టు.

బైబిలు అవును అంటే అవును, కాదంటే కాదు.

**లేఖనములను పరిశోధించాలి.**

దానిని మనం అర్థం చేసుకోవాలంటే, సవివరంగా తెలుసుకోవాలంటే బైబిలు లేఖనాలను పరిశోధించాలి.

యోహాను 8:58 వచనములో యేసు అబ్రాహాము పుట్టక మునుపే నేను

ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. ఈ మాటలు విన్న యూదులు యొక్క స్పందన ఏమనగా ఆయన దేవదూషణ చేయుచున్నాడనీ, మోషే–ధర్మశాస్త్రం ప్రకారము (లేవీ 24:1) ఆయనను చంపుటకు రాళ్ళు తీసుకొనబోయారు. యోహాను 1:1, హెబ్రీయులకు 1:3 లేఖనముల ప్రకారం యేసుక్రీస్తు దేవుడే. అపొ.కా. 20:28 ప్రకారం దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేని యందు అధ్యక్షులునుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి.

సంఘమును, దేవుని సంఘమును తన స్వరక్తమిచ్చి కొన్నది ఎవరు? యేసుక్రీస్తు – దేవుడే. యోహాను 20:28 వచనంలో శిష్యుడైన తోమా–యేసుక్రీస్తు గూర్చి చెప్పారు. అందుకు తోమా ఆయనతో నా ప్రభువా, నా దేవా అనెను. అలా పిలిచినపుడు యేసు తోమాను సరిచేయలేదు. తీతుకు 2:13 లేఖనాల ప్రకారం అనగా మహాదేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు ఈ లోకంలో స్వస్థబుద్ధితోను, నీతితోను, భక్తితోను బ్రతుకుచుండవలెనని మనకు బోధించుచున్నది. యేసుక్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూడాలని ప్రోత్సహిస్తుంది.

యేసుక్రీస్తు యొక్క మిత్రులు సయితము ఆయన దేవుడని ఒప్పుకున్నారు.

1. నజరేయుడైన యేసు దేవుడని బాప్తీస్మమిచ్చు యోహాను ఒప్పుకొనెను యోహాను 1:29,34.
2. యేసే క్రీస్తని దేవుడని అపొ. పేతురు ఉద్ఘాటించెను మత్తయి 16:16.
3. దమస్కు మార్గములో అపొ.పౌలు యేసు దేవుడని ఉద్ఘాటించెను. అపొ.కా. 22:6–10.

   తరువాత కూడా ఆయన దేవుడని ప్రకటించెను. ఫిలిప్పీ 2:5–11.
4. అపొ. యోహాను తాను దేవుడనని యేసు చెప్పుకొనిన మాటలను వ్రాసెను ప్రకటన 1:8.
5. యేసే క్రీస్తని దేవుడని దేవదూతలు ప్రకటించిరి లూకా 2:10–11.
6. తండ్రియైన దేవుడు యేసు దేవుని కుమారుడని ప్రకటించెను మత్తయి 3:17; 17:5.

హెబ్రీయులకు 1:8 లేఖనాల ప్రకారంగా యేసును గూర్చి తండ్రి మాట్లాడుతూ దేవా నీ సింహాసనము నిరంతరము నిలుచునది. నీ రాజ దండము న్యాయార్థమయినది అని అన్నారు.

తండ్రి యేసును దేవా అని సంబోధించడం యేసుక్రీస్తు నిజముగా దేవుడేనని సూచిస్తుంది.

ప్రకటన గ్రంథంలో దూత అపొస్తలుడైన యోహానును దేవుని మాత్రమే ఆరాధించమని ఉపదేశించెను.

ప్రకటన 19:10 లేఖనాల ప్రకారం అందుకు నేను అతనికి నమస్కారము చేయుటకై అతని పాదముల యెదుట సాగిలపడగా అతడు వద్దు సుమీ. నేను నీతోను యేసును గూర్చిన సాక్ష్యము చెప్పు నీ సహోదరులతోను సహదాసుడను దేవునికే నమస్కారము చేయుము. యేసును గూర్చిన సాక్ష్యము ప్రవచనసారమని నాతో చెప్పెను.

## యేసు ఆరాధనీయుడు


లేఖనములలో పలుమార్లు యేసు ఆరాధనను అందుకున్నారు. మత్తయి 2:11, మత్తయి 14:33, మత్తయి 28:9, లూకా 24:52, యోహాను 9:38.

ఆయనను ఆరాధించినందుకు ఎప్పుడు ప్రజలను ఆయన గద్దింపలేదు. యేసు ఒకవేళ దేవుడు కాకపోతే ఆయనను ఆరాధించవద్దని ప్రజలకు అంటే ప్రకటన గ్రంథంలో ఆ దూత చెప్పినట్లుగానే చెప్పేవాడు.

ఒకవేళ ఆయన దేవుడు కాకపోతే ఈ లోకపు పాపములను పరిహరించుటకు ఆయన చెల్లించిన క్రయధనము సరిపోయేది కాదు. 1 యోహాను 2:2 లేఖనాల ప్రకారం ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు. సృష్టించబడిన వ్యక్తి అంటే యేసు ఒకవేళ దేవుడు కాకుంటే మానవుడు అయి ఉంటాడు. అనంతమైన దేవునికి పాపమును బట్టి చెల్లించవలసిన అనంతమైన క్రయ ధనమును మానవుడు చెల్లించలేడు. దేవుడు మాత్రమే లోకపు పాపములను పరిహరింపగలడు.

2 కొరింథీ 5:21 ప్రకారం ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను. యేసుక్రీస్తు మరణించి, సమాధి చేయబడి పునరుత్థానుడై తిరిగి లేచి పాపముపై, మరణంపై యేసుక్రీస్తు తన విజయాన్ని నిరూపించారు. ఆయన దేవుడు.

– ఎమ్. సత్యనారాయణ



# యూదుల రాజుగా పుట్టినవాడెక్కడ ఉన్నాడు?
## (Where is He that is Born King of the Jews?)

*K. Elisha*



అపొస్తలుడైన మత్తయి ఈ సువార్తను యూదులకు వ్రాసెను. నజరేయుడైన యేసు మెస్సియ్య అనియు లేక యూదుల రాజనియు పాత నిబంధనలోని ప్రవచనములను ఎత్తి చూపుచూ యూదులను అతడు ఒప్పించుచుండెను.

గ్రంథకర్త మత్తయి సువార్త రెండవ అధ్యాయము 1-12 వచనములలో 5 ప్రాముఖ్యమైన విషయములను తెల్పెను.

1. యేసే మెస్సియ్య అనియు లేక యూదుల రాజనియు మరియు ఆయన స్తుతులకు పాత్రుడనియు చెప్పెను.
2. యేసుక్రీస్తును యూదుల మాత్రమే కాదు. సమస్త దేశ ప్రజలందరును ఆరాధించవలెననియు చెప్పెను. (జ్ఞానులు : వీరు అన్యులు).
3. యూదులేమి, అన్యులేమి అందరును ఆయనను వెదకవలెననియు (జ్ఞానులు వలె) మరియు తెలుసుకొన వలెననియు చెప్పెను.
4. ఆయనకు మ్రొక్కని ప్రజలు ఉందురనియు, అటువంటి ప్రజలకు ఆయన కలవరపాటుగా ఉండునని

మత్తయి చెప్పెను (హేరోదును, యెరూషలేమువారు కలవరపడిరి).

5. యేసుక్రీస్తును ఆరాధించడంలోను, ఆయన రాజ్యాధికారమునకు లోబడుటలోను సంతోషం కలదని మత్తయి చెప్పుచున్నాడు.

**యేసుక్రీస్తు రాజు అని లేఖనములలో చెప్పబడెను :-**

1. **యెషయా 9:6 :** "ఏలయనగా మనకు శిశువు పుట్టెను. మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధాన కర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును".

2. **దానియేలు 7:13,14 :** "రాత్రి కలిగిన దర్శనములను నేనింక చూచు చుండగా, ఆకాశమేఘారూఢుడై మనుష్య కుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధుడగు వాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను. సకల జనులును రాష్ట్రములను ఆయా భాషలు మాటలాడువారును ఆయనను సేవించు నట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది. అదెన్నటికిని తొలగిపోదు, ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు".

**యేసుక్రీస్తు భిన్నమైన రాజుయై యున్నారు:-**

1. **లూకా 2:6-7 :** "వారక్కడ ఉన్నప్పుడు ఆమె ప్రసవ దినములు నిండెను గనుక తన తొలిచూలు కుమారుని కని, పొత్తిగుడ్డలతో చుట్టి, సత్రములో వారికి స్థలము లేనందున ఆయనను పశువుల తొట్టిలో పరుండ బెట్టెను".

రాజులు రాజగృహములలో జన్మించుదురు. మరియు బంగారు ఊయలలో పరుండబెట్టబడుదురు. ప్రశస్త వస్త్రములు ధరింపజేయుదురు. కాని మన రాజు పశువుల తొట్టిలో పరుండబెట్ట బడెను. సత్రములో స్థలము చాలా చిన్నదిగా ఉండెడిదని గదులు చిన్నవిగా ఉండేవనియు మరియు ప్రజలు ప్రయాణించిన పశువులు కూడా సత్రములో ఒక స్థలములో ఉంచబడెడి వనియు చెప్పుదురు.

2. **లూకా 19:35-38 :** "తరువాత వారు యేసునొద్దకు దానిని తోలుకొనివచ్చి, ఆ గాడిద పిల్ల మీద తమ బట్టలు వేసి, యేసును దాని మీద ఎక్కించి, ఆయన వెళ్ళుచుండగా తమ బట్టలు దారి పొడుగున పరచిరి. బిలీవల కొండ నుండి దిగుచోటికి ఆయన సమీపించు చున్నప్పుడు శిష్యుల సమూహ మంతయు సంతోషించుచు ప్రభువు పేరట వచ్చు రాజు స్తుతింప బడును గాక పరలోక మందు సమాధానమును సర్వోన్నతమైన స్థలములలో మహిమయు

ఉండును గాక అని తాము చూచిన అద్భుతములన్నిటిని గూర్చి మహా శబ్దముతో దేవుని స్తోత్రము చేయసాగిరి". ఇది జెకర్యా 9:9 నెరవేర్పుయైయున్నది. రాజులు గుఱ్ఱముల మీదను, రథముల మీదను ప్రయాణించుదురు. యేసు గాడిద పిల్లపై ఊరేగెను. గుఱ్ఱము యుద్ధమునకు గుర్తుగా, గాడిద శాంతికిని, సామాన్య ప్రజలతో ఆయనకు గల సంబంధమునకును గుర్తుగా ఉన్నది.

**3. మత్తయి 27:29 :** "ముండ్ల కిరీటమును అల్లి ఆయన తలకు పెట్టి, ఒక రెల్లు ఆయన కుడి చేతిలో నుంచి, ఆయన యెదుట మోకాళ్లని – యూదుల రాజా, నీకు శుభమని ఆయనను అపహసించిరి."

మరాజులు బంగారు కిరీటమును మరియు వజ్ర వైడూర్యములతో చేయబడిన కిరీటమును తలపై ధరింతురు. అయితే మన రాజుకు ముండ్లతో చేయబడిన కిరీటమును తలకు పెట్టబడెను.

**4. యోహాను 18:15-16 :** "అందుకు వారు – ఇతనిని సంహరించుము, సంహరించుము, సిలువ వేయుము అని కేకలు వేసిరి. పిలాతు – మీ రాజును సిలువ వేయుదునా? అని వారిని అడుగగా ప్రధాన యాజకులు – కైసరు తప్ప మాకు వేరొక రాజు లేడనిరి. అప్పుడు సిలువ వేయబడుటకై అతడాయనను వారికి అప్పగించెను".

రాజులు తలచుకుంటే దెబ్బలకు కొదువా అని చెప్పుదురు. రాజులు ఇతరుల ప్రాణములను సునాయాసముగా తీసివేయుదురు. హేరోదు రాజు చిన్న పిల్లల ప్రాణములను ఎట్లు తీయించెనో మనమెరుగుదుము. బాప్తిస్మమిచ్చు యోహాను తలను హేరోదు ఎట్లు తీయించెనో మనమెరుగుదుము. కాని ప్రపంచ చరిత్రలో మానవుల కొరకు చనిపోయిన రాజు యేసుక్రీస్తు ఒక్కడు మాత్రమే. ఏలయనగా ఆయన గొప్ప రాజు. భిన్నమైన రాజు.

**యేసుక్రీస్తు యొక్క రాజ్యము భిన్నమైనది:**

యేసుని నమ్మిన యూదులును మరియు అపొస్తలులును ఆయన రాజ్యము ఇహసంబంధమైనదని తలంచిరి. దావీదు మరియు సోలోమోను రాజ్యముల వలె యేసుక్రీస్తు సువర్ణ పాలన అందించునని వారు ఎదురు చూచిరి. రోమా రాజ్యమును మరియు అన్య రాజ్యములన్నింటిని ఆయన నిర్మూలము చేసి, యెరూషలేము పట్టణములో దావీదు సింహాసనము మీద కూర్చుండి, యూదులను ఏలునని వారు తలంచిరి. అయితే "యేసు – నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు. నా రాజ్యము ఈ లోక సంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడ కుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహ సంబంధమైనది కాదనెను"

(యోహాను 18:36).

**అపొస్తలుల కార్యములు 1:6 :** "కాబట్టి వారు కూడి వచ్చినప్పుడు ప్రభువా యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా? అని ఆయనను అడుగగా".

పరలోక రాజ్యము సమీపించి యున్నదని బాప్తిస్మమిచ్చు యోహానును మరియు యేసుక్రీస్తును, అపొస్తలులును ప్రకటించిరి (మత్తయి 3:1–2; 4:17; 10:5–7). యేసుక్రీస్తు భూమి మీద పరిచర్య చేయుచున్నప్పుడు ఆయన రాజ్యము స్థాపించునని, భౌతిక సింహాసనము పై ఆయన ఆసీనుడగునని బహుశా వారు భావించుకొనిరి. ఆయన మరణించి తిరిగి లేచిన తరువాత 40 దినములు భూమి మీద ఉన్న దినములలో ఆయన సింహాసనము మీద కూర్చుండునని వారు తలంచిరి. వారు భావించినట్లు ఆయన రాజ్యమును స్థాపించలేదు. పరమునకు ఆరోహణమగు సమయమున శిష్యులు తమ సందేహమును బయటబెట్టిరి. రాజ్యమును స్థాపించకుండగనే వెళ్ళుచున్న ఆయనను ప్రశ్నించిరి. రెండవ రాకడలో వచ్చినప్పుడు ఇశ్రాయేలునకు రాజ్యమును అనుగ్రహించెదవా? అని అడిగిరి. కారణం వారు ఆయన రాజ్యము భౌతికమైనదని తలంచిరి.

**మత్తయి 16:18, 19 :** "మరియు నీవు పేతురువు. ఈ బండ మీద నా సంఘమును కట్టుదును. పాతాళ లోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను. పరలోక రాజ్యము యొక్క తాళపు చెవులు నీకిచ్చెదను నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోకమందును బంధింపబడును. భూలోక మందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను.

సంఘము పరలోక రాజ్యమని ఈ వచనములలో యేసు చెప్పెను.

**అపొస్తలుల కార్యములు 2:41 :** "కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడు వేల మంది చేర్చబడిరి".

యేసు క్రీస్తు యొక్క రాజ్యము (సంఘము) పెంతెకొస్తు దినమందు యెరూషలేములో స్థాపించబడెను. అది కుమారుని యొక్క రాజ్యమని కొలస్స 1:13లో చెప్పబడినది. మరియు అది క్రీస్తు సంఘమని రోమా 16:16లో చెప్పబడినది. సంఘమే రాజ్యము, రాజ్యమే సంఘము. యేసుక్రీస్తు అను రాజును వెదికి, అనగా సువార్తకు లోబడి బాప్తిస్మము పొంది, ఆయన రాజ్యములో చేరి, సంతోషము పొందుమని నిన్ను కోరుచున్నాము.

– కె. ఎలీషా

# వినయము నుండి పరిశుద్ధత
## (Holiness through Obedience)

***- Jeff Wheelen***

పరిశుద్ధత, వినయము !! ఒక దానిని మనం దేవుని నుండి పొందుదుము, రెండవ దానిని మనలను మనవే తగ్గించుకొనుట వలన పొందుదుము. ఈ రెండును మనకు అత్యవుసరము. లేని యెడల మనం ఎన్నటికి మన రక్షకుని పోలియుండము, సరిగదా పరలోకము వెళ్లలేము. "మీరు మార్పు నొంది బిడ్డల వంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింప నేరరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డ వలె తన్ను తాను తగ్గించుకొను వాడెవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు" అని యేసు ప్రభువు చెప్పారు (మత్తయి 18: 3,4). "అందరితోను సమాధానమును పరిశుద్ధతయు కలిగియుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు' అని అపొ.పౌలు చెప్పాడు (హెబ్రీ 12:14). పరిశుద్ధత, వినయము రెండును ప్రాముఖ్యవే. ఈ రెంటిలో యేది లేకపోయినా మనం రక్షింపబడ నేరము. మన పాపముల యొక్క భారీ మూల్యము చెల్లించక తప్పదు.

రక్షింపబడుటకు దేవుని వాక్యము వినుట అవుసరము. వినయము వలన అది సాధ్యపడును (రోమా 10:17).

వినయము వలన మనం విను దానిని విశ్వసించుటకు దోహదపడును (మార్కు 16:16; హెబ్రీ 11:6).

మన పాపముల విషయం మారు మనస్సు పొందుటకు వినయము సహాయపడును (లూకా 13:3; అపొ.కా. 17:30).

వినయ హృదయము వలన యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొనగలము. అట్లు ఒప్పుకొనకపోతే రక్షింపబడజాలము (రోమా 10:9).

వినయము వలన బాప్తిస్మము యొక్క సరియైన భావమును గ్రహించుకొందుము. పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుదుము (అపొ.కా.2:38; 1 పేతురు 3:21; రోమా 6:3,4).

వినయము వలన విశ్వాసపూరిత జీవితము జీవించదగును. తద్వారా రక్షణలో ఎదుగుదుము (1 పేతురు 2:11,12).

వినయము లేని యెడల మనము రక్షించబడలేము. వినయముతోనే రక్షణ

విషయములో మనం ప్రతి అడుగు ముందుకు వేయగలము.

రక్షింపబడడానికి మనకు అనేక సంగతులు అవునరమై యున్నవి. విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలు బాప్తిస్మము అవుసరము. అయినను మారుమనస్సు బాప్తిస్మములను గూర్చి కొందరు వాదింతురు. ఎందువలన? దేవుని యెడల వినయము లేకపోవుట వలననే గదా? దేవుని మాటలను గౌరవించుట వినయము. వినయము కలిగియుంటే విధేయత సహజముగానే సంభవిస్తాది.

దేవుడు మాత్రమే మన ఆత్మలను శుద్ధి చేయగలరు. మనం అయనకు విధేయత చూపితే ఆయన పరిశుద్ధత మనకు ప్రసాదించును. మనము వినయమును గూర్చిన పాఠాన్ని నేర్చుకొనినప్పుడు మాత్రమే ఆయన మనలను పరిశుద్ధ పరచగలరు (లూకా 9:23). దేవుడు పరిశుద్ధుడు. పరిశుద్ధాత్మ వరము ద్వారా మనకు పరిశుద్ధతను ప్రసాదించగలడు (అపో.కా. 2:38,39).

పరిశుద్ధత ఆయన మనకు అనుగ్రహిస్తారు. అయినను దానిలో మనం అనుదినము జీవించాలి. పేతురు ఇట్లు చెప్పుచున్నాడు. "పరలోకము నుండి పంపబడిన పరిశుద్ధాత్మ వలన మీరు సువార్త ప్రకటించిన వారి ద్వారా మీకు తెలుపబడిన ఈ సంగతుల విషయమై తమ కొరకు కాదు గాని మీ కొరకే తాము పరిచర్య చేసిరను సంగతి వారికి బయలుపరచబడెను. దేవదూతలు ఈ కార్యమును తొంగిచూడగోరుచున్నారు".

కాబట్టి మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృప విషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగియుండుడి. నేను పరిశుద్ధుడనై యున్నాను. గనుక మీరును పరిశుద్ధులై యుండుడి అని వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశలననుసరించి నడువక మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడి. పక్షపాతము లేకుండ క్రియలను బట్టి ప్రతి వానికి తీర్పు తీర్చువాడు తండ్రి అని మీరాయనకు ప్రార్థన చేయుచున్నారు. గనుక మీరు పిత్రుపారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్టుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును, నిష్కళంకమునగు గొర్రె పిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా. ఆయన జగత్తు పునాది వేయబడక మునుపే నియమింపబడెను" (1 పేతురు 1:12-20).

- జెఫ్ వీలన్

# దేవుని కాపుదల
## (God's Care)

*- Don W. Walker*

"యెహోవా అతని చెయ్యి పట్టుకొని యన్నాడు గనుక అతడు నేలను పడినను లేవలేకయుండడు. నేను చిన్నవాడనై యుంటిని ఇప్పుడు ముసలివాడనై యున్నాను. అయినను నీతిమంతులు విడువబడుట గాని వారి సంతానము భిక్షమెత్తుట గాని నేను చూచియుండ లేదు" (కీర్తన 37:24-25).

దేవుని యొక్క నిరంతర కాపుదలను గూర్చి పరిశుద్ధ లేఖనముల యందంతటా అగుపడుచున్నది. "మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి; ఆయన మీ కొరకు చింతించుచున్నాడు" అని పేతురు వ్రాసాడు (1 పేతురు 5:7). హెబ్రీ పత్రిక లేఖకుడు ఆదరణ మాటలను ఇట్లు వ్రాసాడు : "నిన్ను ఏ మాత్రము విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనే చెప్పెను గదా. కాబట్టి ప్రభువు నాకు సహాయుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు? అని మంచి ధైర్యముతో చెప్పగలవారమై యున్నాము" (హెబ్రీ 13:5-6).

"దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునైయున్నాడు. ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు" అను మాటలు మనకు ఎంతో ప్రోత్సాహమునిచ్చును (కీర్తన 46:11). అందరు ఎరిగిన దావీదు కీర్తన కూడ ఈ యంశమునే కేంద్రీకరించుచున్నది" "యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు" (కీర్తన 23). అపొస్తలులకు యేసు గొప్ప ఆజ్ఞనిస్తు "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి" అని చెప్పి "ఇదిగో యుగ సమాప్తి వరకు సదాకాలము నేను మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను" (మత్తయి 28:20).

ఈ లేఖనములు, అట్టివి అనేకములు గజిబిజిగా యున్న ఈ లోకములో మనకు శక్తినిచ్చును. "సమస్తమును మేలు కలుగుటకే సమకూడి జరుగునని" నేను నిజముగా గ్రహించినప్పుడు (రోమా 8:28), ఆయన ఆజ్ఞల ననుసరింతును. ఏలయనగా దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధి యెవడు?" (రోమా 8:31).

దేవుడు సమస్తమును చూచువాడు; విజయం కొరకు ఆయన అన్ని విధాల మనకు సహాయం చేయును. గనుక ఆయన మనకు తగిన శక్తిని

సామర్థ్యమును కలుగజేయును (కీర్తన 139; 1 కొరింథీ 15:57).

మన దైనందిన భారముల వలన అలసిపోవుచున్నప్పుడు "ప్రతి భారమును, సుళువుగా చిక్కుల బెట్టు పాపమును విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసు వైపు చూచుచు మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము" (హెబ్రీ 12:1).

- డాన్ వాకర్

# *God's Plan*

## for Saving Man

| | | |
|---|---|---|
| **Divine Love** | : | John 3:16 |
| **God's Grace** | : | Ephesians 2:8 |
| **Christ's Blood** | : | Romans 5:9 |
| **Holy Spirit's Word** | : | Romans 1:16 |
| **Sinner's Faith** | : | Acts 16:31 |
| **Sinner's Repentance** | : | Luke 13:3 |
| **Sinner's Confession** | : | Romans 10:10 |
| **Sinner's Baptism** | : | Acts 22:16 |
| **Christian's Love** | : | Matthew 22:37 |
| **Christian's Work** | : | James 2:24 |
| **Christian's Hope** | : | Roman 8:24 |
| **Christian's Endurance** | : | Revelation 2:10 |

# ప్రభువా, మేమెవరి యొద్దకు వెళ్లుదుము?

## (Lord, to whom shall we go?)

*- Alfred Meeks*

యేసు ప్రభువు ఈ లోకములో యున్నప్పుడు జనసమూహములు ఆయన మాటలను వినుటకు తండోప తండములుగా వచ్చేవారు. ఆయన కొండ దిగిరాగా గొప్ప జనసమూహము ఆయనను వెంబడించెను (మత్తయి 8:1). ఆయన పేతురు ఇంటి యొద్ద ఉండగా నానా విధ రోగులను వారాయన యొద్దకు తెచ్చిరి. ఆయన వారినందరినీ స్వస్థ పరచెను (మత్తయి 8:14-16). "సామాన్య జనులు ఆయన మాటలను సంతోషముతో వినుచుండిరి" యని చెప్పబడెను (మార్కు 12:37). ఆయన గలిలయ సముద్రమును దాటి వెళ్లగా అక్కడ కూడ ఆయనను వెంబడించిరి (యోహాను 6:1,2).

ప్రజలు యేసునొద్దకు వచ్చుటకు అనేక కారణములుండెను. కొండ మీద నుండి ఆయన చేసిన ప్రసంగము ముగించగా "జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి. ఏలయనగా ఆయన వారి శాస్త్రుల వలె గాక అధికారము గలవాని వలె వారికి బోధించెను" (మత్తయి 7:28, 29).

యేసు చెప్పిన మాటలు అనేకులు వినిరి, గాని ఆయన బోధను బట్టి ఆయనను విడిచి వెళ్లిపోయిన వారు కూడ అనేకులుండిరి. ఐదు రొట్టెలు, రెండు చేపలతో ఆయన 500 మందికి ఆహారము పెట్టెను. మరునాడు కూడ ప్రజలు ఆయన యొద్దకు రాగా "జీవాహారమును గూర్చి ఆయన వారికి బోధించెను" (యోహాను 6:41-59). ఆ బోధను వినిన తరువాత "యిది కఠినమైన మాట, యిది ఎవడు వినగలడని చెప్పుకొనిరి" (యోహాను 6:60). ఆయన మరి కొన్ని మాటలు చెప్పిన తరువాత "అప్పటి నుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుక తీసి మరి ఎన్నడు ఆయనను వెంబడింపలేదు. కాబట్టి యేసు మీరు కూడ వెళ్ళిపోవలెనని యున్నారా? అని ఆ పండ్రెండు మందిని అడుగగా, సీమోను పేతురు ప్రభువా యెవని యొద్దకు వెళ్లుదుము? నీవే నిత్య జీవపు మాటలు గలవాడవు, నీవే దేవుని పరిశుద్ధుడవని మేము విశ్వసించి యున్నామని ఆయనతో చెప్పెను (యోహాను 6:60-68).

పేతురు వేసిన ప్రశ్న అపొస్తులు లందరికి ముఖ్యమైనది. "నిత్య జీవమును గూర్చి నీవు తప్ప మాకింక ఎవరు

చెప్పగలరు?" అనే భావము ఆ ప్రశ్నలో యున్నది. నీకు, నాకు కూడ ఆ మాటలు విప్పేవాడొకడు అవసరము. పేతురు వలె మనమును ప్రభువు నొద్దకు రావాలి. ఆయన ఇంకను ప్రభువే. ఆయనే నిత్య జీవపు మాటలు గలవాడు. ఆయన మాటలను మనం వింటే దీవించబడుదుము.

యేసుక్రీస్తుకు ఇహపరముల యందు సర్వాధికార మీయబడియున్నది (మత్తయి 28:18). ఈయధికారము వలన ఆ నిత్య జీవమును పొందుట యెట్లో ఆయనే మనకు చెప్పగలరు.

యేసు యొక్క మాటలను నేరుగా వినుట ద్వారా అపొస్తలులు నిత్య జీవపు మార్గమును గ్రహించుకొనిరి. అయితే ఆయన ఇప్పుడు శారీరకముగా భూమిపై లేనందున మనం ఆ నిత్యజీవపు మాటలను వేరేవిధముగా అనగా చదువుట ద్వారా తెలిసికొనవలెను. యేసు అపొస్తలుల ద్వారా తన మాటలను మనకు తెలియజేసారు. ఆయన పునరుత్థానుడై ఆరోహణుడైన తరువాత అపొస్తులులు పరిశుద్ధాత్మను పొందుదురని వారికి తెలియజేసెను. "ఆదరణ కర్త అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులను మీకు జ్ఞాపకము చేయును" అని ఆయన వారికి చెప్పెను (యోహాను 14:26).

అపొస్తలులు పెంతెకొస్తు దినమున పరిశుద్ధాత్మను పొందిరి (అపొ.కా. 2:1-4). అపొస్తులులు సర్వ సృష్టికి సువార్త బోధించాలని ఆయన ఆజ్ఞ యిచ్చెను (మార్కు 16:15,16). "వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి వెనువెంట జరుగుచూ వచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచు చుండెను,ఆమెన్" (మార్కు 16:19,20). అపొ.కా. 2వ అధ్యాయము తరువాత అపొస్తలులు, మిగతా ఆత్మావేశ బోధకులు నిత్య జీవ మాటలను ప్రకటించుచు వచ్చిరి.

అపొస్తులులలో కొందరును, మరి కొందరును పరిశుద్ధాత్మావేశముతో బోధించుటయే గాక, ఆ వాక్యమును కూడ లిఖించిరి. దేవుడు ఆ లేఖనములను మన కొరకు నేటికిని భద్రము చేసి యుంచారు. క్రొత్త నిబంధనను చదువుట ద్వారా నిత్య జీవపు మాటలను ఇప్పుడు మనము తెలిసికొనవచ్చును" (2 పేతురు 1:3; 3:1,2; యూదా: 3). మనము క్రొత్త నిబంధన వర్తమానమునకు కలుపకుండా, దాని నుండి తీసివేయకుండా దానిని విశ్వసించాలి (ప్రకటన 22:18,19). ఆయన ఇంకను ప్రభువై యున్నారు. ఆయన వాక్యములో ఇంకను శక్తియున్నది. మనం వాక్యము విని విశ్వసించి, దానికి లోబడితే నిత్య జీవ మార్గములో ప్రవేశించగలము.

- అల్‌ఫ్రెడ్ మీక్స్

# యేసు చనిపోగా యేమి జరిగెను?
# (What Happened When Jesus Died?)

***- Tom Buxley***

యేసు చనిపోగా ఆయన శరీరము సమాధిలో పాతిపెట్టబడెనని మనం ఎరుగుదుము. ఆయన ఆత్మయైతే పాతాళమునకు వెళ్లెను. మూడవ దినమున ఆయన మరణమును జయించి తిరిగి లేచెను. పాతాళము, నరకము ఒక్కటే యని తలంచరాదు. యిది ప్రాముఖ్యము. నరకము, పాతాళము వేర్వేరు ప్రదేశములు (లూకా 16:9-31 చదువండి).

యేసు పాతాళములో యుండగా యేమి జరిగెను? ఆయన అక్కడ వున్నప్పుడు యేమి చేసారో మనకు యేమీ తెలియదు. అయితే ఒకటి మాత్రం యదార్థము. ప్రవచనముల నెరవేర్పు కొరకై ఆయన అక్కడికి వెళ్లెను (కీర్తన 16:10). మరియు ఆయన మరణమును జయించి, దానిని చెరగా పట్టుకొని మరణము యొక్కయు, పాతాళము యొక్కయు తాళపు చెవులను స్వాధీనము చేసికొనెను. "అందుచేత ఆయన ఆరోహణమైనప్పుడు చెరను చెరగా పట్టుకొనిపోయి మనుష్యులకు ఈవుల ననుగ్రహించెను" (ఎఫెసీ 4:8). ఆయన మరణమును జయించెను, దానిని చెరగా కొనిపోయెను.

యుద్ధభూమిలో జయించిన సైన్యాధిపతి తాను జయించిన వారిని చెరగా ఎట్లు కొనిపోవునో, అట్లే ఆయన మరణమును చెరగా కొనిపోయెను. అందువలన ఆయన ఇట్లు చెప్పుచున్నారు: "భయపడకుము, నేను మొదటివాడను, కడవటివాడను, జీవించువాడను, మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను. మరియు మరణము యొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనములో యున్నవి" (ప్రకటన 1:17-18).


అందువలననే క్రీస్తు యొక్క పునరుత్థాన దినము ఈ లోక చరిత్రను మార్చివేసిన దినము ! !

**- టామ్ బక్సలే**



# యేసుక్రీస్తు స్థాపించిన సంఘము
# (The Church that Jesus Built)

***- Charles Burch***



యేసు క్రీస్తు స్థాపించిన సంఘము ప్రవచనాంశము. ప్రవక్తయైన యెషయా ఇట్లు చెప్పాడు : "అంత్య దినములలో పర్వతముల పైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండల కంటె ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్లు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు. ఆ కాలమున సీయోనులో నుండి ధర్మశాస్త్రము, యెరూషలేము నుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును. జనులు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి. ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును. మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు" (యెషయా 2:2,3). ఈ ప్రవచనము నుండి మనం అనేక సంగతులు నేర్చుకొనవచ్చును.

మొదటగా అది అంత్యదినములలో జరుగును. అపొ.కా. రెండవ అధ్యాయములో జరిగిన జరుగుచున్న సంఘటనలు అంత్యదినములని అపొ. పేతురు చెప్పాడు. అక్కడ సంఘము స్థాపించబడెను. రెండవదిగా యెషయా, యెహోవా మందిరమును గూర్చి చెప్పాడు. 1 తిమోతి 3:15 నుండి యెహోవా దేవుని మందిరమే క్రీస్తు సంఘమని మనము గ్రహించగలము. మూడవదిగా అది యెరూషలేములో ఆరంభమగును. అపొ.కా. 2లో క్రీస్తు సంఘము యెరూషలేములో ఆరంభమైనట్లు మనము నేర్చుకొనగలము. గనుక

యెషయా నిజానికి క్రీస్తు సంఘమును గూర్చి ప్రవచించినట్లు గ్రహించగలము.

మన ప్రభువు సిలువ వేయబడక ముందు ఒక వాగ్దానము చేసారు. ఆయన సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తు అని పేతురు ఒప్పుకొనిన తరువాత (మత్తయి 16:16), యేసు – "ఈ బండ మీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని" ఆయన చెప్పెను (మత్తయి 16:18). మన ప్రభువు తన సంఘమును స్థాపింతునని ఇక్కడ వాగ్దానములు చేసారు. "నేను నా సంఘమును కట్టుదును" అని చెప్పిన ఆయన మాటలను గమనించుము. నా సంఘము అని ఆయన చెప్పినప్పుడు అది ఆయన సంఘమని మనం ఎరుగుదుము. దానిని యేసు తన స్వరక్తమిచ్చి సంపాదించినట్లు అపో.పౌలు చెప్పాడు (అపో.కా. 20:28). గనుక ప్రభువు సంఘము ఆయనదే గాని మరెవనికి చెందదని మనమెరుగుదుము. మరల –

"నా సంఘమును కట్టుదునని" యేసు చెప్పిన మాటలను గమనించుము. నా సంఘములను కట్టుదును అని ఆయన చెప్పలేదు. ఈ లోకములో ఆయన అనేక సంఘములను గాక ఒకే ఒక్క సంఘముండవలెనని ఉద్దేశించారు. అందువలననే ఆయన విశ్వాసులందరు ఏకమై యుండవలెనని ఆయన ప్రార్థించారు. "తండ్రీ నా యందు నీవును నీ యందు నేనును ఉన్నలాగున వారును మన యందు ఏకమైయుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుట లేదు, వారి వాక్యము వలన నా యందు విశ్వాసముంచు వారందరును ఏకమై యుండవలెనని వారి కొరకు ప్రార్థించు చున్నాను" (యోహాను 17:20,21).


క్రీస్తు సమాధి నుండి తిరిగి లేచిన తరువాత "ఇహమందును పరమందును సమస్తాధికారము నాకియ్యబడియున్నది" యని చెప్పారు (మత్తయి 28:18). క్రీస్తుకు సమస్తాధికారము ఇయ్యబడి యుంటే, వేరే ఇంకొక సంఘమును స్థాపించుటకు ఎవరికీ ఏ అధికారము లేదు.

నేడున్న వేలకొలది మానవ కల్పిత సంఘములు దేవుని సంకల్పమునకు భిన్నముగా యున్నవి. అందరు ఏకమై యుండాలని ఆయన సంకల్పిస్తే, మానవ కల్పిత సంస్థలు అందరినీ విడదీయు చున్నవి. కాలాంతమందు యేసు తన రాజ్యమనే సంఘమును తండ్రికి అప్పగించును. "అటు తరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును. అప్పుడు అంతము వచ్చును" (1 కొరింథీ 15:24). ఆయన తండ్రికి అప్పగించే సంఘములో నీవుందువా?

– చార్ల్స్ బర్క్

# సంఘము యొక్క స్వయం ప్రతిపత్తి
## (The Autonomy of the Church)

*- J.C. Choate*




ఏదైనా ఒక సంస్థ లేక ఆర్గనైజేషన్ లేదా ఒక రాజ్యము స్వతంత్రత కలిగి, బాహ్య ఒత్తిడులు యేమీ లేకుండా స్వయంపాలన కలిగియుంటే అది స్వయం ప్రతిపత్తిని (Autonomy) కలిగియున్నదని చెప్పవచ్చును. ప్రపంచములో ఆయా ప్రాంతములు స్వయం ప్రతిపత్తి కలిగినవిగా ప్రకటింప బడుట మనం తరుచు వింటాము. అంటే వారి వ్యవహారాలను వారు చక్కబెట్టుకొను అధికారం వారికీయబడిందన్న మాట.

మత ప్రపంచములో అన్ని డినామినేషన్లు ఈ లోక సంబంధమైన ఆర్గనైజేషన్‌ను కలిగి, ఎవరో ఒకనిని తమ నాయకుని (Head) గాను, ఏదో ఒక పట్టణాన్ని తమ కేంద్ర స్థానము (Head Quarter) గాను భావిస్తు యుంటారు. ఈ కేంద్ర స్థానం నుండి వెలువడే నియమాలకు ఆ డినామినేషన్‌లోని సంఘములన్నియు కట్టుబడియుంటాయి. అయితే ఈ నియమాలు లేఖన విరుద్ధమైన యెడల, ఆ సంఘము లన్నియు బైబిలు బోధకు వేరైన దానికి లోబడుచున్నవని యర్థము. అయితే దేవుని వాక్యమును బట్టి ఈ రకమైన ఆర్గనైజేషన్ తప్పు అని మనకు తెలుసు.

పలు రకములైన సంఘములు, పలు కేంద్ర స్థానములు, పలు శిరస్సులను (నాయకులను) గూర్చి బైబిలులో ఎక్కడా కనబడదు. క్రీస్తు ఏకైక సంఘాన్ని స్థాపించెను. దానికి ఆయన ఒక్కడే శిరస్సు. ఆయన సంఘానికి భూ సంబంధమైన కేంద్ర స్థానము యేదీలేదు.

క్రీస్తు సంఘము ఈ లోకములో యున్నది నిజమే. నిజానికి అది ప్రపంచం లోని అన్ని దేశాల్లోను నేడున్నది. దానికి భూ సంబంధమైన శిరస్సు ఎవడు లేడు. తత్ఫలితముగా భూ సంబంధమైన కేంద్ర స్థానం యేదీ లేదు. అయితే క్రీస్తు సంఘములో వేవేల స్థానిక సంఘము లున్నాయి. అవన్నీ క్రీస్తును మాత్రమే తమ శిరస్సుగా భావిస్తాయి. అవన్నీ క్రొత్త నిబంధనను బట్టి మాత్రమే నడిపింప బడ్డాయి. ప్రతి స్థానిక సంఘము అర్హత గల వ్యక్తులున్నప్పుడు పెద్దలను పరిచారకులను కలిగి క్రొత్త నిబంధనను బట్టి నడిపింపబడ్డాది (1 తిమోతి 3; తీతు 1 అధ్యా). ప్రతి స్థానిక సంఘములోను బోధకులు, వాక్యోపదేశకులు ఉంటారు. స్థానిక సంఘాల్లో పెద్దలు పరిచారకులు అర్హతలు గలవారు లేని యెడల అట్టివారు నియమింపబడేవరకు సంఘ కార్యక్రమ ములను అందలి పురుషులే చక్కబెట్టు దురు. ఇంకొక మాటలో ప్రతి స్థానిక సంఘము క్రీస్తు నందు స్వయం ప్రతిపత్తి కలిగి, స్వయం పాలన, స్వయం పోషకమై నదై, స్వతంత్రత కలిగి యుండును. తన పనిని అది నిర్వహించును.

సంఘ పాలన పద్ధతిలో స్థానిక సంఘములో ఒకడు పెద్దలలో ఒకనిగా నియమింపబడితే అది దొడ్డయైన పని. ఒక స్థానిక సంఘములో ఇద్దరు గాని, అంతకు ఎక్కువ గాని అర్హత గల వారున్నప్పుడు మాత్రమే వారు పెద్దలుగా నియమింపబడవలెను. అట్టివారు ఆ స్థానిక సంఘములో మాత్రమే పెద్దలుగా, నాయకులుగా కాపరులుగా వ్యవహరిం తురు. స్థానిక సంఘములో ఒకే ఒక వ్యక్తి పెద్దగా నియమింపబడుట గాని, లేక ఉన్న పెద్దలందరిలో ఒకడు 'ముఖ్య పెద్దగా' వ్యవహరించుటగాని లేఖనము లలో కనీవినీ యెరుగనిది. అట్లే ఒకే పెద్దగాని లేక పెద్దలుగాని అనేక సంఘములపై ఒక్కడే నాయకత్వం వహించుట లేఖన విరుద్ధమైనది. అట్లే పెద్దల యొక్క బాధ్యతలను, అధికార మును ఒక బోధకుడు చెలాయించుట లేఖన విరుద్ధమైనది.

ప్రతి స్థానిక సంఘము స్వయం ప్రతిపత్తి కలిగినదే అయినను రెండుగాని అంతకు ఎక్కువగాని సంఘములు కలిసి సహవాసము కలిగియుండరాదనిగాని, సహకరించుకోరాదనిగాని దాని యర్థము కాదు. సువార్త ప్రకటించు నిమిత్తమును, యితర సత్క్రియలు చేయు నిమిత్తమును ఒక స్థానిక సంఘము మరొక స్థానిక సంఘానికి ఆర్థిక సహాయం అందజేయ వచ్చును. అట్టి సందర్భములలో కూడ

ప్రతి స్థానిక సంఘము దాని నిర్ణయముల నదే గైకొనుచు స్వయం ప్రతిపత్తి కలిగినదే అయ్యుండును. అయితే ఒకే స్థానిక సంఘము మరొక సంఘాన్ని ఆర్థిక సహాయం విషయంలో బలవంతము చేయరాదు, చేయదు.

భారతదేశంలో యున్న పెక్కు స్థానిక క్రీస్తు సంఘముల సమస్య యేమంటే, అవి విదేశీ సహాయముపై కేవలము ఆధారపడి పనిచేయుచు ఒకరితో ఒకరు సహవాసము లేక యున్నారు. వారు ఒకే ప్రాంతములో ఉన్నను ఒకరి సువార్త కూటములకు మరొకరు హాజరు కాకుండా, ఒకరితో ఒకరు సహకరించ కుండా మనుగడ కలిగియున్నారు. దీనికి చాల మట్టుకు విదేశీ దొరలు, ఇక్కడ వారి అనుచరులే కారణం. విచారకారణం యేమంటే ఆయా విదేశీ సపోర్టును బట్టి క్రీస్తు సంఘములో గుంపుతత్వం ఏర్పడి యున్నది. యిది చాల తప్పు, చెడుగు. మనము అపవాదిని వాని తంత్రములను ఎదుర్కొను నిమిత్తము కలిసి పనిచేయాలి. ఒకరినొకరు ప్రోత్సహించాలి. స్థానిక సంఘములు స్వయంప్రతిపత్తిని కలిగి యుంటూ ఒకరికొకరు సహకరిస్తే మనకు కావలసినంత బలము చేకూరును.

చివరిగా ప్రతి స్థానిక సంఘము క్రీస్తు నందు స్వయం ప్రతిపత్తిని కలిగి యుండుటలో, ఒకవేళ ఒక స్థానిక సంఘము సత్యము నుండి తొలగి మత శాఖల తత్వము ననుసరిస్తు విశ్వాస భ్రష్టత్వములో పడిపోతే, దాని చుట్టూ యున్న స్థానిక సంఘములు సత్యములో నమ్మకముగా నిలబడగలుగుటకు అవకాశమున్నది. అట్లు గాక ఈ స్థానిక సంఘములన్నియు ఒక భౌతిక నాయకునికి కట్టుబడియుంటే, అతడు విశ్వాస భ్రష్టుడైతే ఈ సంఘములన్నియు భ్రష్టత్వము పాలగును. అయితే సంఘ పాలన పద్ధతి స్థానిక మవుట వలన దేవుని నిర్మాణ పద్ధతి అతి శ్రేష్టమైనది.

గనుక ప్రతి స్థానిక సంఘము క్రీస్తు నందు స్వతంత్రత కలిగి స్వయం ప్రతిపత్తిని కలిగియుండుట అంటే యేమిటో గ్రహించుకొందము. మనం లేఖనముల ననుసరించునప్పుడు ప్రతి స్థానిక సంఘము పరిపూర్ణమగును. యితరులు యేమి చేసినా, యేమి బోధించినా అది క్రీస్తుకు నమ్మకముగా యుండగల్గును. స్వయం ప్రతిపత్తిని కల్గియున్నను మనందరం యేకమై, క్రీస్తు యొక్క ఒకే ఒక్క సంఘమై ఒకరితో నొకరు సహవాసము కలిగి, ఒకరికొకరు సహకరించుకొనుచు, ఒకరినొకరు ప్రోత్సహించుకొనుచు ఆయన మహిమ కొరకు ఆయన పొలములో పని చేయుదము. మనం ఒకరినొకరు కరచుకొనక, ద్వేషించక, నాశనం చేయ యత్నించక, క్రీస్తు నందలి స్వాతంత్ర్య మును ఆయన శరీర క్షేమాభివృద్ధి కొరకు వినియోగించుదము !!

– జె.సి. ఛోట్

# అభివృద్ధి జెందుచున్న సంఘ లక్షణములు
## (Marks of a Growing Church)

*- Royce Frederick*

క్రీస్తు సంఘము ఆరంభమైన పెంతెకొస్తునాడు మూడువేల మంది బాప్తిస్మము పొందుట మనము చూడ గలము. వారు సంఘముతో చేర్చబడిరి. నాటి నుండి గొప్ప అభివృద్ధి జరుగుట మనము గమనించగలము. రెండు అధ్యాయముల తరువాత 5 వేల మంది సంఘముతో చేర్చబడుట మనము గమనించగలము (అపొ.కా. 4:4). దీని తరువాత నాలుగు సందర్భములలో యెరూషలేములోని సంఘము వృద్ధి యగుట మనము గమనించగలము (అపొ.కా. 6:1,7; 7:17; 9-31). యెరూషలేములోని ఆదిమ క్రీస్తు సంఘము ఎట్లు అభివృద్ధి జెందినదో అదే సూత్రములు నేటికిని వర్తించును (అపొ.కా. 2:42-47).

**ఎడతెగక యుండిరి :**

"వారు అపొస్తలుల బోధ యందును, సహవాసము నందును, రొట్టె విరుచుట యందును, ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి" (అపొ.కా. 2:42). క్రైస్తవులు దేవుని వాక్య జ్ఞానము నందు అభివృద్ధి జెందునట్లు వారు తరుచు కూడుకొనుచుండిరి. ఈ రీతిగా వారి ఒండొరుల సహవాసము బలపడెను. సంఘము కూడుకొనునప్పుడల్లా సభ్యులందరు హాజరయ్యేవారు.

క్రికెట్ మ్యాచ్‌కు ఆటగాళ్ళు మాత్రమే హాజరైతే ఆ ఆట యొక్క పరిస్థితి, క్రికెట్ యొక్క పరిస్థితి దీనముగా యుండును. అదే రీతిగా సంఘసభ్యులు కూటములకు, ఆరాధనలకు హాజరు కాకపోతే సంఘము అభివృద్ధి జెందుట కష్టము.

**భయము కలిగియుండిరి :**

"అప్పుడు ప్రతివానికి భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యము లును, సూచక క్రియలును అపొస్తులుల ద్వారా జరిగెను" (అపొ.కా. 2:43). ప్రతి సభ్యుడు దైవభయము కలిగియుండక పోతే సంఘము అభివృద్ధి కాజాలదు. "పగ తీర్చుట నా పని, నేనే ప్రతిఫల మిత్తుననియు మరియు ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చును అనియు చెప్పిన వానిని ఎరుగుదుము గదా. జీవము గల దేవుని చేతిలో పడుట భయంకరము" (హెబ్రీ 10:30,31). ఈ లోకస్థులకే తీర్పు తీర్చబడునని మనం తరుచు అనుకొంటాము గాని ఈ వచనం అయితే ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చునని చెప్పుచున్నది. ప్రభువు యొక్క ఉగ్రతను బట్టి పౌలు బలమైన సువార్త

చేయగలిగెను. "కావున మేము ప్రభువు విషయమైన భయము నెరిగి" అని 2 కొరింథీ 5:11లో అతడు చెప్పుచున్నాడు. దేవుని గూర్చి సరియైన భయము కలిగియున్నప్పుడు సంఘములు అభివృద్ధి జెందును.

**ఆదుకొనుచుండిరి :**

"విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చర స్థిరాస్థులను అమ్మి అందరికిని వారి వారి అక్కర కొలది పంచిపెట్టిరి" (అపొ.కా. 2:44,45). సంఘము ఒక సంస్థ కంటే గొప్పది. అది ఒక కుటుంబము! ఆదిమ యెరూషలేము సంఘము ఒకరి నొకరిని గూర్చి ఎక్కువ ఆసక్తి కలిగి యుండిరి. దాతృత్వము ఒక్కటి మాత్రమే సరిపోదు గాని అది లేకుండా సంఘము అభివృద్ధి జెందరు (1 యోహాను 3:17; ప్రక 2:4; యాకోబు 6:10).

**ఐక్యత కలిగియుండిరి :**

"మరియు వారేకమనస్కులై ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు దేవుని స్తుతించుచు ప్రజలందరి వలన దయపొందిరి'' (అపొ.కా. 2:46). "సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము" అని దావీదు మహారాజు వ్రాసాడు (కీర్తన 133:1). సహోదరులలో ఐక్యత లేని యెడల సంఘము అభివృద్ధి కాజాలదు.

**ప్రజాదరణ కలిగియుండిరి :**

వారు "ప్రజలందరి వలన దయ పొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను" (అపొ.కా. 2:47). సమాజమునకు వేరై సంఘము అభివృద్ధి జెందదు. అది సమాజమునకు కనబడాలి (మత్తయి 5:13,14). యెరూషలేము క్రీస్తు సంఘము క్రీస్తు కొరకు ప్రత్యేకముగా జీవించుచున్న సంఘము (1 పేతురు 2:5). వారు క్రీస్తును సమాజమునకు చూపించుచుండిరి.

**సువార్త చేయు సంఘము :**

అనుదినము రక్షణ పొందుచున్న వారిని ప్రభువు వారితో చేర్చుచుండెను. సువార్తను ప్రకటించుచు సభ్యుల తీరిక లేక యుండిరి. వారికి హింస సంభవించినను, చెదరిపోయినవారు వాక్యము ప్రకటించుచు, ఆత్మలను సంపాదించుచు సంచరించుచుండిరి (అపొ.కా. 8:4).

నాడు యెరూషలేము సంఘము వలె నేడు మనమును అభివృద్ధి జెందాలంటే వారివలెనే నేడు మనము ఉండాలి, పని చేయాలి. సువార్త వినకుండా లక్షలాది ప్రజలు మరణించుచున్నారు.

– రోయస్ ఫ్రెడరిక్

# అత్యంత విలువైన దానిని కనుగొనుట

# (The Most Valuable Discovery)

***- H to H***

సర్ జేమ్స్ సింప్సన్ అనునతడు 1874లో ఎడింబర్గ్, ఇంగ్లాండులో క్లోరోఫార్మ్‌ను (Chloroform) కనుగొన్నాడు. శస్త్రచికిత్సకు ముందు నొప్పి తగులకుండా రోగికి ఈ మత్తుమందును వైద్యులు ఇస్తారు. యిది ఆధునిక వైద్యశాస్త్రములో అత్యంత విలువైన సంగతియని అందరు ఆయనను కొనియాడారు. క్లోరోఫార్మ్‌ను కనుగొనక ముందు మత్తుమందు లేకుండగనే ఆ రోజులలో ఆపరేషన్లు జరిగించబడేవి. రోగులు పడిన బాధ ఇంతా అంతా కాదు.

అనేక సంవత్సరముల తరువాత సర్‌జేమ్స్ సింప్సన్‌గారు ఎడింబర్గ్ యూనివర్శిటీలో ఉపన్యసించుచుండగా ఒక విద్యార్థి "మీ జీవితంలో మీరు కనుగొనిన అత్యంత విలువైన సంగతి యేమిటి?'' యని ఆయనను ప్రశ్నించాడు. ఆయన వెంటనే "నా జీవితంలో నేను ఒక పాపినని యేసుక్రీస్తు నా రక్షకుడని కనుగొనుటయే అత్యంత విలువైన సంగతి" యని జవాబిచ్చాడు.

జాన్ న్యూటన్ అనునతడు ఇంగ్లీషు పాటలలో అత్యంత ప్రాబల్యము చెందిన అను పాట వ్రాసాడు. తనకు 82వ సంవత్సరము వచ్చేసరికి జ్ఞాపకశక్తి కుంటుబడుచు, దృష్టిమాంద్యము వలన అంధుడయ్యే పరిస్థితిలో యుండగా ఇట్లు చెప్పాడు : "నా జ్ఞాపకశక్తిని ఇంచుమించు కోల్పోయాను. గాని రెండు సంగతులను నేను మరచిపోలేదు. నేనొక గొప్ప పాపిని, యేసుక్రీస్తు నా గొప్ప రక్షకుడు" అని చెప్పాడు. రోమీయులకు వ్రాయబడిన పత్రిక సింప్సన్, జాన్‌న్యూటన్ గార్లు చెప్పిన సంగతులను మనకు విశదీకరించుచున్నది.

- మన సమస్య పాపము (రోమా 3:10,23).
- పాపము వలన వచ్చు జీతము మరణము (రోమా 6:23).
- పాపులను రక్షించే శక్తి క్రీస్తు సువార్త (రోమా 1:16).
- మనలను రక్షించుటకు క్రీస్తు చనిపోయెను (రోమా 5:8).
- పాపవిమోచన క్రయధనము రక్తము (రోమా 5:9).

ఆ రక్తము దరికి మనము చేరుకొనే విధానము? మన విశ్వాసాన్ని క్రీస్తు నందుంచి (రోమా 5:1), పాపముల

విషయమై మారుమనస్సు పొంది (రోమా 2:4), క్రీస్తు నామమును ఒప్పుకొని (రోమా 10:9-10), క్రీస్తు నామమున బాప్తిస్మము పొందవలెను (రోమా 6:1-4). తదుపరి మన జీవితాన్ని ఆయన సేవ కొరకు ప్రతిష్ఠించుకొనవలెను (రోమా 6:12-18, 12:1).

నీ రక్షకుని నీవు కనుగొనుటయే జీవితంలో నీవు కనుగొనే అత్యంత విలువైన సంగతి !!

- హెచ్ టు హెచ్

## దావీదు కీర్తన - 23

యెహోవా నా కాపరి - నాకు లేమి కలుగదు
పచ్చిక గల చోట్లను ఆయన నన్ను పరుండజేయుచున్నాడు
శాంతికరమైన జలములయొద్ద నన్ను నడిపించుచున్నాడు
నా ప్రాణమునకు ఆయన సేద దీర్చుచున్నాడు
తన నామమును బట్టి నీతి మార్గములలో
నన్ను నడిపించుచున్నాడు
గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను
ఏ అపాయమునకు భయపడను
నీవు నాకు తోడైయుందువు నీదుడ్డుకఱ్ఱయు
నీ దండమును నన్ను ఆదరించును
నా శత్రువుల యెదుట నీవు నాకు
భోజనము సిద్ధపరచుదువు
నూనెతో నా తల అంటియున్నావు
నా గిన్నె నిండి పొర్లుచున్నది.
నేను బ్రదుకు దినములన్నియు
కృపాక్షేమములే నా వెంట వచ్చును
చిరకాలము యెహోవా మందిరములో
నేను నివాసము చేసెదను

# పరిశుద్ధులతో సమాజముగా కూడుకొనుట
## (Assembling with the Saints)

***- Steve Miller***

కోవిడ్ వలన గాని మరి దేని వలన గాని చాల మంది ఆదివారపు ఆరాధనకు రాలేకపోవుచున్నందున ఆరాధనను జరిపించుట నిలిపివేయవచ్చునా? ఆరాధన సమయం నిలిపివేయుట వలన సాతానుడు మనలను మోసగించుటకు, సభ్యులను క్రీస్తు శరీరము నుండి దూరము చేయుటకు వానికి తరుణ మిచ్చుచున్న వారమగుదుము. దేవుని ఆరాధించడానికి, స్తుతి చెల్లించడానికి మిగతా క్రైస్తవులతో కూడుకొనినప్పుడు సభ్యులు బోధింపబడుటకు, విశ్వాసములో బలపడుటకు తరుణము లభించును (ఎఫెసీ 4:12).

దేవుని ప్రజలు ప్రతి ఆదివారమున సమాజముగా కూడుకొనవలెనని హెచ్చరించారు (అపో.కా. 20:7; 1 కొరింథీ 16:1,2). అపొస్తలుల ద్వారా దేవుడు హెచ్చరించారు గనుక ఆదిమ సంఘము ప్రతి ఆదివారమున కూడుకొనుచుండిరి (మత్తయి 28:20; 1 కొరింథీ 16:1,2). మనం ప్రతి ఆదివారమున ఆరాధనకు కూడుకొనాలని దేవుడు కోరియుంటే ఆయన దానిని గూర్చి నేరుగా ఆజ్ఞాపించును గదా యని కొందరు చెబుతారు. ఆదివారమున మనం కూడుకొనాలని లేఖనములలో ఆయన ఎక్కడ చెప్పారు? మనం ఒక బిల్డింగులో కూడుకొనాలని ఆయన ఎక్కడ చెప్పారు? చర్చి బిల్డింగ్‌లో బెంచీలు వేసుకొనాలని ఎక్కడ చెప్పారు? యివి సంఘ కార్యక్రమములకు సహాయపడును గనుక వీటిని వాడుకొనవచ్చును.

"మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు వాటిని కాయుడి" యని సంఘ పెద్దలు హెచ్చరింపబడిరి (1 పేతురు 5:2). "మీపైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పజెప్పవలసిన వారివలె మీ ఆత్మలను కాయుచున్నారు. వారు దుఃఖముతో ఆ పని చేసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో కాక ఆనందముతో చేయునట్లు వారి మాట విని వారికి లోబడియుండుడి" (హెబ్రీ 13:17). పరిశుద్ధులు ఆదివారమున ఆరాధనకు రావలెనని పెద్దలు సంఘమును హెచ్చరించినప్పుడు వారు క్రీస్తు యొక్క అధికారమునకు లోబడి ఆ పని చేయుచున్నారు. ఆరాధన కూడికలు మనకు సహాయపడుటకే గాని, నష్టము కలుగజేయుటకు కాదు. ప్రభువులో మనం ఎదుగుటకు ఆరాధన సహాయ

వడును. అయితే కొందరు ఈ హెచ్చరికలను మన్నించకపోవడం విచారకరము.

"కొందరు మానుకొనుచున్నట్లుగా సమాజముగా కూడుటమానక ఒకని నొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచినది కొలది మరి యెక్కువగా ఆలాగున చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకని నొకడు పురికొల్ప వలెనని ఆలోచింతము (హెబ్రీ 10:25). ఈ లేఖనములో కొన్ని సంగతులు విపులీకరించబడినవి :

1) సహోదర ప్రేమ మనం ఒకరితో నొకరు కలిసి ఆరాధించాలని హెచ్చరించుచున్నది.

2) ఈ కూటములకు హాజరుకావలెనని క్రైస్తవులు హెచ్చరింపబడిరి. సరిగదా అపొస్తులుల అధికారమును బట్టి ప్రతి కూటమునకు హాజరుకావలెనని ఆజ్ఞాపింపబడిరి.

3) సమాజముగా కూడుకొనినప్పుడు హెచ్చరికలు చేయబడతాయి.

4) మనము ఆలోచించుచున్న హెచ్చరికలు అవి సమాజపు హెచ్చరికలు.

5) ఈ కూడికలలో కలుగు హెచ్చరికల వలన క్రైస్తవులకు క్షేమాభివృద్ధి కలుగును.

పరలోకము వెళ్ళగోరుచున్న యెడల మనం సమాజముగా కూడుకొనుట అవసరం అని లేఖనములు బోధించుచున్నవి. అయితే కొందరు మిగతా పరిశుద్ధులతో సమావేశమగుటకు ఇష్టపడరు. యిది ఎందువలన? వారు ఈ భూమి మీద దేవుని నుండి తప్పించుకొనజూతురు అయినను వారు పరలోకము వెళ్లగోరుదురు! పరిశుద్ధులతో సమాజముగా విడువక కూడుకొనుట నమ్మకమైన క్రైస్తవుని లక్షణము.

ఆరాధన కూడికలకు అప్పుడప్పుడు హాజరయ్యేవారు నులివెచ్చని తనమును సూచించుచున్నారు. ఉదాసీనత, స్వార్థపరత్వము వలన దేవుని కంటే ఈ లోక ప్రేమను వారు కలిగియుందురు. యిది హృదయ కాఠిన్యమునకు దారి తీయును. నీతి మార్గము నుండి దూరముగా తొలగిపోవునట్లు చేయును. ఆరాధనకు హాజరు కాని వారు చెప్పే సాకులు సాధారణముగా బలమైనవి కావు.

"కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకను గ్రహింపబడును" (మత్తయి 6:33).

– స్టీవ్ మిల్లర్

# ప్రభువు రాత్రి భోజనము

# (The Lord's Supper)

***- Jeery Bates***

ప్రతి క్రైస్తవునికి ప్రభువు రాత్రి భోజనము ఆరాధనలో ప్రాముఖ్య భాగమై యున్నది. దీనని గూర్చి మత్తయి 26:26-28; లూకా 22:14-20 మరియు 1 కొరింథీ 11:23,24లో ముఖ్యముగా చదువగలము. ప్రభువు రాత్రి భోజనమును గూర్చి పలు భావములున్నాయి.

**1. అది కృతజ్ఞత నిచ్చునది :** యేసు ప్రభువు రాత్రి భోజనమును ప్రతిష్ఠించినప్పుడు ఆయన కృతజ్ఞత చెల్లించారు. యేసుక్రీస్తు మన కొరకు చేసిన గొప్ప త్యాగమును బట్టి మనం కృతజ్ఞత కలిగియుండాలి.

**2. అదొక స్మారకము :** ఒక స్మారక చిహ్నమును వీక్షించగానే దాని వెనుక యున్న చరిత్ర మనకు జ్ఞాపకము వస్తాది. ప్రభువు రాత్రి భోజనము మన తలంపులను క్రీస్తు సిలువ యొద్దకు నడిపిస్తాది. 1 కొరింథీ 11:25లో ప్రభువును జ్ఞాపకముంచుకొనవలెనని చెప్పబడినది.

**3. మనము ప్రభువు యొక్క మరణమును ప్రచురించుదుము :** "మీరు ఈ రొట్టెను తిని యీ పాత్రలోనిది త్రాగునప్పుడల్లా ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును ప్రచురము చేయుదురు" (1 కొరింథీ 11:26).

గనుక ఒక విధముగా ప్రభు రాత్రి భోజనము ప్రచురము చేయునట్టిది. మనం ప్రభు రాత్రి భోజనములో పాలు పొందుట యితరులు చూచినప్పుడు, మనం ప్రభువు చిందించిన రక్తములోను, నలుగగొట్టబడిన ఆయన శరీరములోను అనగా ఆయన యందున్న పరిపూర్ణ విశ్వాసమును ప్రచురింతుము.

**4. మనం ఒండొరులతో సహవాసము కలిగియుందుము :** 1 కొరింథీ 10:16, 17ను గమనించుము : "మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచ్చుకొనుటయే గదా? మనము విరుచు రొట్టెను తినుట క్రీస్తు శరీరములో పాలు పుచ్చుకొనుటయే గదా? మన మందరము ఆ యొక్కటే రొట్టెలో పాలు పుచ్చుకొను చున్నాము. రొట్టె ఒక్కటే గనుక అనేకులమైన మనము ఒక్కటే శరీరమై యున్నాము. పాలు పుచ్చుకొనుట సహవాసము. విగ్రహముల ఆలయము లలో తినుట దెయ్యములతో సహవాస

మని పౌలు చెప్పాడు. అదే రీతిగా ప్రభువు బల్లలో పాలుపుచ్చుకొను నప్పుడు మనము ప్రభువుతోను, క్రైస్తవులతోను సహవాసము కల్గియుందుము. క్రీస్తుతో యున్న సహవాసమును బట్టి మన ఐక్యతను చాటుదుము.

## ప్రభువు రాత్రి భోజనములోని సంగతులు, దాని భావము

ప్రభువు రాత్రి భోజనములో యున్నవి సూక్ష్మమైనవి. స్మారకములను మానవులు చిరకాలముండునట్లు గ్రానైట్‌తోను, బంగారముతోను మొదలగువాటితో తయారుచేయుదురు. దేవుడైతే తన స్మారకమును సింపుల్‌గా రొట్టె ద్రాక్షా రసములతో తయారుచేసారు. ఈ పదార్థములకు మన హృదయములు భావమును చేకూరుస్తాయి. యేసు పులియని రొట్టెను వినియోగించారు (లూకా 22:1,8–9). పస్కా పండుగలో యూదులు పులియని రొట్టెను వినియోగించాలని ఆజ్ఞాపింపబడిరి. గనుక యేసు అట్టి దానినే తీసికొని దానికి నూతన భావము చేకూర్చారు. ఇప్పుడది యేసు యొక్క భౌతిక శరీరమునకు గురుతుగా యున్నది. అది సిలువపై మన కొరకు నలుగగొట్టబడిన శరీరము. యేసు ద్రాక్ష పండ్ల రసమును తీసికొని అది ఆయన రక్తమునకు గురుతుగా యిచ్చారు. అనేకుల కొరకు ఆయన చిందించిన పవిత్ర రక్తమునకు గురుతుగా ద్రాక్షా రసమున్నది.

ఆయన రొట్టెను పట్టుకొని "యిది నా శరీరము" అని చెప్పారు (మత్తయి 26:28). ద్రాక్షారసమును గూర్చి "యిది నా రక్తము అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింప బడుచున్న నిబంధన రక్తము" అని ఆయన చెప్పారు (మత్తయి 26:28). దీనిని గమనించిన తరువాత ప్రార్థించిన తరువాత రొట్టె ద్రాక్షారసములు నిజముగా యేసు యొక్క శరీర, రక్తములుగా మారునని తప్పుగా తలంచుదురు. అవి యిది వరకెట్లున్నవో ప్రార్థించిన తరువాత కూడా ఒకే లాగున కనబడతాయి. ఒకేలాగున రుచి కలిగి యుంటాయి. వాటిలో భౌతికంగా మార్పేమి సంభవింపదు. గాని వాటి ఆత్మీయ భావము వేరు. యేసు యొక్క మాటలు భావము అది. అవి ఆయన శరీరమునకు, రక్తమునకు గురుతుగా యున్నవని యేసు సూక్ష్మముగా చెప్పారు. "నేనే ద్వారమును" అని యేసు యోహాను 10:9లో చెప్పారు. ఆయన నిజముగా ఒక ద్వారము అయ్యున్నానని ఆయన ఉద్దేశ్యము కాదు. గాని ఆత్మీయముగా ఆయన పరలోకమునకు పోవు ద్వారమై యున్నారు. రెండు వచనముల తరువాత "నేను గొర్రెల మంచి కాపరిని" యని చెప్పారు. యేసు ఎన్నడు నిజముగా గొర్రెలు కాయువాడు కాదు. ఆయన ఎన్నడు భౌతికంగా గొర్రెలు కాయరు. గాని ఆత్మీయముగా ఆయన ఆత్మల ప్రధాన కాపరి (1 పేతురు 5:4). యేసు

ఒక ద్వారమును, గొర్రెల కాపరియునై యున్నారు. అదే రీతిగా ప్రభు రాత్రి భోజనములోని సింపుల్ మూలికలు మనకు ఆయన శరీరమును, రక్తమును గురుతుకు తెచ్చు జ్ఞాపికలై యున్నవి.

1 కొరింథీ 11:24,25లో ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి ప్రభువు రాత్రి భోజనమును ప్రతిష్ఠించిన సందర్భమును పౌలు కొరింథీయులకు జ్ఞాపకము చేసాడు. "నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని" యేసు తన శిష్యులకు చెప్పారు. యేసే ప్రభువు రాత్రి భోజనమును ప్రతిష్టించారు. గనుక అది ప్రాముఖ్యమైనది. అనేక సంవత్సరముల తరువాత ప్రభువు జ్ఞాపకార్థమై దానిని సంఘము ప్రతిష్ఠించ లేదు. అది సంఘము యొక్క సంస్కారము కాదు. దానిని క్రీస్తే ప్రతిష్ఠించారు. నమ్మకమైన క్రైస్తవులు సంఘారంభము నుండి దీనిలో పాల్గొనుచున్నారు. క్రీస్తు యొక్క బలియాగమును జ్ఞాపకముంచు కొను నిమిత్తము నిజ క్రైస్తవులు దానిలో పాల్గొందురు. అయితే దానిని ఒక దుఃఖభరితమైన సమయముగా మనం పాటించరాదు. అయినను 1 కొరింథీ 10:16లో అది "ఆశీర్వచనపు పాత్ర" యని చెప్పబడినది. మనకై యేసు యొక్క మరణం గొప్ప విషాదము కాదు గాని అదొక గొప్ప ఆశీర్వాదము. మనం ఎన్నడు అందుకొనలేనట్టి గొప్ప జీవమైయున్నది.

## ప్రభు రాత్రి భోజనములో ఎప్పుడు పాల్గొనాలి?

సంఘములు ప్రభు రాత్రి భోజనములో పాల్గొను వేర్వేరు సమయములున్నవి. కొందరు నెలకొకసారి, మరికొందరు మూడు నెలలకొకసారి లేదా ఏదో ఒక ప్రత్యేక పండుగనాడు దానిని ఆచరిస్తారు. మరికొందరైతే వారానికొకసారి దానిని ఆచరిస్తారు. మనం ఎన్నిసార్లు పాల్గొనవలెనో చెప్పే బైబిలు ఆజ్ఞ యేదీ లేదని కొందరు వాదిస్తారు. మనం ఎంత కాలానికి ఒకసారి దాని నాచరించాలో చెప్పే ఆజ్ఞ లేదనునది వాస్తవమే. అయితే అట్టిదేదీ లేనప్పుడు జీవితకాలంలో ఒక్కసారి దానిలో పాల్గొంటే సరిపోవును గదా.

ఆదిమ సంఘము యొక్క ఉదాహరణ అయితే శిష్యులు ప్రతి ఆదివారమున రొట్టె విరుచుటకు కూడుకొనిరి యని తెలియు చున్నది. వారు ముఖ్యముగా ప్రభు రాత్రి భోజనము నాచరించుటకు కూడుకొనిరి యని తెలియుచున్నది. "ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్ళనైయుండి వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను" (అపొ.కా. 20:7). ఆదిమ క్రీస్తు సంఘము రొట్టె విరుచుటకు ఆదివారమున కూడుకొనినట్లు ఇక్కడ చూడగలము. రొట్టె విరుచుట అనగా

ప్రభు రాత్రి భోజనములో పాల్గొనుట. ఆదిమ లేఖకులను బట్టి మొదటి క్రైస్తవులు ప్రతి ఆదివారమున ప్రభు రాత్రి భోజనము నాచరించినట్లు గ్రహించ గలము. 1 కొరింథీ 11:20ని బట్టి కొరింథులో యున్న సంఘము ప్రభు రాత్రి భోజనము నాచరించుటకు ప్రతి ఆదివారమున కూడుకొనినట్లు తెలిసి కొనగలము. వారు కూడుకొనవలసిన సమయము వారములో మొదటి దినము (1 కొరింథీ 16:2). మనము ప్రతి ఆదివారమున ఆరాధనకు కూడు కొందుము. ప్రతి ఆదివారమున రొట్టె విరుచుటకు కూడుకొందుము.

దానిని అంత ఎక్కువసార్లు ఆచరించుట వలన దాని భావము కోల్పోవునని కొందరు వాదించుదురు. సరిగదా అదొక ఆచారకర్మ యగునని వారందురు. అది సాధ్యమే. అయితే మిగతా అన్ని విషయములలో కూడ అది సాధ్యమే. అయితే అప్పుడప్పుడు మాత్రమే మనం ఆరాధించాలని ఎవరు వాదించరు.

1 కొరింథీ 11:28,29లో పౌలు ఇట్లు హెచ్చరించాడు : "కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొన వలెను. ఆలాగు చేసి ఆ రొట్టెను తిని ఆ పాత్రలోనిది త్రాగవలెను; ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు". ఈ వచనములను తరచు అపార్థము చేసికొంటారు. వారు దానిలో పాల్గొనుటకు యోగ్యులో కాదో యని ప్రతి ఆదివారము కొందరు ఆలోచించుకొంటారు. మనం యోగ్యులమో అయోగ్యులమోయని అక్కడ చెప్పబడలేదు. గాని మనం యోగ్యముగా ఆచరించుచున్నామో లేదో యని అది చెప్పుచున్నది. మనం తప్పకుండా ఆయన శరీరమును రక్తమును జ్ఞాపకముంచుకొనుచున్నామో లేదో యని మనం పరీక్షించుకోవాలి. యిది తీవ్రమైన సంగతి. ఏలయనగా దానిని అనాలోచితముగా ఆచరించితే మనకు మనమే శిక్షా విధి కలుగజేసు కొందుమని పౌలు చెప్పుచున్నాడు. సరిగ్గా చేయకపోతే మనం దీవెనను పోగొట్టు కొందుము. పాపము చేసిన వారమవుదుము.

## ఎవరు పాల్గొనాలి?

"క్రైస్తవేతరులు దీనిలో పాల్గొన వచ్చునా?" యని కొందరు ప్రశ్నిస్తారు. యిది క్రీస్తుతోను, దేవునితోను యుండు సహవాసమని మనం జ్ఞాపకముంచు కోవాలి. దీనిని ఆచరించునప్పుడు యేసు కూడా ఆయన రాజ్యమైన సంఘములో మనతో పాల్గొందురు. ఆయన సంఘమే ఆయన శరీరము. ఆయన రాజ్యము గనుక యిది ఆయన రాజ్యసభ్యులైన వారికి దాచి యుంచబడిన ఆశీర్వాదము. ఎవరు పాల్గొనాలో ఎవరు పాల్గొన రాదోయని కొందరు సహోదరులు

షరతులు విధిస్తారు. అట్లు చేయుటలో తమ్మును తాము తీర్పరులుగా చేసికొందురు. గాని మనం తీర్పు తీర్చరాదు. ఒక వ్యక్తి యొక్క హృదయ మెట్లున్నదో మనమెరుగము. అది ప్రభువు రాత్రి భోజనము. ఎవరిదో కాదు. అదొక సహవాసము. ఎవరైనను క్రీస్తుతో సహవాసము లేకుండిన యెడల అతడు నశించినవాడవుతాడు. గనుక క్రీస్తు యొక్క సహవాసములో లేదు. ఒకడు చేయునదంతయు ఒక రొట్టె ముక్కను తిని, కొంచెం ద్రాక్షారసమును రుచి చూస్తాడు. అతడు రక్షింపబడినవాడు కాదు గనుక ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనినందున రక్షింపబడి పోడు. ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనునప్పుడు మన మనస్సును, హృదయమును క్రీస్తు సిలువపై కేంద్రీకరించాలి, ఇతరులపై కాదు.

- జెర్రీ బేట్స్

## ఆయన కనబడెను

1 కొరింథీ 15:3,4లో సువార్త అనగా యేమిటో చెప్పబడెను. "అదేమనగా లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి బొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను" (1 కొరింథీ 15:3,4). సువార్తలో మూడు సత్యములున్నా యంటారు గాని నిజానికి నాలుగు వున్నాయి. క్రీస్తు చనిపోయెను, సమాధి చేయబడెను, మూడవ దినమున తిరిగి లేచెను, కనబడెను. యేసును చూచిన అనేకులను గూర్చి 1 కొరింథీయులలో వ్రాయబడెను. ఆయన తిరిగి లేచి కనబడెను గనుక "ఈ యేసును దేవుడు లేపెను; దీనికి మేమందరము సాక్షులమని" అపొ.పేతురు పెంతెకొస్తు నాడు ప్రకటించగలిగెను (అపొ.కా. 2:32).

# సిద్ధముగా లేనివారు
## (The Un Prepared)

*- Bradley Choate*

"ఏ గడియను నీ మీదికి వచ్చెదనో నీకు తెలియనే తెలియదు" (ప్రక 3:3). ఈ వచనం యేమి చెప్పుచున్నదో ఎన్నడైనా ఆలోచించావా? అది యేసు క్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చి చెప్పుచున్నది. దీనిని గూర్చి బైబిలు అనేకసార్లు చెప్పుచున్నది. వాటిలో అనేకమున్నవి గాని నేను రెండు ఉదాహరణలు మీకు చెబుతాను.

### పది మంది కన్యకలు (మత్తయి 25:1-13).

యేసు పది మంది కన్యకలను గూర్చిన ఉపమానము చెప్పారు. వారిలో ఐదుగురు బుద్ధిగలవారు, ఐదుగురు బుద్ధిలేనివారు. ఈ కన్యకలు తమ దివిటీలతో పెండ్లికుమారుని ఎదుర్కొనుటకు బయలువెళ్ళిరి. బుద్ధిలేనివారు తమ దివిటీలతో వెళ్ళారు గాని సరిపడినంత నూనెతో వెళ్ళలేదు. పెండ్లికుమారుని రాక సమీపించగా బుద్ధిలేనివారు "మా దివిటీలు ఆరిపోవుచున్నవి గాన మాకు నూనె ఇయ్యుడి" యని బుద్ధిగలవారి నడిగిరి. అయితే మావద్దనున్నది "మీకును మాకును నరిపోదని" ఉత్తరమిచ్చిరి.

బుద్ధిలేనివారు నూనె కొనడానికి వెళ్ళగా, పెండ్లికుమారుడు వచ్చెను. సిద్ధముగా యున్నవారు అతనితో పెండ్లికి వెళ్ళిరి. వారు లోపలికి పోగా ద్వారము మూయబడెను. తదుపరి బుద్ధిలేని కన్యకలు వచ్చి "అయ్యా మాకు తలుపు తీయుడి" యని అరిచారు గాని "మీరెవరో నాకు తెలియదు" అని పెండ్లికుమారుడు వారికి చెప్పెను. గనుక పెండ్లి కుమారుడగు క్రీస్తు వచ్చేసరికి మనం సిద్ధముగా యుండాలి.

### నోవహు జలప్రళయము (ఆది.కా. 6-9 అధ్యా)

నోవహు మనకు మరియొక ఉదాహరణగా యున్నాడు. ఇతని సందర్భమును ఆదికాండము 6-9 అధ్యాయాలలో మీరు చదువగలరు. దేవుడు చేసిన భూమి మీద నరులు విస్తరించినప్పుడు వారితో కూడ పాపమును విస్తరించెను. గాని ఒకే ఒక్కడు నీతిమంతునిగా దేవునికగుపడెను. అతడే నోవహు.

దేవుడు నోవహుకు ఒక గొప్ప ఓడ నిర్మించమని ఆజ్ఞ యిచ్చెను. ఆయన త్వరలో ఆనాటి ప్రపంచాన్ని నాశనం

చేయబోవుచున్నాడు. దేవుడు ఎట్లు ఆజ్ఞాపించెనో అట్టి విధముగానే నోవహు ఒక ఓడను నిర్మించెను. మరియు రాబోవు జలప్రళయమును గూర్చి, నాశనమును గూర్చి అతడు ప్రజలకు బోధించెను. గాని ఎవడును అతని బోధకు లోబడలేదు. చివరకు నోవహు, అతని కుమారులు షేము, హాము, యాపెతులు వారి భార్యలు మరియు నోవహు భార్య మాత్రమే రక్షింపబడిరి.

కాలము సంపూర్తి అయినప్పుడు నోవహు తన కుటుంబముతో ఆ ఓడలోనికి ప్రవేశించెను. దేవుడు ఆ ఓడ తలుపులు మూసివేసెను. ఆకాశపు వాకింఢ్లు, తూములు విప్పెను. వర్షము కురియుట ఆరంభించెను. నలువది రాత్రింబగళ్ళు ఎడతెరిపి లేని వర్షము కురిసెను. ఆ జలప్రళయములో సమస్తమును నీట మునిగి నశించెను. నాడున్న దుష్టలోకము నాశనమయ్యెను. ఆ ఓడలో వున్న వారు మాత్రమే బ్రతికియుండిరి. 150 దినముల తరువాత నీరు ఆరిపోవుట మొదలిడగా ఆ ఓడ ఆరారాతు కొండ మీద నిలిచెను.

మరియొకసారి ఈ భూమిని నీటి ద్వారా నాశనము చేయనని దేవుడు వాగ్దానము చేసెను. గాని అగ్నితో దానిని నాశనము చేయును. యేసు ప్రభువు రెండవసారి వచ్చునప్పుడు ఆయన అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై సువార్తకు లోబడనివారికి ప్రతిదండన చేయుచు అగ్నితో ఈ లోకమును నాశనము చేయును. అది తీర్పుదినము కూడాను. ఆయన మరల వచ్చునప్పుడు తెలియని సమయంలో దొంగవలె వచ్చును (ప్రకటన 16:10). ఆయన రాకడ దినమున గూర్చి పరమందలి దూతలు సయితము ఎరుగురు (మత్తయి 24:36).

బుద్ధిలేని కన్యకలు ఆలస్యముగా వచ్చి, అయ్యా మాకు తలుపు తెరువుము అని బ్రతిమలాడారు. గాని తలుపు తీయబడలేదు. "ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక మందు ప్రవేశింపడు అని యేసు చెప్పారు (మత్తయి 7:21). అలాగే నోవహు యొక్క ప్రకటనను వినియు ఓడలో ప్రవేశింపని వారికి ఓడ యొుక్క ద్వారము తీయబడలేదు.


తీర్పు దినమున క్రీస్తు వచ్చుసరికి మనం సిద్ధముగా యుండాలి. సిద్ధముగా యుండకపోతే పరలోక ద్వారము నిత్యము మన కొరకు యూయబడియుంటాది. గనుక నీవు యేసు నందు విశ్వాసముంచి, పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది సిద్ధపడుము. తీర్పు దినము కొరకు సిద్ధపడుము. క్రీస్తును ఆయన సంఘమును తెలిసికొనుము (రోమా 16:16).

– బ్రేడ్లీ ఫోట్

# క్రీస్తు సంఘ పునరుద్ధరణ

# Restoring the Church of Christ

*- Hugh Fulford*



క్రీస్తు సంఘ చరిత్ర అంతయు 4 భాగములుగ విభజింపవచ్చును. 1) క్రొత్త నిబంధన సంఘ కాలము. 2) విశ్వాస భ్రష్టత్వములో యున్న కాలము. 3) ప్రొటెస్టాంటు సవరణోద్యమ కాలము మరియు 4) పునరుద్ధరణ కాలము. ఈ పునరుద్ధరణ కాలమును కొంత ఇప్పుడు పరిశీలింతుము.

**పునరుద్ధరణ పతన కాలమును సూచించును :** విశ్వాస భ్రష్టత్వము కాలము అది. అంటే ఆదిమ మాదిరి నుండి తొలగి పడిపోయినట్టిది. అట్టి విశ్వాస భ్రష్టత్వము సంభవించునని క్రొత్త నిబంధన ముందుగనే తెలియజేసి యున్నది (1 తిమో 4:1-3). 2 పేతురు 2:1-3ను కూడ చదువుము. క్రొత్త నిబంధన చెప్పినట్లుగానే విశ్వాస భ్రష్టత్వము సంభవించినది. కొంత కాలానికి, ఆదిమ మాదిరి వైపు తిరుగుదము అనే విజ్ఞాపన మొదలైనది. క్రొత్త నిబంధనలో యున్న సంఘము వైపు తిరిగి మళ్లుదము అనే నినాదము ఆరంభించబడినది.

**పునరుద్ధరణను గూర్చి మూడు సంగతులు గమనార్హము:** 1) పునరుద్ధరణ సూత్రము 2) పునరుద్ధరణ విజ్ఞాపన 3) పునరుద్ధరణ ఉద్యమము అనునవి.

పునరుద్ధరణ సూత్రమును గ్రహించుట సులువే. ఎంత మట్టుకైతే భ్రష్టత్వము సంభవించినదో, అంత మట్టుకు సంఘమును పునరుద్ధరించుట. ఆయా విషయాల్లో పునరుద్ధరణ జరుగుట

ఆవశ్యము. మనుష్యులు సాధారణంగా పాడైపోయిన కారును బాగు చేయించుకొంటారు. ఇండ్లను, విరిగిపోయిన సామాగ్రిని బాగు చేయించుకొంటారు. ఆత్మ సంబంధముగా పునరుద్ధరణ సూత్రము క్రైస్తవ్యాన్ని పునరుద్ధరించుట జరగాలి. ఆరంభములో అదెట్లుండెనో అట్లే దాన్ని పునరుద్ధరించాలి.

పునరుద్ధరణ విజ్ఞాపన పునరుద్ధరణ సూత్రమును వక్కాణించుచున్నది. "ఎవడైనను బోధించిన యెడల వాడు దైవోక్తులను బోధించునట్లు బోధింపవలెను" అని పేతురు చెప్పినప్పుడు పునరుద్ధరణ విజ్ఞాపనను ప్రబోధించాడు (1 పేతురు 4:11).

పునరుద్ధరణ విజ్ఞాపనము ద్వారా పునరుద్ధరణ ఉద్యమము ఉద్భవించును. విశ్వాస భ్రష్టత్వము జరిగిన విషయాన్ని ప్రజలు గమనించుసరికి, దేవుని మార్గము తట్టు తిరుగుదుమని వారు నిశ్చయించుకొందురు. అట్టి సందర్భాల్లో ఈ ఉద్యమమునకు నాంది పలుకబడును. ఆదిమ క్రమమునకు తిరిగి వెళ్ళుటలో యున్న యదార్థతను ప్రజలు గమనింతురు.

అట్టి ఉద్యమానికి బైబిలు గుర్తింపునిచ్చుచున్నది. పూర్వము పాత నిబంధన కాలములో ప్రజలు దేవుని నుండి తొలగిపోయారు. అప్పుడు యెహోవా వారికి ఈలాగు సెలవిచ్చారు : "మార్గములలో నిలిచి చూడుడి, పురాతన మార్గములను గూర్చి విచారించుడి. మేలు కలుగు మార్గమేదియని అడిగి అందులో నడుచుకొనుడి. అప్పుడు మీకు నెమ్మది కలుగును" (యిర్మియా 6:16). క్రొత్త నిబంధన క్రైస్తవులకు అదే హెచ్చరిక ఈనాడును వర్తించును.


పవిత్ర క్రొత్త నిబంధన క్రైస్తవ్యమును పునరుద్ధరించుటయే నేటి క్రీస్తు సంఘముల ధ్యేయము. "విత్తనము దేవుని వాక్యము" (లూకా 8:11). అది మొదటి శతాబ్దములో ఎట్టి ఫలములనిచ్చెనో నేడును అదే ఫలములనిచ్చును. నాటి క్రైస్తవులు అప్పుడున్న ఒకే ఒక్క సంఘ సభ్యులైరి. అదే క్రీస్తు సంఘము. బైబిలు మాట్లాడునది మేము మాట్లాడుదుము. బైబిలు మౌనియైనచోట మేము మౌనులమగుదుము. బైబిలు సంగతులను బైబిలు పేర్లతోనే పిలుతుము. బైబిలు చెప్పునవే చేతుము.

మాకొక భూ సంబంధమైన అధికారి లేడు, భూ సంబంధ కార్యాలయము లేదు. మానవ కల్పిత ప్రమాణ పుస్తకములు లేవు. క్రీస్తే మా విశ్వాస ప్రమాణము. బైబిలు ఒక్కటే మా మార్గదర్శి. బైబిలు నొద్దకు తిరిగి వెళ్ళుటకు మీరు మాతో కలిసిరండి యని అందరికీ విజ్ఞాపన చేయుచున్నాము. బైబిలు నొద్దకు, క్రీస్తు నొద్దకు, బైబిలు బోధించు సంఘము నొద్దకు మరలుదము రండి !!

– హ్యూ ఫుల్‌ఫర్డ్

# క్రైస్తవుడను పేరును బట్టి ఏకమవుదుము
# (Let us Unite Under the Name Christian)

***- B.J. Clarke***



హెన్రీ వార్డ్ బీచర్ అనునతడు ప్రభు రాత్రి భోజన సందర్భములో "పరలోక భాషలో మిమ్ములనందరినీ క్రైస్తవులు అని పిలుచుచున్నాను" అన్నాడు.

క్రీ॥శ॥ 1517లో జాన్ ఎక్‌తో మార్టిన్ లూథర్ వాదించుచు ఇట్లు చెప్పాడు : "మీరు దయచేసి నా పేరును ఒక ప్రక్కన పెట్టండి. మిమ్మును క్రైస్తవులనే పిలువబడండి గాని లూథరున్లని కాదు. లూథరు ఎవడు? నా బోధ నాది కాదు. నేను ఎవని కొరకును సిలువ వేయబడలేదు. అపొ.పౌలు ఎవడైనను నేను పౌలువాడను లేక పేతురు వాడనని పిలువబడుట ఖండించెను. అట్లు గాక క్రైస్తవుడని మాత్రమే పిలిచెను. పురుగు మంటివాడనైన నేను నా పేరును దేవుని బిడ్డలకు పెట్టుటకు ఎట్లు సమ్మతింతును? దానినెట్లు సమర్థింతును? గనుక నా మిత్రులారా, పార్టీ పేరులను, మనుష్యుల పేరులను విసర్జించుడి. వాటన్నిటిని త్రోసిపుచ్చుడి. అందరము క్రైస్తవులని మాత్రమే పిలువబడదాము. మన బోధ ఆయన నుండి కలుగుచున్నది గనుక ఆయన నామముననే పిలువబడదాము" (Stork, The Life of Luther, Page 289).

మెథడిస్టు సంఘమును స్థాపించిన జాన్ వెస్లీ అనునతడు క్రొత్త నిబంధన మీద తన వ్యాఖ్యాన పుస్తక పరిచయములో "క్రైస్తవులను విభజించుచున్న శాఖలపేర్లు, లేఖన వ్యతిరేక పదములు మరచిపోవుట మంచిది. తద్వారా మనందరము యేసు ప్రభువు యొక్క దీన శిష్యుల వలె ఆయన యెదుట కూర్చొనుటకు అంగీకరించి ఆయన వాక్యమును వినుచు, ఆయన ఆత్మననుకరించుచు

మన జీవితాలను ఆయన జీవితములోనికి మార్చుకొందుము గాక" (1754, Page5). అని చెప్పాడు.

షికాగోలో ఎపిస్కో పేలియన్ సంఘ బిషప్పు ఏండర్సన్ అనునతడు ఇట్లు చెప్పాడు : దేవుడు కేథలిక్కులను, ప్రొటెస్టాంటులను ఎన్నడు చేయలేదు. ఎపిస్కో పేలియన్లను, ప్రెస్బిటేరియన్ లను, లూథరులను, బాప్టిస్టులను ఎన్నడు చేయలేదు. అట్టి పేర్లు పెట్టుకొనిన మరింకెవరినీ ఆయన చేయలేదు. ఆయన క్రైస్తవులను మాత్రమే చేసాడు. అంతకు మించిన ప్రీతికరమైన నామము ఇంకొకటి యేమీ లేదు.

అత్యంత ప్రసిద్ధిగాంచిన బాప్టిస్టు బోధకుడగు చార్ల్స్ స్పర్జన్ అనునతడిట్లు చెప్పాడు : "బాప్టిస్టు అను నామమును గూర్చి యిది చెబుతాను, అది నశించును గాక. క్రైస్తవుడను పేరు నిత్యము నిలుచును గాక. బాప్టిస్టు వాడనేవాడు ఎవడు లేని దినము కొరకు నేను సంతోషముతో ఎదురుచూచుచుందును. వారందరు త్వరలో ఇక లేకపోవుదురని నా నిరీక్షణ. బాప్టిస్టు అనే పేరు త్వరలో నశించునుగాక. గాని క్రీస్తు నామము నిత్యము నిలుచును గాక!" (Spurgeris Memorial Library, Vol-1, Page 168).

బాప్టిస్టు సంఘము యొక్క జనరల్ కన్వెన్షన్‌లో పి.యస్. హెన్సన్ అనునతడు ఇట్లు చెప్పాడు : "బాప్టిస్టు అను పేరును మా శత్రువులు మాకు ఆపాదించినా అది మాత్రమే నిలిచిపోయినది. అందువలన విచారించుచున్నాను. అయినను ఒకానొక దినమందు క్రైస్తవుడు అను పేరుకు తిరిగి వెళ్లుదమనే నిరీక్షణయున్నది".

మెథడిస్టు సంఘ వ్యాఖ్యానకర్త యగు ఆల్బర్ట్ బార్న్సు అనునతడిట్లు చెప్పాడు: "ఈ విభజనలన్నియు పరిశుద్ధమైన క్రైస్తవ నామములోనికి కలసిపోవలెను".

అపొ.పౌలు ఇట్లు చెప్పాడు : "మీలో ఒకడు నేను పౌలువాడను, ఒకడు నేను అపొల్లోవాడను, మరియొకడు నేను కేఫా వాడను, ఇంకొకడు నేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము. క్రీస్తు విభజింపబడియున్నాడా? పౌలు మీ కొరకు సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరా?" (1 కొరింథీ 1:12-13).

లూకా "అంతియొకయలో శిష్యులు మొట్టమొదట క్రైస్తవులనబడిరియని" వ్రాసాడు (అపొ.కా. 11:26).

"ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచ వలెను'' అని పేతురు వ్రాసాడు (1 పేతురు 4:16).

మత శాఖల పేర్లు విభజిస్తాయి. క్రీస్తు, క్రైస్తవుడు అను నామము ఏకము చేస్తాయి.

– బి.జె. క్లార్క్

# దావీదు పాపము చేసినప్పుడు
# (When David Messed UP)

*- Mark N. Posey*



బైబిలులో ప్రముఖముగ కనబడు వ్యక్తులలో దావీదు ఒకడు. అతడొక సింహాన్ని, ఎలుగుబంటిని, గొల్యాతును జయించాడు. రాజైన సౌలు అతనిని చంప వెదుకుచున్నప్పుడతడు తన విజ్ఞతను కోల్పోలేదు. అతడు రాజుగా యుండగా ప్రజలను ఆత్మీయ స్థితికి నడిపించాడు.

అయినను దేవునికిష్టానుసారమైన మనుష్యుడు సయితము తన జీవితాన్ని పాడుచేసుకోగల్గును (అపొ.కా. 13:22). దావీదు పాపము చేసాడు, జీవితాన్ని గజిబిజి చేసుకొన్నాడు. అతడు బాధ్యతా రహితముగా ప్రవర్తించాడు (2 సమూ 11:1). అవివేకిగా ప్రవర్తించాడు (2 సమూ 11:2-5). తన వివేక విశిష్టతను కోల్పోయాడు (2 సమూ 11:6-27). దావీదు పదియాజ్ఞలలో నగాన్ని ఉల్లంఘించాడు. అతడు వ్యభిచరించాడు (2 సమూ 11:4). తన పొరుగువాని భార్యను ఆశించాడు (2 సమూ 11:3). వేరొక మనుష్యుని భార్యను దొంగిలించాడు (2 సమూ 12:9). అబద్ధమాడాడు (2 సమూ 11:7-8; 12-13). నరహత్య గావించాడు (2 సమూ 11:17; 12-9). దావీదు యొక్క పాపము ఘోరమైనది.

## దావీదుకు అవుసరమైన సహాయం యేమిటి?

దావీదు తన పాపమును ఒప్పుకొను

టకు నిష్కల్మష మనుష్యుడు అతనికి అవుసరము. తన పాపమును సమర్ధించేవాడు తన మనస్సాక్షిని, ఆత్మను నిమ్మళించేవాడు అతనికి అవుసరము లేదు. అతనికి సత్యము, సమాధానము అవుసరమైయుండెను. ఆ మనుష్యుడు నాతాను (2 సమూ 12:1-4). బ్రద్దలయ్యే హృదయం దావీదుకు అవుసరం. పశ్చాత్తాప హృదయం అతనికి అవుసరం (కీర్తన 51:17). తనను స్వీకరించే హృదయం అతనికి అవుసరం.

క్షమాపణ నిదర్శనము దావీదుకు అవుసరమాయెను. మనందరి ప్రాథమిక సమస్య పాపము; గనుక మనందరి ప్రాముఖ్య అవుసరం క్షమాపణ (కీర్తన 32:1). అతని పాపములు క్షమించబడిన తరువాత తాను కొనసాగునట్లు శక్తి, బలము అతనికి అవుసరము. సంఘములోను, లోకములోను కూడ ఒకరినొకరు ప్రోత్సాహించుకొనుట అత్యవుసరము. ఈ ఆదరణ, క్షమాపణ లేని యెడల ఒకవేళ ఆ వ్యక్తి అత్యధికమైన దుఃఖములో మునిగిపోవును (2 కొరింథీ 2:7).

## దావీదు ప్రాముఖ్య పాఠములు నేర్చుకొన్నాడు

పాపము పట్టుబడునని దావీదు నేర్చుకొన్నాడు (సంఖ్యా 32:23). కోత కాలము తథ్యమని అతడు నేర్చుకొన్నాడు (గలతీ 6:7). ఎడబాటు ఖచ్చితమని కూడ అతడు నేర్చుకొన్నాడు (యెషయా 59:1).

## పాపము బయలుపడినప్పుడు దావీదు యేమి చేసాడు?

దావీదు తన పాపమును ఒప్పుకొన్నాడు (2 సమూ 12:13). తన పాపమును గూర్చి వ్యక్తిగత బాధ్యతను ఒప్పుకొన్నాడు. దావీదు దేవుని దగ్గరకు వెళ్లాడు (కీర్తన 51:4). గొప్ప దేవుని యెదుట చిన్న, పెద్ద పాపములుండవు. దావీదు దేవుని యొద్ద క్షమాపణ కోరాడు (కీర్తన 51:1). అతడు విస్తార వచనములు పలుకకుండా "నేను పాపము చేసాను" అని సింపుల్‌గా ఒప్పేసుకొన్నాడు. దేవుడతని క్షమించారు.

## ముగింపు

నేను దేవునికి వ్యతిరేకముగా పాపము చేసాను అని దావీదు చెప్పాడు. ఈ మాటలలో సౌలు రాజుకును, దావీదుకును గల వ్యత్యాసాన్ని మనం చూడగలము. మనం ఒప్పుకొనునప్పుడు దీర్ఘ వచనములతో యుండరాదు. అది యదార్థ హృదయముతో యుండాలి. దావీదు ఒప్పుకొనిన రీతి మనందరికీ గొప్ప మాదిరి. నింద అంతయు తన మీదనే అతడు వేసుకొన్నాడు. అతని నేరమును అతడు సంక్షిప్తము చేయలేదు. తాను దేవునికి విరుద్ధముగా పాపము చేసితినని దావీదు గమనించాడు.

– మార్క్ ఎస్ పోసీ

# సోమరితనము వలన శాపము

## (The Curse of Laziness)

***- Joshua Gootam***

భారతదేశము ఎదుర్కొనుచున్న అనేక సమస్యలలో నిరుద్యోగము ఒకటి. ప్రపంచమందున్న దేశములన్నిటి కంటె నిరుద్యోగ సమస్య మన దేశములో ఎక్కువ యున్నది. ప్రభుత్వమే ప్రజలకు ఉద్యోగములను కల్పించవలెను అనే నినాదములను మనము తరుచూ వినుచునేయున్నాము. తత్ఫలితముగా మన దేశ ప్రభుత్వము కోట్ల కొలది రూపాయల ఖర్చుతో పెద్ద పెద్ద ప్రాజెక్టులను, కర్మాగారములను నిర్మించుచు వేల కొలది ఉద్యోగములను కల్పించుచున్నది. కొన్ని సందర్భములలో పని లేకపోయినను ఉద్యోగములు కల్పించుట జరుగుచున్నది. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగముండవలెననే ఆశయాన్ని మన దేశా నాయకులందరు కలిగియుండుట సంతోషమే.

నిరుద్యోగమును గూర్చి ఆలోచించు నప్పుడు రెండు సంగతులు ప్రముఖముగా నాకగుపడుచున్నవి. మీరు దినపత్రికలను ఒకసారి గమనించండి. ప్రతిరోజు అవి పేజీల తరబడి ఉద్యోగ ప్రకటనలతో నింపబడియున్నవి. అవి ప్రకటించుచున్న ఖాళీలన్నియు ఉద్యోగులతో నింపబడు చున్న యెడల ఇంకా నిరుద్యోగ సమస్య మన మధ్య ఉండవలసిన వని యేమున్నది?

రెండవది - కొన్ని వ్యాపార సంస్థల యజమానుల నడిగిన యెడల వారికవుసరమగు అభ్యర్థులు లభించుట లేదని వారెందుకు చెప్పుచున్నారు? దీనికంతటికి జవాబు ఒకటున్నది. నిరుద్యోగులమని చెప్పుకొను వారిలో అనేకులు నిజానికి పనిచేయుటకు ఇష్టపడుచున్నవారు కారు. మరికొంద రయితే ఉద్యోగము వచ్చిన తరువాత సోమరులగుట వలన తమ పని నుండి తొలగించబడినవారు. అందువలన ఈ నిరుద్యోగ సమస్య మన మధ్య ఉన్నది. నిరుద్యోగులందరు సోమరులని నాయభిప్రాయము కాదు. ఎందువల నంటే అనేకులు శ్రద్ధగా పనిని వెదుకుచున్నవారున్నారు. అలాగే ఉద్యోగస్థులందరు సోమరులని నాయభిప్రాయము కాదు. గాని సోమరితనము అనే ఈ రోగము మన దేశములో ఎక్కువ యున్నదని నా యభిప్రాయము.

సోమరితనము లేక బద్ధకము మనుష్యుని యొక్క దురదృష్ట లక్షణమై

యున్నది. సోమరియైన వానికి వ్యతిరేకముగా దేవుని వాక్యము అనేకచోట్ల హెచ్చరించుచునే యున్నది. సోమరియైన వాడు దేవునికి అసహ్యుడు. ఈ గొప్ప సత్యమును మనము మన దేశములోను, సమాజములోను, సంఘములోను, కుటుంబములోను గట్టిగా ప్రకటించవలసిన అవుసరము ఎంతైనా యున్నది. కష్టపడి పనిచేసిన వాడెన్నడును భిక్షాటన చేయవలసిన పని యుండదు. కాని సోమరితనము భిక్షాటనకు దారితీయును. లక్షలాది ప్రజలు ఈనాడు భిక్షాటన చేయుచున్నారంటే సోమరితనవే దానికి కారణము గాని మరొకటి కాదు. సోమరియైన వానిని గూర్చి పరిశుద్ధ బైబిలు గ్రంథము ఏమి చెప్పుచున్నదో ఈ రోజు మనము తెలిసికొనుట మంచిదని యభిప్రాయము.

## సోమరి యెల్లప్పుడు నిద్రపోవుటకు ఆశించును.

"సోమరితనము గాఢనిద్రలో పడవేయును. సోమరివాడు పస్తుపడి యుండును" అని సామెతలు 19:15లో వ్రాయబడియున్నది. మరల "సోమరీ, ఎందాక నీవు పండుకొనియుందువు? ఎప్పుడు నిద్ర లేచెదవు? ఇంక కొంచెము నిద్రించెదనని, కొంచెము కునికెదనని, కొంచెము సేపు చేతులు ముడుచుకొని పరుండెదనని నీవనుచుందువు. అందుచేత దోపిడీగాడు వచ్చునట్లు దారిద్ర్యము నీయొద్దకు వచ్చును. అయుధధారుడు వచ్చునట్లు లేమి నీ యొద్దకు వచ్చును" అని దైవవేదము హెచ్చరించుచున్నది (సామె 6:9-11). నిద్రముఖముతో యెల్లప్పుడు కనబడువాని కెవడు ఏ ఉద్యోగము ఈయడు. దారిద్ర్యమే అతని గతి.

## సోమరియైనవాడు ఎల్లప్పుడు కలలు కంటూనే తన కాలము గడుపును.

కష్టపడి పనిచేయువాడు ఎట్టి సౌకర్యముల ననుభవించునో వాటినే సోమరి కూడా అనుభవించాలని ఆశించును. అయితే "సోమరి ఆశపడును గాని, వాని ప్రాణమునకేమియు దొరకదు. శ్రద్ధగలవారి ప్రాణము పుష్టిగా నుండును" అని జ్ఞానియైన సొలోమోను పలికెను (సామె 13:4). ఇంక కొంచెము నిద్ర, యింక కొంచెము కునుకుపాటు, వీటి వలన నీకు దరిద్రత పరుగెత్తి వచ్చును. అయుధస్తుడు వచ్చిట్లు లేమి నీ మీదికి వచ్చును (సామె 24:33,34).

## సోమరి జీవితము యెల్లప్పుడు బాధలతో నిండియుండును.

"సోమరి మార్గము ముళ్ళకంచె, యదార్థవంతుల త్రోవ రాజమార్గము", "సోమరి తనకు పనిపెట్టువారికి పండ్లకు పులుసువంటివాడు, కండ్లకు పొగవంటి వాడు", "పనిలో జాగుచేయువాడు నష్టము చేయువానికి సోదరుడు" (సామె 15:19; 10:26; 18:9). సోమరితనము

చెడ్డది. దాని ఫలితము ఎల్లప్పుడు బాధను కలిగించును.

సోమరివాని లక్షణములను బైబిలు ఇంకా ఇట్లు వర్ణించుచున్నది : "సోమరి వేటాడినను పట్టుకొనడు. చురుకుగా నుంఁపుట గొప్ప భాగ్యము" (సామె 12:27). "విత్తులు వేయు కాలమున సోమరి దున్నడు. కోత కాలమున పంటను గూర్చి వాడు విచారించునప్పుడు వానికేమియు లేకపోవును" (సామె 20:4). "సోమరివాని చేతులు పనిచేయ నొల్లవు. వాని యిచ్ఛ వానిని చంపును" (సామె 21:2). సోమరివానికి ఏదైనా పని యిస్తే, వాడు బయట సింహమున్నది, వీధులలో నేను చంపబడుదునను (సామె 22:13). అతడు పనిచేయనొల్లక అనేక సాకులు చెప్పును. చివరకు భోజనము చేయుట కూడా వానికి పెద్ద కష్టమైన పని వలె కన్పించును. "ఉతక మీద తలుపు తిరుగును. తన పడక మీద సోమరి తిరుగును. సోమరి తన పాత్రలో చెయ్యి ముంచును గాని నోటియొద్దకు దానిని తిరిగి యెత్తుట కష్టమనుకొనును" (సామె 26:14,15). వాడు తన దృష్టికి తానే జ్ఞాని ననుకొనును.

## సోమరి ఒకవేళ ఆస్థి కలిగిన వాడైనను దానిని పాడుచేయును.

రాజైన సొలోమోను ఇట్లు వ్రాసెను : "సోమరివాని చేను నేను దాటి రాగా, తెలివిలేనివాని ద్రాక్షతోట నేను దాటి రాగా, ఇదిగో దానియందంతట ముండ్ల తుప్పలు బలిసియుండెను. దూలగొండ్లు దానిని కప్పియుండెను. దాని రాతిగోడ పడియుండెను. నేను దానిని చూచి యోచన చేసికొంటిని. దానిని కనిపెట్టి బుద్ధి తెచ్చుకొంటిని" (సామె 24:30-32).

సోమరియైనవాడు ఎవ్వుడు ముందుకు సాగలేడు. జీవితములో పైకి రాలేడు. "శ్రద్ధగా పనిచేయువారు ఏలుబడి చేయుదురు. సోమరులు వెట్టి పనులు చేయవలసివచ్చును" (సామె 12:24).

జ్ఞానియైన సొలోమోను పరిశుద్ధాత్మా వేశము వలన వ్రాసిన సామెతల గ్రంథములోని కొన్ని వచనములను ఇంత వరకు చూచియుంటిమి. వాటన్నిటిబట్టి సోమరితనము చెడ్డదని మనము గ్రహించుకొంటిమి. యేసు ప్రభువు కూడా సోమరితనమును ఖండించెను. ఆయన తలాంతులను గూర్చిన ఒక ఉపమానము చెప్పెను. యజమానుడొకడు దేశాంతరమునకు ప్రయాణమై తన దాసులను పిలిచి ఒకనికి అయిదు తలాంతులను, ఒకనికి రెండు, ఒకనికి ఒకటియు ఎవని సామర్థ్యము చొప్పున వానికిచ్చి వెళ్ళెను. అయిదు తలాంతులు తీసికొనిన వాడు వాటితో మరి అయిదు తలాంతులను సంపాదించెను. ఆలాగుననే రెండు తీసికొనినవాడు మరి రెండు సంపాదించెను. అయితే ఒక

తలాంతు తీసికొనినవాడు వెళ్ళి భూమి త్రవ్వి తన యాజమానుని సొమ్ము దాచి పెట్టెను. బహుకాలమైన తరువాత యజమానుడు వారి యొద్ద లెక్క చూచుకొనగా ఒక తలాంతు తీసికొనిన వాడు వచ్చి - అయ్యా, నీవు విత్తనిచోట కోయువాడవును, చల్లనిచోట పంట కూర్చుకొనువాడవని నేనెరిగి నీ తలాంతును భూమిలో దాచిపెట్టితిని. ఇదిగో నీది నీవు తీసికొనుమని చెప్పెను. అందుకా యజమాని సోమరియైన ఈ చెడ్డ దాసునిపై కోపము తెచ్చుకొని పనికిమాలిన ఆ దాసుని వెలుపటి చీకటిలోనికి త్రోసివేయుడి, అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండుననెను (మత్తయి 24:14-30).

దీనిని బట్టి సోమరియైన పనివానిని దేవుడు సహించడని యేసు బోధించెను. సువార్తను ప్రకటించు నిమిత్తము మనందరికి మన సామర్థ్యము చొప్పున ఆయన తలాంతులనిచ్చెను. వాటిని మనము వినియోగించని యెడల వెలుపటి చీకటిలోనికి మనము వడద్రోయబడుదుము. అందుకే "యెహోవా కార్యమును అశ్రద్ధగా చేయువాడు శాపగ్రస్తుడవును" అని యిర్మియా 48:10లో వ్రాయబడి యున్నది.

ఏ పనియు చేయనొల్లనివానికి భోజనము పెట్టరాదని అపొ.పౌలు ఇట్లు బోధించెను : "ఎవడైనను పనిచేయనొల్లని యెడల వాడు భోజనము చేయకూడదని మీకు ఆజ్ఞాపించితిమి గదా... అట్టివాడు నెమ్మదిగా పనిచేయుచు సొంతముగా సంపాదించుకొనిన ఆహారము భుజింప వలెను" (2 థెస్స 3:10-12).

సోమరితనము, లేమి అనే శత్రువులను సంహరింపవలెనంటే తల్లిదండ్రులు తావే శ్రద్ధ కలిగి పనిచేయుచు, పని చేయుట కవుసరమగు శ్రద్ధాసక్తులను తమ బిడ్డలకు గరపవలెను. చురుకుదనము కలిగియుండుట, కష్టపడి పనిచేయుట లేక చదువుకొనుట నీతిమార్గమునకు దారితీయునని వారు మొదటి నుండి వారికి బోధింపవలెను. సువార్తికుడైన వాడు శ్రద్ధతో ఆసక్తితో సువార్తను బోధింపవలెను. దేవుని పనిని అతడు సోమరివలె చేసిన యెడల అతడు తన ఆత్మను పోగొట్టుకొనుటయే గాక యితరుల ఆత్మల నాశనమునకు కూడా దారితీయును. దేవుడు నీ సామర్థ్యమును బట్టి నీకు తలాంతులనిచ్చునని గ్రహించుము. వాటిని దాచిపెట్టక ఆయన సేవ కొరకై వినియోగించి, దీవించ బడుము!!

- జాషువా గూటం

# ప్రసిద్ధి చెందిన సుంకపు గుత్తదారుడు

## (A Famous Tax Collector)

*- Kabita Gootam*

**లూకా 19:1-20**

బాల్యము నుండి జక్కయ్య యొక్క కధను మనము ఎరిగిఉన్నాము. మన బిడ్డలకు కూడా దీనిని కథ రూపంలో చెబుతాము. యేసు ప్రభువు, ఆయన శిష్యులు యెరూషలేముకు ప్రయాణం చేస్తున్నారు (ఆఖరిసారి). వారు అందమైన ఈ యెరికో పట్టణం గుండా వెళ్తున్నారు. దేవాలయములో వారికి బాధ్యతలేమి లేనప్పుడు పూజారులు వచ్చి ఈ పట్టణంలో నివసిస్తారు. మొదటిసారిగా మనం ఈ పట్టణమును గురించి యెహోషువ 6వ అధ్యాయములో ఇశ్రాయేలీయులు దానిని పడగొట్టుటను గురించి చూస్తాము. అది శపింపబడిన పట్టణం. గాని ఇశ్రాయేలీయుల రాజులలో దుష్టుడైన ఆహాబు దీనిని తిరిగి కట్టాడు (1 రాజులు 16:24). ఈ రోజు ఆ పాతదైన యెరికో లేదు.

ఇపుడు మనం చూస్తున్న ఈ జక్కయ్య ప్రసిద్ధి చెందినవాడు, ధనికుడు, సుంకపు గుత్తదారుల అధిపతి. క్రొత్త నిబంధన గ్రంథములో మనము మరొక ఇద్దరు సుంకపు గుత్తదారులను గూర్చి చూస్తాము. అపొస్తులుడైన మత్తయి తనకున్నదంతా విడిచి యేసు ప్రభుని శిష్యుడయ్యాడు (మత్తయి 9:9). తన దీన ప్రార్థన అంగీకరింపబడి నీతిమంతునిగా తీర్చబడి ఇంటికి వెళ్లిన మరొక సుంకపు గుత్తదారుని గురించి చదువుతాము (లూకా 18:14).

లూకా 19:3 "అతడు యేసును చూడగోరెను". యేసు ప్రభువు భూమిపై నున్నప్పుడు అనేక మంది రకరకాల కారణాల వల్ల ఆయనను చూడాలనుకొనే వారు. తూర్పు దేశపు జ్ఞానులు రాజైన యేసయ్యను ఆరాధించడానికి యెరూషలేమునకు వచ్చారు (మత్తయి 2:1-6). ప్రభువైన యేసును చూచువరకు అతడు మరణించడు అని సుమెయోనుకు పరిశుద్ధాత్మ తెలియచేసి నందువల్ల అతడు కూడ యేసుప్రభును చూడాలనుకుంటున్నాడు. బాలుడైన యేసయ్యను చూచుటకు గొర్రెల కాపరులు బెత్లెహేమునకు వచ్చారు (లూకా 2:25-35). గ్రీకు దేశస్థులు కొందరు యేసయ్యను చూడాలని ఆశించారు (యోహాను 12:20). హేరోదు రాజు యేసు ప్రభువును చూడాలనుకున్నాడు. "హేరోదు యేసును చూచి మిక్కిలి సంతోషించెను. ఆయనను గూర్చి చాలా సంగతులు విన్నందున ఆయన ఏదైనను ఒక సూచకక్రియ

చేయగా నిరీక్షించి, బహుకాలము నుండి ఆయనను చూడగోరెను" (లూకా 23:8). ఆయన ఎక్కడకు వెళ్లినను అనేక జన సమూహములు ఆయనను వెంబడించుచూ నుండెను.

వారందరు యేసయ్యను చూడాలని ఎందుకు ఆసక్తి కలిగిఉన్నారు? వారు ఆయన బోధను గురించి, ఆయన చేస్తున్న అద్భుతాలను గురించి, రోగులను స్వస్థపరుచుటను గురించి విన్నారు. దయ్యాలను వెళ్లగొట్టారు, వేల మందికి ఆహారం పెట్టారు. నీళ్ల మీద నడిచారు. తుఫానును అణచారు. ఇవన్నీ చేసారు గనుక. జక్కయ్య కూడా యేసు ప్రభును గురించి చాల విషయాలు విన్నాడు. ఇటీవలనే యేసు ప్రభువు యెరికోకు చెందిన ఒక గ్రుడ్డివానిని స్వస్థపరిచారు (లూకా 18:35-43).

జక్కయ్య యేసయ్యను చూడాలను కున్నాడు గాని ఆయనను చూడడానికి అతనికి ఆటంకములున్నాయి. 1) అతడు పొట్టివాడు. 2) జనసమూహాలు చాలా ఎక్కువ ఉన్నారు. అతడు ఈ ఆటంకములను ఎట్లు అధిగమించాడో దేవుని వాక్యం చెబుతుంది. "అతడు ముందుగా పరుగెత్తి ఆయనను చూచుటకు ఒక మేడిచెట్టెక్కెను (లూకా 19:4). "మనసు ఉంటే మార్గం ఉంటుందనీ" ఒక సామెత. తన అసమర్ధతను జయించుటకు గాను అతడు మేడిచెట్టు ఎక్కి యేసు ప్రభువును చూచాడు.

మన పరలోకపు తండ్రి తన పిల్లలందరూ ఆయన వద్దకు రావాలని ఆశిస్తారు. "దప్పిగొనిన వారలారా నీళ్ల యొద్దకు రండి, రూకలు లేనివారలారా, మీరు వచ్చి కొని భోజనము చేయుడి, రండి రూకలు లేకపోయినను ఏమియు నియ్యకయే ద్రాక్షారసమును పాలను కొనుడి".... యెహోవా మీకు దొరుకు కాలము నందు ఆయనను వెదకుడి. ఆయన సమీపములో ఉండగా ఆయనను వేడుకొనుడి (యెష 55:1-6). యేసు ప్రభువు చెబుతున్నారు - ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును" (మత్తయి 11:28). "దేవుని యొద్దకు రండి అప్పుడాయన మీ యొద్దకు వచ్చును" (యాకోబు 4:8). "ఆత్మయు, పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు, ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొన నిమ్ము" (ప్రకటన 22:17).

యేసు ప్రభువు జక్కయ్యతో "జక్కయ్యా త్వరగా దిగుము" (లూకా 19:5) అన్నారు. యేసు ప్రభునకు తన పేరు తెలియదని, ఆ సమూహంలో ఆయన తనను గుర్తించలేరని జక్కయ్య తలంచి ఉండవచ్చు. గాని యేసయ్యకు ప్రతీ వ్యక్తి యొక్క పేరు తెలుసు, వారి హృదయాలు కూడా చివరి వరకు ఆయనకు తెలుసు.

ప్రభువైన దేవుడు అంటున్నారు – "నా సేవకుడైన యాకోబు నిమిత్తము నేను ఏర్పరచు కొనిన ఇశ్రాయేలు నిమిత్తము నేను నీకు పేరు పెట్టి పిలిచితిని, నీవు నన్ను ఎరుగకుండినప్పటికిని నీకు బిరుదులిచ్చితిని" (యెష 45:4). "అయితే యాకోబూ, నిన్ను సృజించినవాడగు యెహోవా, ఇశ్రాయేలూ నిన్ను నిర్మించిన వాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నేను నిన్ను విమోచించి యున్నాను. భయపడకుము, పేరు పెట్టి నిన్ను పిలిచియున్నాను, నీవు నా సొత్తు" (యెష 43:1). ఆకాశమందలి లెక్కింపలేని నక్షత్రములను కూడా దేవుడు ఎరిగియున్నారు. ఆయన వాటిని వాటి పేర్లతో పిలుస్తారు (కీర్త 147:4; యెష 40:26). ప్రతి వ్యక్తిని గురించిన ప్రతి విషయము ఆయనకు తెలియును.

కీర్తనాకారుడు ఇలా వ్రాస్తున్నాడు : "యెహోవా, నీవు నన్ను పరిశోధించి తెలిసికొనియున్నావు. నేను కూర్చుండుట, నేను లేచుట నీకు తెలియును, నాకు తలంపు పుట్టకమునుపే నీవు నా మనస్సు గ్రహించుచున్నావు. నా నడకను నా పడకను నీవు పరిశీలన చేసియున్నావు. నా చర్యలన్నిటిని నీవు బాగుగా తెలిసికొని యున్నావు" (కీర్త 139:1–3). యేసు ప్రభువు జక్కయ్య హృదయాన్ని పరిశోధించారు. అతడు కూర్చుండుట, లేచుట, పరుండుట అతని చర్యలన్నీ దూరము నుండి బాగుగా ఎరిగి యున్నారు. ఆయనకు మన పేర్లు తెలుసు. మన చర్యలన్నీ తెలుసు. మన తలంపులన్నీ అర్థం చేసికోగలరు.

యేసు ప్రభువు జక్కయ్యతో అన్నారు– "జక్కయ్యా త్వరగా దిగుము, నేడు నేను నీ ఇంట ఉండవలసియున్నది" (5వ). జక్కయ్య ఎంతో ఆనందంతో యేసయ్యను తన ఇంట చేర్చుకున్నాడు. యేసయ్య మన ఇంటిలో ఉండులాంటి పరిస్థితిలో మన గృహం ఉండాలి. ఒకసారి యేసు ప్రభువు పేతురు ఇంటిలో ప్రవేశించి అతని అత్తను స్వస్థపరిచారు. ఆమె స్వస్థపడిన వెంటనే యేసుప్రభునకు పరిచర్య చేసింది (మత్త 8:14,15). ఆయన యాయిరు ఇంటిలో ప్రవేశించి మరణించిన అతని కుమార్తెను తిరిగి బ్రతికించారు (మార్కు 5:35). ఆయన మార్త, మరియ ఇంటిలో ప్రవేశించి వారికి బోధించారు (లూకా 10:38). మన జీవితంలో ఆయనకు ప్రథమ స్థానము ఇచ్చినట్లయితే ఆయన మన ఇంటిలో కూడా నివసిస్తారు. ఆయనతో మనకు మంచి సంబంధం కలిగి ఉండాలి అంటే ప్రార్థన ద్వారా క్రమంగా ఆయనతో మాట్లాడుతూ ఉండాలి. మార్త మరియల వలె ఆయన వాక్యం మనతో మాట్లాడుతూ ఉన్నపుడు ఆయనను వినాలి. "నీతిమంతుల గుడారములలో రక్షణను గూర్చిన ఉత్సాహసునాదము వినబడును" (కీర్త 118:15) అని కీర్తనాకారుడు అంటున్నాడు.

జక్కయ్య ధనికుడు, ఉన్నత స్థాయిలో ఉన్నవాడు అయినప్పటికీ వీధిలో పరుగెత్తి

మేడిచెట్టు ఎక్కాడు. మనము కూడ యేసు ప్రభునకు మనకు మధ్యగా వచ్చే ఆటంకములను అధిగమించాలి. యేసు ప్రభువును మన జీవితంలోనికి ఆనందంగా చేర్చుకొనుటకు మనం సిద్ధపడి ఉండాలి.

ఆఖరిగా – జక్కయ్య తన ఆస్థిలో సగభాగము బీదలకిచ్చుటకు ముందుకు వచ్చాడు. మత్త 19:16–22, మార్కు 10:17–22, లూకా 18:18–25 లలో ధనికుడైన ఒక యౌవన అధికారి గురించి చదువుతాము. నిత్యజీవము పొందుటకు అతనికి కాంక్ష ఉంది. గాని యేసు ప్రభువు చెప్పినట్టుగా తన ఆస్థిని ఇతరులకిచ్చుటకు అంగీకరించలేదు. యేసు ప్రభువు అన్నారు – "నీ ధన యెక్కడ ఉండునో అక్కడనే నీ హృదయము ఉండును" (మత్త 6:21,24; లూకా 12:15; ఎఫెసి 53, కొలస్సి 3:5; 1 తిమో 6:6). ఎవరును ఇద్దరు యజమానులను సేవించలేడు, నీవు దేవునిని ధనాన్ని ఒకేసారి సేవించ లేవు. ఆదిమ సంఘములోని క్రైస్తవులు (బర్నబాతో సహా) అందరు తమ తమ ఆస్తులను అమ్మి సంఘ పరిచర్య నిమిత్తము అపొస్తులులకు ఇచ్చారు. అపొస్తులులు తమ ఆస్తులను విడిచి యేసు ప్రభువును వెంబడించారు (లూకా 18:28–30).

జక్కయ్య యేసయ్యను గురించి విని ఆయన యందు విశ్వాసముంచాడు. "నేనెవని యొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసికొనిన యెడల అతనికి నాలుగింతలు మరల చెల్లింతును" అనిన అతని మాటలు అతనిలోని పశ్చాత్తాపమును చూపుచున్నవి. యేసు ప్రభువు చెబుతున్నారు – "నేడు ఈ ఇంటికి రక్షణ వచ్చియున్నది" అని. పాపములను క్షమించుటకు యేసు ప్రభువునకు అధికారమున్నది. సిలువపై నున్న దొంగ పరదైసులోనికి రావడానికి ఆయన అనుమతించారు. "ఆయన సంపూర్ణ సిద్ధి పొందినవారై .... తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను" అని హెబ్రీ గ్రంథకర్త అంటున్నాడు (హెబ్రీ 5:8). ఈ కృపాకాలములో ఆయన ఆజ్ఞలకు లోబడుట వల్ల మనము రక్షణ పొందుచున్నాము.

– కవిత గూటం


**సత్యవాణి**

**టి.వి. కార్యక్రమములను**

**ఇప్పుడు 24 గంటలు**

**యూ ట్యూబ్‌లోను,**

**ఫేస్‌బుక్‌లోను చూడవచ్చును.**


**Satyavani**

**church of christ**

**అని క్లిక్ చేయండి.**

# పేద విధవరాలు
## (A Poor Widow Who Was Rich)

***- Lottie Beth Hobbs***



దేవుని యెడల మానవుని విధులు అనగా క్రైస్తవునికి ధనమునకు గల సంబంధమును గూర్చి తెలియచేయుటకు గాను పేద విధవరాలిని గూర్చిన సాదృశ్యము ప్రభువైన యేసు ద్వారా బైబిలు గ్రంథము నందు చెప్పబడెను (మార్కు 12:41-44).

**1) దేవుడు, మానవుడు - అతని లౌకిక స్థానము :**

దేవునికి, మానవునికి వాని ధనమునకు గల సంబంధము యెన్నడును తప్పించుకోలేనటువంటిది. ఆయన మొదటి కుటుంబమును యేర్పరచినపుడు కూడ వారికి కలిగిన దానిలో నుండి దేవునికి అర్పణమును అర్పించవలెనని ఆయన ఆజ్ఞాపించెను. క్రైస్తవుడు, వాని

ధనము అనే అంశమును గూర్చి ప్రతి క్రైస్తవ వ్యక్తి అనుదిన జీవితములో అనుభవపూర్వకముగా ఎదుర్కొనుచున్న యొక సమస్య.

## 2. ఇచ్చుటను గూర్చి ప్రభువైన యేసు చూపిన ఆసక్తి :

1. ఆయన కానుక పెట్టె యెదుట కూర్చుండి వారు కానుక పెట్టెలో డబ్బులు వేయుట చూచుచుండెను. ఒక బీద విధవరాలు వచ్చి రెండు కాసులు వేయగా ఆయన చూచెను. దృష్టాంతములతో బోధించుటకు తరుణములుపయోగించు ప్రభువు ఆయన శిష్యులను పిలిచి కానుక పెట్టెలో డబ్బులు వేసిన వారందరి కంటె ఈ పేద విధవరాలు యెక్కువ వేసెనని చెప్పెను.

2. రెండు రకములైన ధనమును గూర్చి ప్రభువైన యేసు చెప్పెను. ఇహ లోక సంబంధముగ చూచినట్లయిన ఈ బీద విధవరాలు నిరుపేద. కాని నీతి విషయములో ధనికురాలు. దేవుని యెడల ఐశ్వర్యవంతుడై నట్టివాడు ఇహ లోకసంబంధమైన ధనమును కలిగియుండుటలో యేమియు తప్పులేదు. అబ్రాహాము, యోసేపు, యోబులను చూచినట్లయిన వారు దేవుని యందు ఐశ్వర్యవంతులై యుండియు మిక్కిలి ఆస్తిగలవారు. మిక్కిలి ఆస్తి గలిగి యుండియు దేవుని కలిగియుండని వ్యక్తిని గూర్చి దేవుడు వెఱ్ఱివాడా అని అనుచున్నారు (లూకా 12:15-21). దేవుని యెడల ధనవంతుడు గాక తన కొరకే ధనమును సమకూర్చుకొనువాడు అలాగుననే యుండును. దేవునిని కలిగిన వారు ధనము లేనప్పటికి జీవించగలరు. కాని ధనికులు దేవుడు లేకుండ జీవించుట దుర్లభము. ఐశ్వర్యము ఘనతలును, స్థిరమైన కలిమియు, నీతియు నాయొద్ద నున్నవి (సామె 8:18). ఈ పేద విధవరాలుకు రెండు కాసులు మాత్రమే యున్నవి. కాని నీతియు శాశ్వతమైన జీవము ఆమెకు గలవు. ప్రభువైన యేసు రెండు రకములైన ధనమును గూర్చి చెప్పుటను జ్ఞాపకము చేసికొందుము. భూమి మీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు... పరలోక మందు మీ కొరకు ధనమును కూర్చుకొనుడి అచ్చట చిమ్మెటయైనను, తుప్పైనను దానిని తినివేయదు, దొంగలు కన్నము వేసి దొంగిలరు (మత్తయి 6:19,20). ఈ ప్రత్యేకమైన భాగములో ధనమును కూడబెట్టుట మంచిది కాదు అని ప్రభువు చెప్పుచున్నట్లు మనము గ్రహించగలము.

## ఇచ్చుటను గూర్చి ప్రభువు యెందుకు ఆజ్ఞాపించెను?

1) దేవుని నుండి ఈయబడిన యే అజ్ఞయైనను తేలిక స్వభావముతో అనుసరించుటకు ఈయబడలేదు గాని అవి మనకు క్షేమమును కలిగించుటకే ఈయబడెను. ఎట్లు? నీ ధనమెక్కడ యుండునో అక్కడనే నీ హృదయ

ముండును (మత్తయి 6:21). నిత్య జీవార్థమైన కోరిక కలిగియుండునట్లు మన హృదయములు దానిపై కేంద్రీకరింపబడవలెనని ప్రభువు కోరుచున్నారు. ఎట్టి ధనమును సంపాదించుటకు నీ హృదయము ఆశించుచున్నదో దానిని బట్టి నీ హృదయ స్థితిని తెలిసికొనవచ్చును. ఎందుకనగా నీ ధనమెచ్చటయుండునో అచ్చటనే నీ ప్రాణముండును. ఇచ్చుటలో వెనుకబడిన వ్యక్తి ఆత్మీయ జీవితములో అధోగతిలో యున్నాడని గ్రహించవలెను. ఆత్మీయ జీవితములో ముందుకు సాగుచున్న వ్యక్తి దేవుని కార్యములు కొనసాగించుట కొరకు దేవునికిచ్చుటలో యే మాత్రమును వెనుదీయడు.

2) క్రీస్తును పోలి మనము జీవించుటకు గాను ఆయన చేసిన త్యాగమును గూర్చి గొప్ప పాఠమును నేర్చుకోవలెను. క్రైస్తవ్యములో ఒక ప్రాముఖ్యమైన విషయము ఇచ్చుట. తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసును లోకములోనికి ఆయన ప్రాణమును, రక్తమును అర్పించుటకు గాను పంపించెను.

3. ఇచ్చుట వలన యింకను యెక్కువగా దేవునితో సన్నిహిత సంబంధమును కలిగియుండి ఆయనను యెక్కువగా ప్రేమించుటకు అవకాశము కలుగును. ప్రేమ త్యాగమును కలిగి యుండును. త్యాగము ప్రేమను బట్టి కలుగును. ఇవి రెండును విభజింపబడ నేరవు. హృదయపూర్వకమైనటువంటి త్యాగముతో కూడిన ప్రేమగలవారై యుండవలెనని ఆయన క్రైస్తవ్యము ధనము కంటె హెచ్చుగ హృదయమును, మనస్సును, సమయమును దేవుని కిచ్చుటను గూర్చి తెలియజేయుచున్నది. అయితే ఈ పేద విధవరాలిని గూర్చిన అంశములో ధనమును యిచ్చుటను గూర్చిన అవసరతను ప్రభువైన యేసు చెప్పుచున్నారు.

4) ప్రపంచమంతను సువార్త ప్రకటింపబడుటకు మనము ధనమును ఈయవలెను. ఆత్మల రక్షణను గూర్చిన నమ్మిక కలిగియుండిన యెడల ఇచ్చుటను గూర్చి కూడ నమ్మవలెను.

5) అవసరతలలో యున్న వారిని ఆదుకొనుటకు గాను మనము ఈయాలి. అవసరతలలో యున్నవారి యెడల నిర్లక్ష్య భావము కలిగియుండిన యెడల క్రీస్తు యేసుకు కలిగిన మనసును కలిగియుండ లేము.

### 3. క్రైస్తవుడు ఎంతమట్టుకు ఈయవలెను?

1. మోషే ధర్మశాస్త్రము ప్రకారము పదియవ భాగమును ఈయవలెను. అదియు గాక హృదయము నందు నిశ్చయించుకొనిన దానిని బట్టి కూడ ఈయవలెను. కొంతమంది భక్తులైన యూదులు వారి రాబడిలో నాల్గవ వంతు

చివరకు మూడవ వంతు కూడ ఇచ్చే వారు. యూదులు రోమా పరిపాలనలో యుండినపుడు దేవునికి దశమభాగము నీయవలెనను పద్ధతియు గలదు. దీనిని బట్టి 1) ఇచ్చేవాడుగ మానవుడు ఉండ వలెనని ఆయన కోరుచున్నారు. 2) మానవుడు పొందుచున్న దానికి తగిన రీతిగ అతడు ఈయాలి. 3) దేవుని ధ్యానించుటలో గడిపే సమయమును యెక్కువ చేయవలెనని ఆయన కోరుచున్నారు.

2) మోషే ధర్మశాస్త్రములోని అంశము లన్నియు ఆయన సిలువకు వాటిని కొట్టుట ద్వారా క్రీస్తు ప్రభువు యొక్క ఆజ్ఞలు అమలులోనికి వచ్చెను (కొలస్స 2:14). సణుగుకొనకయు బలవంతముగ కాకయు ప్రతివాడు తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను (2 కొరింథీ 9:7). ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది కొంత సొమ్ము తన యొద్ద నిలువ చేయవలెను (1 కొరింథీ 16:2). దీనిని బట్టి అత్యధికమైన దీవెనలు మనము నిత్యము పొందగల్గునట్లు దేవుడు మనలను అభివృద్ధి పరచిన కొలది సంతోషముతోను, ఉత్సాహముతోను మనము దేవుని కీయవలెను.

ఇచ్చుటను గూర్చిన విషయమును కుటుంబములో తెలియజేసి, ప్రోత్సాహమును కలిగించే భారము యెక్కువగ స్త్రీలపైననే గలదు. భర్త క్రైస్తవుడైతే దేవునికిచ్చుటను గూర్చి వారి యిరువురు కలిసి ఆలోచన చేయవలెను. అతడు క్రైస్తవుడు కానిచో ఆ బాధ్యత అంతా పూర్తిగా స్త్రీ పైననే పడును. ప్రతి దినము భోజనములో ఏదో యొక చిన్న అంశమును తగ్గించి, దాని ద్వారా కొంత సేకరించగలము. ఈ విధముగ ఏదైనా కొద్దికొద్దిగా తగ్గించుకొని దానిని కూడబెట్టి దేవుని సేవకొరకిచ్చిన స్త్రీలు అనేక రెట్లుగా ఆశీర్వదించబడుదురు.

ఇచ్చే విషయములో కొంత తప్పుగ గ్రహించినవారు కూడ గలరు. బోధకుని యొక్క జీతము, అవసరతలు, కట్టడము కొరకైన ఖర్చు – యివి మాత్రము యిస్తే సరిపోతుంది అని చెప్పుదురు. కాని మన ఆత్మల రక్షణార్థము మనము యిచ్చుట అవసరమని వారు గ్రహించి యుండరు. కొన్నిసార్లు ఆ బోధకుని లేక పెద్దలను సంతోషపెట్టుట కొరకు కొంతమంది కొన్నిసార్లు ఇస్తూ యుంటారు. ఇది తప్పు. మరి కొంతమంది ఆ ధనము ఖర్చు చేయబడు విధానము యిష్టము లేదు, గనుక ఇచ్చుట లేదు అని చెప్పుదురు. ఇది క్రీస్తు ప్రభువు యిచ్చిన ఆజ్ఞను నెరవేర్చుట లేదు. ప్రతి క్రైస్తవుడు కూడా హృదయపూర్వకముగా అతడు వర్ధిల్లిన కొలది దేవునికిచ్చుట నేర్చుకోవాలి. ఆ ధనమును ఖర్చు చేయువారు కూడ బహు జ్ఞానయుక్తముగా దానిని ఖర్చు చేయాలి.

– లోటీ బెత్ హాబ్స్

# అసూయ - ఒక భయంకర పాపము

## (Envy A Deadly Sin)

*- Ronnie Lowe*

ఎవరికైనా అదృష్టము కలసివస్తే నీవు సంతోషించెదవా? ఉద్యోగములో నీ కంటే ముందుగా ఎవరికైనా ప్రమోషన్ వస్తే నీవు సంతోషించెదవా? నీవు చేసిన దానికి నీకు మెప్పు రాకపోయినను యితరులు చేసిన దానికి వారికి మెప్పు వస్తే నీవు సంతోషించెదవా? యిట్టి పరిస్థితుల్లో చాలా సార్లు మనం సంతోష ముగా యుండము. దానికంతటికి కారణము అసూయ. ఇతరులకు కలిగిన మేలులు ఆస్థి మొదలైనవాటిని గూర్చిన అసంతృప్తి, దుస్వభావములే అసూయ యని నిఘంటువు పరంగా మనం చెప్పుకోవచ్చును. తాను కోరేది మరొకడు కలిగియున్నప్పుడు కలిగే నిరసనభావం అసూయ.

అసూయ సర్వ సామాన్యమైన ఒక సమస్య. అది భౌగోళిక సరిహద్దులనేమీ ఎరుగదు, అది యౌవనులలోను, వృద్ధులలోను, ధనవంతులలోను, దరిద్రులలోను, ఉపదేశకునిలోను, విద్యార్థిలోను కనబడును. అసూయ నుండి విడుదల పొందిన వాడెవడు మనకు కనబడకపోయినను, ఈ పాపాన్ని కనుగొనడం అంత సులభమయిన పని కాదు. ఎందుకంటే, ఒక నేరస్థుడు తన రూపురేఖలను కప్పివుచ్చులాగున అసూయ అనేక నామకరణములను ధరిస్తాది. అనేకమైన యితర పాపముల లోను, మన సంతోషాన్ని నాశనం చేయుటకు సాతానుడు వినియోగించే అతి ప్రమాదకరమైన పనిముట్టు అది.

ఈ లోకములో మొట్టమొదటి నరహత్యకు కారణము అసూయే. ఏలయనగా అసూయ బట్టియే కయీను తన తమ్ముడైన హేబెలును హత్య చేసెను (ఆది 4:1-8). అసూయ వలన యోసేపు సహోదరులు అతనిని బానిసగా అమ్మివేసిరి (ఆది 37). దేవుడు మోషే అహరోనుల కిచ్చిన ప్రముఖ స్థానములను గూర్చి కోరహు దాతాను అబీరాములు అసూయ చెంది తిరుగుబాటు చేసిరి. దేవుడు ఆ ముగ్గురినీ వారి అనుచరులగు రెండు వందల యాభై మందినీ నాశనము చేసెను (సంఖ్యా 16). ఈ ప్రపంచ చరిత్రయంతటిలోను అతి ఘోరమైన పాపకృత్యమును, దేవుని కుమారుడైన యేసుక్రీస్తును సిలువ వేయించుటలో యున్న పాపములలో అసూయ ఒకటి. పిలాతు యేసును విడుదల చేయగోరెను. "ఏలయనగా వారు అసూయచేత ఆయనను అప్పగించిరని అతడు

ఎరిగియుండెను" (మత్తయి 27:18).

**అసూయ మన జీవితమును నెమ్మదిగా కొరికివేయునట్టి రోగము వంటిది.** అది మితిమీరిపోయేవరకు అనేకసార్లు అది కనబడకయుండును. "సాత్వికమైన మనస్సు శరీరమునకు జీవము. మత్సరము ఎముకలకు కుళ్ళు" (సామెతలు 14:30). "అయితే మీ హృదయములలో సహింపనలవికాని మత్సరమును వివాదమును ఉంచుకొనిన వారైతే అతిశయపడవద్దు. సత్యమునకు విరోధముగా అబద్ధమాడవద్దు. ఈ జ్ఞానము పై నుండి దిగివచ్చినది కాక భూ సంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది. ఏలయనగా మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో అక్కడ అల్లరియు ప్రతి నీచ కార్యమును ఉండును" (యాకోబు 3:14-16).

మత్సరముతో బాటు మిళితమైయున్న మరికొన్ని ఇతర పాపములను గమనించుము. కొంతమంది అన్యజనులు సమస్తమైన దుర్నీతిచేతను దుష్టత్వము చేతను లోభముచేతను ఈర్ష్య చేతను నిండుకొని, మత్సరము నరహత్య కలహము కపటము వైరమను వాటితో నిండిన వారై యుండిరని పౌలు చెప్పెను (రోమా 1:29). అందువలన "అల్లరితో కూడిన ఆటపాటలైనను మత్తతయినను లేకయు, కామవిలాసములైనను పోకిరి చేష్టలైనను లేకయు, కలహమైనను మత్సరమైనను లేకయు పగటియందు నడుచుకొన్నట్టు మర్యాదగా నడుచుకొందము" అని పౌలు మరల చెప్పుచున్నాడు (రోమా 13:13).

యితరులకు అదృష్టము లభించినప్పుడు మనమెట్లు ప్రవర్తించాలి? యితరులు దీవించబడినప్పుడు క్రైస్తవుడు నిజముగా ఉల్లసించు స్వభావము కలిగియుండాలి. అనేకసార్లు యితరుల సాధక బాధకములను వినుటకు వారి ఆపదలలో సహాయపడుటకు మనము సులభముగా నంసిద్ధులగుదుము. గాని వారి సంతోషములో నిజంగా పాలు పొందుటకు, వారిని ప్రోత్సహించుటకు మనకు చాల కష్టతరముగా యుండును.

మన తోటివారిని గూర్చి యథార్థమైన ప్రేమ సుహృద్భావములతో మనము నిండియుండాలి. నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించుట యనునది పాత నిబంధనలో రెండవ ప్రాముఖ్యమైన ఆజ్ఞయని యేసు చెప్పెను (మత్తయి 22:37-40). ప్రేమ మత్సర పడదు అని పౌలు వ్రాసెను (1 కొరింథీ 13:4). యితరులకు మేలు కలుగగా మనము సంతోషించాలి. వారు దీవించబడు చున్నందున కృతజ్ఞత చెల్లించాలి. మనమట్లు చేసిన యెడల మనము సంతోషముగా యుండుటయే గాక మన దేవుని సంతోషపెట్టిన వారమగుదుము.

– రానీ లోవే

# మిత్రుల వలన ఆశీర్వాదములు

# (The Blessings of Friends)

*- Demar Elam*



మిత్రుల యొక్క అవుసరాన్ని గమనించుటకు ఒకడు దీర్ఘకాలము బ్రతుకనవుసరం లేదు. ఏ మనుష్యుడును తనకు తానే జీవించలేడని చెప్పబడింది. అది యదార్థము. "నిజమైన స్నేహితుడు విడువక ప్రేమించును. దుర్దశలో అట్టి వాడు సహోదరుడుగా నుండును" అని చెప్పబడినది (సామెతలు 17:17). ఇవ్విధమైన మిత్రులు బహు అరుదు. గాని నిజ స్నేహమును పెంపొందించుకోవాలి. నమ్మదగిన, ఆధారపడ దగిన, విడువక యుండు మిత్రులను నీవు కోరుచున్నట్లయితే మొదట నీవే అట్టి మిత్రుడవు కావాలి.

**ప్రతివారికి మిత్రులు అవసరం !**

ఈ జీవితం అంతా కష్టములతోను,

భారములతోను నిండియున్నది. అందువలన సుఖదుఃఖాలలో మనతో యుండు మిత్రులు మనకు అవసరం. అట్టి మిత్రులు నిజానికి వున్నారా? అవును, అట్టి మిత్రులను ప్రతివాడు కలిగి యుండగలడు. అయితే నిజ స్నేహం ఒక్క రోజులోనే సంభవించదు. ఒకడు తన మిత్రులకు తగినవాడుగా యుండాలి. నాకు మిత్రులెవరు ఎందుకు లేరని తలంచుచున్న యెడల సామెతలు 18:24ను గమనించుము : "బహు మంది చెలికాండ్రు గలవాడు నష్టపడును, సహోదరుని కంటె ఎక్కువగా హత్తి యుండు స్నేహితుడు కలడు''. సహోదరుని కంటె ఎక్కువగా హత్తుకొని యుండు మిత్రులు మనందరికీ అవసరమే.

"తన స్నేహితుల కొరకు ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమగల వాడెవడును లేడు" (యోహాను 15:13). మనందరము కలిగియుండవలసిన మిత్రుడు యేసుక్రీస్తు. "ప్రీతిగల మన యేసు ఎంతో గొప్ప మిత్రుడు" అనే పాటను మనం తరచు పాడుచుంటాము. గాని దాని భావమును సాధారణంగా మనం గ్రహించము. దేవుని కుమారుడైన క్రీస్తుతో మనం స్నేహం కలిగియుంటే ఆయన యిచ్చే దీవెనలు అనేకము. మన దరపున ఇప్పటికే ఆయన మరణించారు. అంత మంచి మిత్రుని మనం కనుగొన గలమా?


ఆశ్చర్యం యేమంటే ఈ లోకంలో మనం యేసు క్రీస్తు యొక్క స్నేహాన్ని అంగీకరించినట్లయితే, ఆయనతో ఇప్పటికే స్నేహబంధము కలిగియున్న అనేకులతో మనకు స్నేహం కలుగును. ప్రతి క్రైస్తవుడు మిగతా క్రైస్తవులతో తప్పక సహవాసం కలిగియుంటాడు. అయితే మనలో ప్రతివాడు స్నేహితునిగా యుండ తగినట్లుగా యున్నారో లేదో పరీక్షించు కోవాలి. ఒక సహోదరుని కంటె ఎక్కువగా హత్తుకొని యుండు మిత్రుడవా నీవు?

ప్రతి క్రైస్తవుడు క్రీస్తు వలె యుండుటకు ప్రయత్నించాలి. క్రైస్తవుడు అనగా క్రీస్తు వంటివాడు అని అర్థము. అంటే క్రీస్తు యొక్క నమూనాగా అయ్యున్నాము. క్రీస్తు యొక్క మాదిరితో మనం సరితూగలేము. గాని ఆయన వలె యుండుటకు ప్రయత్నము చేయవలెను. "యేసు కన్నీళ్లు విడిచెను" అని యోహాను 11:35లో మనం చదువుదుము. ఆయన ఎందుకు ఏడ్చారు? లాజరుకు ఆయన సహోదరుని కంటె ఎక్కువ హత్తుకొని యున్న మిత్రుడు. యేసు లాజరును గూర్చి అట్లు ఏడ్చుట చూచిన యూదులు "అతనిని ఏలాగు ప్రేమించెనో చూడుడని చెప్పుకొనిరి''. అవును యేసుతోను, ఆయన అనుచరులతోను స్నేహము కలిగియుండుట ఎంతో గొప్ప ఆశీర్వాదము !

– డీమర్ ఈలమ్

# యేసు ప్రభువు స్థాపించిన సంఘము
# (The Church That Jesus Built)

*- Ricky Gootam*



అనేకులు నిర్నిమిత్తమైన కారణముల వలన వివిధ మతశాఖలలో యున్నారు. నీవు బహుశ ఒక మతశాఖలో యున్న కుటుంబములో జన్మించియుండవచ్చును. లేదా నీవు వారి ఆరాధనకు వెళ్లుచూ యుండవచ్చును. యివి గాని ఇంకా యిట్టి కారణాలు గాని యున్నట్లయితే, నీవు వెళ్ళుచున్న సంఘము లేఖనార్ధమైన సంఘమా? అనే ప్రశ్నకు జవాబును కనుగొనవలసిన అవసరమున్నది. ఈ అంశానికి జవాబిచ్చే కొన్ని ప్రాముఖ్యాంశములను బైబిలు నుండి కనుగొందుము.

**I. సంఘము నిజమైన పునాదిపై, నిజమైన నిర్మాణకునిచే కట్టబడిన సంఘమై యుండాలని దేవుడు కోరుచున్నాడు :**

1) వాక్యానుసారమైన నిర్మాణకుడు అనగా యేసుక్రీస్తు స్థాపింపని యే సంఘము వాక్యానుసారమైనది కాజాలదు.

యేసు తన సంఘమును కట్టుదును అని చెప్పెను. మత్త 16:18

సంఘు సభ్యులగునట్లు ఎట్టి ఆజ్ఞలకు లోబడవలెనో బోధించు అధికారమును క్రీస్తు తన శిష్యులకు అనుగ్రహించెను. మత్త 16:19; 18:18

2. దేవుడు ఆజ్ఞాపింపని మరియు అంగీకరించని అనేక మతశాఖలు కలవని దైవావేశపూరిత లేఖన భాగాలు తెలియజేయుచున్నవి. మత్త 15:13; కీర్త 127:1.

3. దీనిని బట్టి సరియైన పునాది మీదనున్న సంఘమే నిజమైనది. మత్త 16:16; 1 కొరింథీ 3:11; కీర్త 118:22; అ॥కా 4:2.

నీవు ఆరాధనకు కూడుకొను సంఘము క్రీస్తుచే స్థాపింపబడినదా? లేక మానవ కల్పితమా?

**II. దేవుడు కోరునట్టి సంఘము యెరూషలేములో స్థాపింపబడినట్టిదై యుండాలి.**

1) దేవుని మందిరము యెరూషలేములో స్థాపింపబడునని పాత నిబంధన ప్రవక్తలు తెలియజేసిరి. యెష 2:2-3, జెకర్యా 1:16.

2) యెరూషలేము సువార్త ప్రారంభ స్థలమని ప్రభువు సెలవిచ్చెను. లూకా 24:46-49.

3) పరిశుద్ధాత్మ మీకు శక్తినను గ్రహించు వరకు యెరూషలేము నుండి వెళ్ళ వద్దని ప్రభువు శిష్యులకు ఆజ్ఞాపించెను. యోహా 14:26, 15:26-27, 16:7-8,13.

4) క్రీస్తు పరమునకు కొనిపోబడు వరకు పరిశుద్ధాత్ముడు పంపబడలేదు. యోహాను 16:7

5) క్రీస్తు ఆరోహణమునకు అపొస్తలులు సాక్షులై యుండిరి. అ.కా. 1:9

6) అపొస్తలులు యెరూషలేము నందు కనిపెట్టుచుండగా పరిశుద్ధాత్మ వారి మీదికి వచ్చెను. అ.కా. 2:1-4

7) యిది యోవేలు 2:28-32లో చెప్పబడిన ప్రవచనము యొక్క నెరవేర్పు. నీవు ఆరాధనకు కూడుకొను సంఘము యొక్క ప్రారంభము యెరూషలేములో కలిగినదని చెప్పగలవా?

**III. క్రీస్తు పునరుత్థానము తరువాత పెంతెకోస్తు దినమున స్థాపింపబడిన సంఘమై యుండాలి.**

1) అంత్యదినములలో సంఘము స్థాపింపబడునని ప్రవక్తలు తెలియజేసిరి. యెష 2:2-3, మీకా 4:1-2

2) ఆ రాజుల కాలములలో అది స్థాపింపబడునని తెలియజేయబడెను. దానియేలు 2:36-44.

3) పరలోక రాజ్యము సమీపించి యున్నదని బాప్తిస్మమిచ్చు యోహాను

ప్రకటించెను. మత్త 3:1-2.

4) రాజ్యము వచ్చునట్లు ప్రార్థింపవలెనని అపొస్తలులు ఆజ్ఞాపింపబడిరి. మత్త 6:9-10

5) క్రీస్తు మత్త 16:18లో భవిష్యత్ కాలమును సూచించు పదమును ఉపయోగించుచు "నా సంఘమును కట్టుదును" అని చెప్పెను.

6) మార్కు 9:1లో అపొస్తలులు జీవించి యున్న కాలములోనే రాజ్యము బలముతో వచ్చునని సెలవిచ్చెను.

7) దేవుని రాజ్యము మీ దగ్గరకు వచ్చి యున్నదని క్రీస్తు చెప్పెను. లూకా 10:9

8) పునరుత్థానము తరువాత పెంతెకోస్తు దినమున సంఘము స్థాపింపబడెను.

A) వారు సంఘమునకు చేర్చబడిరి. అపొ.కా. 2:47

B) 3000 మంది చేర్చబడిరి. అపొ.కా. 2:41

C) అంత్యదినములలో యిది జరిగెను. అపొ.కా. 2:17-21

D) వారు క్రీస్తు రాజ్యనివాసులు. కొలస్స 1:13.

E) అ॥కా॥2 తరువాత సంఘము కొనసాగుచుండెను.

F) అది స్థాపింపబడిన కాలము క్రీ.శ. 33.

నీవు ఆరాధనకు కూడుకొను సంఘము క్రీ.శ. 33వ సంవత్సరము నందు స్థాపింపబడినదా?

## IV. క్రీస్తు ఒకే ఒక సంఘమును స్థాపించెను.

1) మత్తయి 16:18లో సంఘము ఏకవచనము.

A) రోమా 16:16లో చెప్పబడిన 'సంఘములు' అను పదము ఒకే శరీరమును సూచించుచున్నది.

2) అపొస్తలులు అనేకమార్లు ఒకే శరీరమని చెప్పిరి. ఎఫె 4:4; రోమా 12:4-5; 1 కొరింథీ 1:20; ఎఫె 1:22-23; కొలస్స 1:18

3) క్రీస్తు ఐక్యత కొరకు ప్రార్థించెను. యోహాను 17:20-21

4) మనము ఏకమనస్సుతో, ఏక తాత్పర్యముతో ఉండాలని పౌలు ఆత్మావేశము వలన కోరెను. 1 కొరింథీ 1:10

5) ఒకే సువార్త అని పౌలు బోధించెను. గలతి 1:6-9

6) అంత్యదినమందు వాక్యమే తీర్పు తీర్చునని యేసు బోధించెను యోహాను 12:48.

**నీవు ఆ సంఘములో అనగా శరీరములో సభ్యుడవా?**

## V. వాక్యానుసారమైన పేరు కలిగిన

సంఘములో మనం ఉండాలని దేవుని కోరిక.

A) పేరు దేవుని దృష్టిలో ప్రాముఖ్యమైనది. ఆది 5:2; 17-5,15; 32:27-28.

B) పేరు ప్రాముఖ్యమైనది కాని యెడల ప్రజలు యూదా, యెజెబెలు, ఫిడో లేక లూసిఫర్ అను పేర్లు ఎందుకు ధరించరు?

2) సంఘము ఏ పేర్లతో పిలువబడెనో బైబిలు తెలియజేయుచున్నది.

A) నా సంఘము. మత్తయి 16:18

B) సంఘము. అపొ.కా. 8:1

C) దేవుని సంఘము. 1 కొరింథీ 1:2

D) క్రీస్తు సంఘములు రోమా 16:16

E) క్రీస్తు శరీరము ఎఫెస్సీ 1:23

F) జీవము గల దేవుని సంఘము. 1 తిమోతి 3:15

G) జ్యేష్ఠుల సంఘము హెబ్రీ 12:23

నీవు ఆరాధనకు కూడుకొను సంఘము వాక్యానుసారమైన పేరును కలిగియున్నదా?

**VI. దేవుని ప్రజలు (సంఘములో ఉన్నవారు) వాక్యానుసారమైన పేరును కలిగియుండిరి.**

1) ఆదిమ శతాబ్దములో వారు పిలువబడిన పేర్లు

A) శిష్యులు (నేర్చుకొనువారు లేదా వెంబడించువారు) అ॥కా. 20:7

B) పరిశుద్ధులు (రక్షింపబడినవారు లేదా పరిశుద్ధ జీవితమును జీవించువారు) 1 కొరింథీ 1:2

C) దేవుని ప్రియులు (దేవుని ప్రేమించిన వారు, విధేయులైనవారు) (రోమా 1:7)

D) సహోదరులు (ఈ సంబంధము ఏక మనస్సు గలవారను భావమును తెలియజేయుచున్నది) 1 కొరింథీ 15:6

E) దేవుని కుమారులు (దేవునితో వారికి గల సంబంధము) రోమా 8:4

F) దేవుని పిల్లలు (దేవునితో వారికి గల సంబంధము) 1 యోహాను 3:1

G) దేవుని వారసులు (దేవుని స్వాస్థ్యమునకు హక్కుదారులమని అర్థము) రోమా 8:17

G) రాజులైన యాజకులు (ప్రతి క్రైస్తవుడు ఒక యాజకుడు యితడు దేవునికి అనుకూలమగు ఆత్మసంబంధమైన బలులను అర్పించువాడు) 1 పేతురు 2:9

క్రైస్తవులు రక్షింపబడినవారు - యెషయా 62:2 యొక్క నెరవేర్పు) అ.కా. 11:26.

- రిక్కీ గూటం

# చారిత్రాత్మకుడైన యేసు
## (The Historical Jesus)

*- David R. Fanning*

పురాతన వ్యక్తులందరి కంటే నజరేయుడైన యేసును గూర్చిన చారిత్రాత్మక రుజువులు ఎన్నో యున్నవి.


5000 కంటే ఎక్కువైన గ్రీకు భాషలో వ్రాయబడిన తాళపత్రములు, క్రీ॥శ॥ 130 సంవత్సరముల లోపు వ్రాయబడిన క్రొత్త నిబంధన ప్రతులు వేల కొలది యున్నాయి. అవి యేసు అను వ్యక్తిని గూర్చి చెబుతాయి. ఆయన దేవుని కుమారుడు.

క్రొత్త నిబంధన గ్రంథము 8 మంది దైవావేశ లేఖకులచే వ్రాయబడినది. వీరందరి వ్రాతలలోను 1500 సార్లు యేసును గూర్చి చెబుతారు. ఈ లేఖకులలో కొందరు యేసు యొక్క పరిచర్యలో ఆయనతో యుండినవారు. మత్తయి, యోహాను, పేతురు ఆయనతో సన్నిహితముగా తిరిగినవారు. మార్కు, యూదా, యాకోబు ఆయనతోను, ఆయన సహచరులతోను సన్నిహిత సంబంధములు కలిగినవారు.

వారు ఆయన సజీవుడై తిరిగి లేచిన 15 సంవత్సరముల కాలములోనే ఆయనను గూర్చి వ్రాసియుండిరి. యేసు యొక్క సహోదరులైన యాకోబు (క్రొత్త నిబంధన వ్రాసిన వారిలో బహుశ మొదటివాడు) తానే ఒక చారిత్రాత్మక వ్యక్తిగా పరిగణింపబడ్డాడు. అతని గూర్చి యూదుల చరిత్రకారుడైన ఫ్లేవియస్ జోసిఫస్ (AD 37-100) కూడ వ్రాసాడు. క్రీ॥శ॥ 45లో యాకోబు ఇట్లు వ్రాసాడు : "దేవుని యొక్కయు ప్రభువైన యేసు క్రీస్తు యొక్కయు దాసుడైన యాకోబు అన్య దేశముల యందు చెదిరియున్న పండ్రెండు గోత్రముల వారికి శుభమని చెప్పి వ్రాయునది" (యాకోబు 1:1).

యేసు క్రీస్తు యదార్థముగా ఈ లోకంలో జన్మించి, జీవించి, మరణించి, తిరిగి లేచాడని క్రొత్త నిబంధనయే తిరుగులేని రుజువు నిచ్చుచున్నది. ఆయన మనుష్యునిగా జన్మించిన దేవుడు. కాబట్టి దేవుని కుమారుడు.

- దేవిడ్ ఫేనింగ్



# దుఃఖ బాధలు లేని ప్రదేశము
## (The Land of No Regrets)

***- Royce Frederick***

ఈ భూమి దుఃఖ బాధలు లేని ప్రదేశము కాదు. ప్రతిదినము సమృద్ధియైన దీవెనలతో కూడినదే. అయినను శ్రమలు కూడా తొంగి చూచును. అవి దుఃఖకరమైన వగును. మన బలహీనతలను బట్టి కలుగు దుఃఖ బాధలను గూర్చి నేను తలంచుచున్నాను. కొన్ని సంగతులు మనం మరచిపోవునట్లు చేయుట ద్వారా శాంతముగా యుండు నట్లు ప్రభువు మనకు సహాయము చేయును. కొన్ని సంగతులు మరచిపోవు నట్లును మరికొన్నిటిని జ్ఞాపకముంచు కొనునట్లును ఆయన చేయును. దీనిని పౌలు జీవితంలోను, ఇతరుల జీవితంలోను మనం చూడ గలము. మనమాయన బిడ్డలమైనప్పుడు మన జీవితంలో అవుసరమైన మార్పులు చేసికొనుటకు ఆయన సహాయం చేయును. మన పొరబాట్ల నుండి నేర్చుకొనునట్లును యితరులకు సహాయం చేయునట్లును ఆయన నడిపించును (రోమా 6:3-4; గలతీ 3:26-27; యాకోబు 1:2-45; 2 పేతురు 1:5-10; 2 కొరింథీ 1:3-4; ఫిలిప్పీ 4:4-9).

పరలోకములో బాధతో కూడిన దుఃఖములుండునా? యని మనం తలంచవచ్చును. ప్రకటన 21:4లో ప్రభువు తన ఆశీర్వాద నిర్ధారణను యిచ్చుచున్నారు. క్రొత్త భూమి, క్రొత్త ఆకాశములో "ఆయన వారి (మన) కన్నుల ప్రతి భాష్ప బిందువును తుడిచివేయును. మరణము ఇక ఉండదు. దుఃఖమైనను, వేదనయైనను, ఏడ్పైనను ఇక ఉండదు".

ప్రభువు తనకు నమ్మకమైన బిడ్డలను తనతో యుండుటకు ఆయన కాలమానమును బట్టి కొనిపోవును. అక్కడ పరిపూర్ణ సంతోషము శాంతి యుండును. అక్కడ దుఃఖ బాధల జ్ఞాపకములేవీ ఉండకుండ ఆయన చేయును, మన వైఫల్యముల జ్ఞప్తిగాని, ఇతరుల వైఫల్యములు గాని అక్కడ జ్ఞాపకముండవు. భూ సంబంధమైన విచార జ్ఞాపకములు పరలోకంలో యేమీ వుండవు. ఏలయనగా పరలోకము దుఃఖ బాధలు లేని ప్రదేశము !

**- రోయస్ ఫ్రెడరిక్**

గమనిక : ఇంకొక నెలలో తాను చనిపోవక ముందు రోయస్ ఫ్రెడరిక్ గారు డిశంబరు 2020లో వ్రాసిన వ్యాసం యిది. - ఎడిటర్

# సత్యమును గూర్చి మానవుని భక్తి గల శ్రద్ధ

## (Man's Devotion to Truth)

*- Clorence De Loach Jr.*



"నీతిని బట్టి యెవడును సాక్ష్యము పలుకడు; సత్యమును బట్టి యెవడును వ్యాజ్యెమాడడు" అని యెషయా వ్రాసాడు (యెషయా 59:4). సత్యమును గూర్చి యెవడును పెద్దగా పట్టించుకొనని దినములను గూర్చి అతడు అట్లు వ్రాసాడనుట విదితము. I రాజులు 22వ అధ్యాయములో యున్న సందర్భమును అతడు వివరించుచుండవచ్చును. ఇశ్రాయేలీయుల రాజైన ఆహాబు, యూదా రాజైన యెహోషాపాతు యిద్దరు కలసి రామోత్గిలాదు పై దండెత్తుటకు సంకల్పించిరి. అది సిరియాలో యుండెను.

యెహోషాపాతు దేవుని యొద్ద విచారణ చేయుదమని చెప్పగా, ఇశ్రాయేలు రాజు దాదాపు 400 మంది ప్రవక్తలను పిలిపించెను. వారందరు తనకు అనుకూలముగా చెప్పువారే. గనుక రాజైన యెహోషాపాతు "విచారణ చేయుటకై వీరు తప్ప యెహోవా ప్రవక్తలలో ఒక్కడైనను లేడా? యని

అడెగెను (I రాజులు 22:7). అందుకు ఇశ్రాయేలు రాజు "మీకాయా అను ఒకడున్నాడు; అతని ద్వారా మనము విచారణ చేయవచ్చును గాని అతడు నన్ను గూర్చి మేలు ప్రకటింపక కీడు ప్రకటించును" అనెను. తదుపరి మీకాయా పిలువబడెను. ముందు పిలువబడిన ప్రవక్తలందరు రాజుకు అనుకూలముగా ప్రవచించి రామోత్గిలాదును నిశ్చయముగా జయింతురని చెప్పిరి. మీకాయాను పిలుచుటకు పంపినవాడు అతనితో ప్రవక్తలందరు రాజుకు అనుకూలముగా ప్రవచించుచున్నారు. గనుక నీవును అట్లే చెప్పుమని సలహా యిచ్చెను.

అందుకు మీకాయా "యెహోవా నాకు సెలవిచ్చినదేదో ఆయన జీవము తోడు నేను దానినే పలుకుదుననెను" (I రాజులు 22:14). సత్యము కొరకై నిబద్ధత కలిగిన మనుష్యుడితడు. అహాబు యేమి వినగోరెనో అది అతనికక్కరలేదు. 400 మంది యేమి చెప్పిరో అది అతనికక్కర లేదు. మీకాయా సత్యమునకు అంకితమై యున్నాడు! సత్యమునే చెప్పాడు.

సత్యమును చెప్పినందువలన మీకాయాకు కలిగిన ఫలితం యేమిటి? అతని ముఖము మీద కొట్టారు, చెరసాలలో వేసారు. రొట్టె నీళ్లు తప్ప అతనికి ఆహారమేమియు ఇయ్యలేదు. యథార్థముగా ప్రవర్తించువానికి సాధారణంగా బహుమానం లభించదు ఈ లోకంలో.

"సత్యమును అమ్మివేయక దానికొని యుంచుకొనుమని" సొలొమోను చెప్పాడు (సామె 23:23). మీకాయా సత్యమును అమ్మివేయలేదు. అందరి వలె అతడును అబద్ధ ప్రవచనం చెబితే అతనికి క్షేమమే కలిగియుండేది, గాని అతడు సత్యమునకు అంకితుడైయున్నాడు.

మీకాయా ఉదాహరణ వలన మనము సత్యమునకు ఎల్లవేళలా కట్టుబడి యుందాము. ప్రభువు యేమి చెబితే దానినే మనం చెబుదాము. దానినే మనము విశ్వసించుదాము, బోధించుదాము, జీవించుదాము. సత్యము మాత్రమే మనలను స్వతంత్రులనుగా చేయును (యోహాను 8:32).

అహాబు యుద్ధమునకు వెళ్లితే ఓడిపోతాడని మీకాయా చెప్పాడు. రామోత్గిలాదుకు వెళ్లితే నాశనమైపోతాడని చెప్పాడు. అహాబు అతనిని లక్ష్యపెట్టక మారువేషముతో యుద్ధమునకు వెళ్లాడు. అయితే దేవుని బాణము అతని కవచపు కీలు మధ్యన చొచ్చి అతని ప్రాణము తీసెను. దేవుని వాక్యమే నిలిచెను. అది ఎల్లప్పుడు నిలుచును.

క్రైస్తవుల వలె మనము సత్యమును నిలబెట్టుదాం. దానిని తెలిసికొని, విశ్వసించి, జీవించుదాం.

– క్లేరెన్స్ డి లోచ్

లోబడనొల్లనివారు (యిర్మీయా 7:28). వారు ముందుకు వెళ్లుటకు బదులు వెనుకకు వెళ్లిరి (యిర్మీయా 7:24).

**అందరు మోసము చేసి దోచుకొను వారు** (యిర్మీయా 6:13) : యెషయా వారిని ఎంత తినినను తృప్తిలేని కుక్కలుగా పోల్చుచున్నాడు (యెషయా 56:11). ధనాపేక్ష విగ్రహారాధనయని మనము గమనించాలి (కొలస్స 3:5; లూకా 12:15). వెండి బంగారములతో రక్షణను సంపాదించుకొనలేము (జెఫన్యా 1:18). సరిగదా మనం భూమి మీద సమకూర్చుకొనిన సంపదను బట్టి దేవుడు సంతోషించరు. మనం పరలోక మందు ధనమును కూర్చుకొనాలి. సంతుష్టి సహితమైన జీవితాన్ని జీవించాలి (మత్తయి 6:19-24; హెబ్రీ 13:5).

**సమాధానము లేని సమయమున వారు సమాధానము, సమాధానము అని చెప్పిరి** (యిర్మీయా 6:14) : వారి చుట్టూ యున్న సమస్యలను వారు గుర్తించ లేదు. సంఘములు ఎదుర్కొనుచున్న సమస్యలను నేడు అనేకులు గుర్తించరు. ప్రతి కాలమందును యున్న అబద్ధ బోధకులను గూర్చి బైబిలు చెప్పుచు యున్నది. "మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు. వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచు నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు" (2 పేతురు 2:1). ఆశీర్వాద కాలములో మనము జీవించు చున్నను మనం ఎల్లవేళలా జాగ్రత్త కలగియుండాలి (కొలస్స 2:8).

**వారు ఏ మాత్రము సిగ్గుపడలేదు** (యిర్మీయా 6:15) : నీతిహీనులు సిగ్గు ఎరుగరు అని జెఫన్యా చెప్పాడు (జెఫన్యా 3:5). సిగ్గుపడే రోజులు గతించిపోయాయి. అసభ్యకర వస్త్రధారణ పరిపాటి అయిపో యింది. ప్రజలకు సిగ్గు యేమీ లేనే లేదు. దుర్మార్గపు పిల్లలు, రౌడీలుగా తిరిగే వారిని ఎదురించే వారు లేరు. మనం దేవుని యొక్క పవిత్రస్థాయికి తిరిగి చేరుకోవాలి.

**వారు పురాతన మార్గములలో నడుచుకొనుటకు నిరాకరించిరి** (యిర్మీయా 6:16) : మార్పు కావాలని గగ్గోలు పెట్టేవారు చాలా మంది యున్నారు. క్రొత్త సంగతులు కాంక్షించుదురు. అయితే ఆదిలో బైబిలు యేమి చెప్పెనో అదే యిప్పుడును చెప్పుచున్నది. క్రొత్త నిబంధన క్రైస్తవ్యము, క్రీస్తు సంఘము 2000 సంవత్సరముల కంటే పురాతనమైనదని మనము గ్రహించుకోవాలి. దేవుని వాక్యమైన "పురాతన మార్గములను" మనము అన్వేషించాలి.


పాత నిబంధన నుండి మనం గొప్ప పాఠములను నేర్చుకొనవచ్చును. బైబిలును చదువుచుండగా వీటిని మనస్కరించి చదువుకొందుము గాక.

– డాన్ వాకర్

# సమరయులు

# (The Samaritans)

*- J.L. Leifeste*



సమరయులను గూర్చి వినగానే యేసు చెప్పిన మంచి సమరయుని ఉపమానమును మనం తలంచుదుము. లేదా ఒక బావి దగ్గర యేసు కూర్చుండి సమరయ స్త్రీతో చేసిన సంభాషణ గుర్తు తెచ్చుకొంటాము.

### రెండు రాజ్యములు

దావీదు ఏలుబడిలో యెరూషలేము యూదుల రాజ్యము యొక్క ముఖ్య పట్టణముగా యుండేది. దావీదు కుమారుడైన సొలొమోను యెరూషలేములో ఆరాధన నిమిత్తము దేవాలయమును నిర్మించెను. అయితే ఈ యూదుల రాజ్యము సొలొమోను కుమారుడైన రెహబాము యొక్క కఠిన పాలన వలన క్రీ॥పూ॥ 922లో రెండుగా చీలిపోయెను. అతని విజ్ఞత లేని మాటల వలన ఇశ్రాయేలులోని 10 గోత్రముల వారు తిరుగుబాటు చేసి యరొబాము నాయకత్వమున వేరొక రాజ్యమైపోయిరి. తత్ఫలితముగా యూదులు రెండు

లేకుండా పోయినది.

క్రీ॥పూ॥ 331లో అలెగ్జాండరు చక్రవర్తి ఆ ప్రాంతమును జయించి స్వాధీనము చేసికొనెను. అతడు కూడ అక్కడి ప్రజల నివాసములను అటు యిటు మార్చివేసెను. తదుపరి రోమా దేశ చక్రవర్తి కైసరు ఔగుస్తు ఆ ప్రాంతమునకు హేరోదును రాజుగా నియమించెను. క్రీ॥పూ॥ 37వ సంవత్సరము నాటికి హేరోదు గలిలయ, సమరయ, యూదయ ప్రాంతములను పాలించుచుండెను. అతడు సమరయ పట్టణమును తిరిగి నిర్మించి దానికి సెబుస్టె అని నామకరణము చేసెను. ఈనాడు అది సెబాస్తియ అని పిలువ బడుచున్నది.

యొర్దాను నదికి పశ్చిమంగా యున్న నబ్యులస్ అను ప్రాంతములో సమరయులలో కొద్ది మంది నేటికిని యున్నారు.

యేసు ప్రభువు జీవించు కాలములో కొందరు సమరయులు గెరిజీము కొండ మీద దేవుని ఆరాధించేవారు. అప్పటికిని వారికి యూదులంటే కిట్టదు. మరియు సమరయకు ఉత్తరమైన గలిలయలోని యూదులు, దక్షిణమైన యూదాలోని యూదులు సమరయులను ద్వేషించే వారు. ఉత్తరమున నున్న యూదులు యెరూషలేముకు వెళ్లుటకు సమరయ చుట్టూ తిరుగుచు పెరెయ గుండా చేరుకొనువారు. యూదులు ఎవరినైనా సమరయుడవు అని పిలిస్తే అదొక ఘోర అవమానమే. అట్టివాడు దయ్యము పట్టినవాడని వారు కించపరచే వారు.

మొదట్లో యేసు తన అపొస్తులులను సమరయుల యొద్దకు, అన్యజనుల యొద్దకు గాక యూదుల యొద్దకే సువార్త ప్రకటించుటకు పంపారు (మత్తయి 10: 5-6). వారు సమరయులకు బోధించు టకు ఇంకా సమయము రాలేదు, గాని సమరయులకు, నిజానికి సమస్త జనుల యెడల యున్న దేవుని ప్రేమను పాత నిబంధనలోని ప్రవచనములు వ్యక్తపరచు చున్నవి (ఆది. కా. 12:3; కీర్తన 22:27 మొ॥నవి). క్రొత్త నిబంధన కూడ దానినే బోధించు చున్నది (రోమా 1:16). యేసు సమరయులతో సంభాషించుట, వారిని సమానముగా ఎంచుటలో ఈ ప్రేమ మరింతగా ప్రస్ఫుటమగుచున్నది (లూకా 9:51-56; 17:11-19; యోహాను 4: 4-42). ఆయన మంచి సమరయుని గూర్చి చెప్పిన ఉపమానములో వారిలో యున్న మంచిని గూర్చి బోధించారు (లూకా 10:10-37). తదువరి సంఘము స్థాపించబడిన తరువాత ఫిలిప్పును, అపొస్తలులును సమరయు లకు సువార్తను బోధించిరి (అపొ.కా. 8:5-25). సమస్త జనులకు సువార్త ప్రకటించుడి యని యేసు చెప్పిన దానిని వారు నెరవేర్చారు (మార్కు 16:15; అపొ.కా. 1:8)

- జె.యల్. లెఫెస్టె